నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

గురువారం 23, నవంబర్ 2023

16 పేజీలు


## మునుగోడులో కూసుకుంట్ల గెలుపు ఖాయం : మంత్రి కేటీఆర్

కేటీఆర్ రోడ్‌షోతో గులాబి మయం అయిన చౌటుప్పల్




16లో...

# నేతలు మారినా ఓటర్లు మారేనా?



- జోరుగా వలసలు.. మారుతున్న జెండాలు..
- జంప్ జిలానీల బలమెంత?
- వారితో పాటు ఓటు బ్యాంకు భద్రమేనా?
- అభ్యర్థులను వెంటాడుతున్న ప్రశ్నలు



**బీబీనగర్, నవంబర్ 22 ప్రభాతవార్త :** శాసన సభ ఎన్నికలు దగ్గరపడుతున్నా ఆయా రాజకీయ పార్టీల్లో.. నేతల వలసలు ఇంకా కొనసాగ ుతూనే ఉన్నాయి. ఈ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నాటి నుంచి ఆయా పార్టీల నుంచి ఇతర పార్టీలకు నేతల వలసలు జోరుగా సాగుతు న్నాయి. పార్టీలు మారినా నేతలతో ఓటర్లు కూడా మారుతారా.. అనేది సందేహం.

2వ పేజీలో...



## యువతకు ఉద్యోగ కల్పనకు పెద్దపీట వేస్తాం

- తెలంగాణ ప్రభుత్వం కుంభకోణంలో కూరుకపోయింది
- ప్రధాని మోదీ, సిఎం కెసిఆర్, ఓవైసిలు ఒక్కటే
- తెలంగాణలో 80స్థానాలతో అధికారం చేపట్టపోతున్నాం
- రాష్ట్రంలో ఇందిరమ్మ పాలనను తీసుకవస్తాం
- ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే

**ప్రభాతవార్త నల్లగొండ:** యువతకు ఉద్యోగ కల్పనకు పెద్దపీట వేస్తామని ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం నల్లగొండలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ విజయ భేరి సభకు ఆయన హాజరై మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం కుంభకోణంలో కూరుకపోయిందన్నారు. ప్రధాని మోదీ, సిఎం కెసిఆర్, ఓవైసిలు ఒక్కటే అని పేర్కొన్నారు. తెలంగాణ 80స్థానాలతో అధికారం చేపట్టపోతున్నామన్నారు.

2వ పేజీలో...

## అధికారంలోకి వస్తే రూ.100కోట్లతో నియోజకవర్గ అభివృద్ధి

కోదాడ రోడ్డు షోలో మంత్రి కేటీఆర్



**కోదాడ రూరల్, ప్రభాతవార్త :** కోదాడ నియోజకవర్గంలో మరొకసారి గులాబీ జెండా ఎగరాలి. ప్రభుత్వ సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రచారం చేయాలి. పార్టీ మ్యానిఫెస్టోలో పేర్కొన్న అంశాలను ప్రజలకు వివరించాలి. డబ్బుల సంచులతో ఓటర్లను మభ్యపెట్టి లబ్దిపొందాలని ప్రయత్నిస్తున్న నాయకులను అడ్డుకోవాలి. మల్లయ్యయాదవ్‌ను కోదాడలో గెలిపిస్తే బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే రూ.100కోట్లతో అభివృద్ధి పనులను చేపట్టనున్నట్లు రాష్ట్ర బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర మంత్రి కల్వకుంట్ల తారక రామారావు అన్నారు.

2వ పేజీలో...

## దళితులను మోసం చేసిన బిఆర్ఎస్‌కు ఓట్లు అడిగే హక్కు లేదు



- ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం
- బహుజన రాజ్యాధికార సభలో మాయావతి

**ప్రభాతవార్త, సూర్యాపేట :** దళితులకు మూడెకరాల భూమి ఇస్తామని, దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తామని హామీ ఇచ్చిన బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేయనందున ఈ ఎన్నికల్లో ప్రజలను ఓట్లు అడిగే హక్కు బిఆర్ఎస్‌కు లేదని బిఎస్పీ జాతీయ అధ్యక్షురాలు, ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి మాయావతి అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం నిర్వహించిన బహుజన రాజ్యాధికార సభలో ఆమె మాట్లాడారు. ప్రజా సమస్యల పరిష్కారంలో శాంతిభద్రతలను ప్రభుత్వం విఫలమైందని రాష్ట్రం ఏర్పడి 10 సంవత్సరాలు కావస్తున్నా తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదని ఆమె దుయ్యబట్టారు.

2లో...

# అధికారంలోకి వస్తే రూ.100కోట్లతో నియోజకవర్గ అభివృద్ధి

మొదటి పేజీ తరువాయి

బుధవారం కోదాడలో ఎన్నికల ప్రచారంలో భాగంగా నిర్వహించిన రోడ్డు షోలో ఆయన పాల్గొని మాట్లాడారు. 24 గంటలు విద్యుత్ ఇవ్వడం లేదని కాంగ్రెస్ నాయకులు చేస్తున్న ప్రచారాన్ని తిప్పికొట్టాలని కోరారు. ఎక్కడ కరెంటు రావడం లేదో కాంగ్రెస్ నాయకులు జానారెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, నలమద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వీ.చందర్‌రావులు తెలియజేయాలన్నారు. లేనిపక్షంలో తమ వెంట వస్తే కరెంటు వచ్చేది .. రానిది చూపిస్తామని సవాల్ విసిరారు. మ్యానిఫెస్టోలో పేర్కొన్న అంశాలన్ని అధికారంలోకి రాగానే ఒక్కటొక్కటిగా పరిష్కరిస్తామన్నారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తరువాత రూ.400ల గ్యాస్ సిలిండర్‌ను రూ.1200లకు పెంచిందని, ప్రజలపై మోయలేని భారం మోపిందన్నారు. బీజేపీ ఒరగపెట్టింది ఏమీ లేదన్నారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాల అమలు కేసిఆర్‌తోనే సాధ్యపడుతుందన్నారు. కోదాడ బీఆర్ఎస్ అభ్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ .. కోదాడలో పాలిటెక్నిక్ కళాశాల, నర్సింగ్ కళాశాల, స్పోర్ట్స్ స్టేడియంను మంజూరు చేయాలని మంత్రి కేటీఆర్‌ను కోరగా అధికారంలోకి రాగానే మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు. మల్లయ్యయాదవ్‌ను గెలిపించాలని కేటీఆర్ కోరారు. అధికారంలోకి రాగానే హనుమంతరెడ్డి, శశిధర్‌రెడ్డికి రాష్ట్ర స్థాయిలో సముచిత ప్రాధాన్యత కల్పిస్తామన్నారు. కోదాడలో బీసీ నాయకులను ఎదగకుండా అడ్డుకునేందుకు కొందరు బడా నాయకులు కుట్రలు పన్నుతున్నందున తిప్పికొట్టాలన్నారు. ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను ప్రజలు ఆశీర్వదించాలన్నారు. రైతు భీమాతో



రైతులకు ఎంతో ప్రయోజనం కలిగిందన్నారు. ప్రధాని నరేంద్రమోడీ అబద్దపు మాటలతో ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. ఢిల్లీ టూరిస్టులు చెప్తున్న మాటలు విని మోసపోవద్దన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీలకు తగిన బుద్ధి చెప్పాలన్నారు. 24 గంటల కరెంటు కావాలా, 3 గంటల కరెంటు కావాలా ప్రజలే నిర్ణయించుకోవాలన్నారు. ఎన్నికలప్పుడు వచ్చే నాయకులు కావాలా, ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండే నాయకులు కావాలా ప్రజలే నిర్ణయించుకోవాలన్నారు. రోడ్ షోకు పెద్ద ఎత్తున ప్రజలు తరలి వచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తక్కెళ్ళపల్లి రవీందర్‌రావు, బీఆర్ఎస్ నాయకుడు హనుమంతరెడ్డి శశిధర్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ శిరీష లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# దళితులను మోసం చేసిన బిఆర్ఎస్‌కు ఓట్లు అడిగే హక్కు లేదు

మొదటి పేజీ తరువాయి

బిఆర్ఎస్ పాలనలో అవినీతి పెరిగిపోయిందన్నారు. ఈ ఎన్నికల్లో బిఎస్పీని గెలిపించాలని కోరారు. బిఎస్పీ ఒక్కటే బహుజన వర్గాల సంక్షేమానికి, అభివృద్ధికి పాటుపడుతుందన్నారు. బలహీనవర్గాల ప్రజలు విరాళాలతోనే పార్టీని నడుపుకుంటూ బలోపేతం చేస్తున్నారన్నారు. కార్పొరేట్ చర్యలను అడ్డుకునే విషయంలో ప్రముఖపాత్ర వహిస్తున్నారని ఆమె అన్నారు. రాజ్యాంగాన్ని మేనిఫెస్టోగా పెట్టుకుని నడుస్తున్న పార్టీ బిఎస్పీ అన్నారు. దేశంలో బిజెపి, కాంగ్రెస్, బిఆర్ఎస్‌లు సంపన్న వర్గాల కోసం నడుపుతున్నారని ఆమె విమర్శించారు. బిఎస్పీ అధికారంలోకి వస్తే దళిత, బహుజన వర్గాలకు పూర్తి న్యాయం జరుగుతుందన్నారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలన్నారు. ప్రజలను మభ్యపెడుతూ ఓట్లు దండుకునేందుకు వచ్చే వివిధ పార్టీల అభ్యర్థులకు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర ంలో బిఎస్పీ బలోపేతం అవుతుందని తెలంగాణలో రాజ్యాధికారం త్వరలో సాధిస్తామనే నమ్మకం ఉందన్నారు. తక్కువగా మాట్లాడుతూ ఎక్కువ పని చేస్తామన్నారు. తెలంగాణ ప్రజలు బిఎస్పీకి అవకాశమివ్వాలని కోరారు. ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్



మాట్లాడుతూ బిసిలను రాజకీయంగా ఎదగకుండా వివిధ పార్టీలు అణచివేస్తున్నాయన్నారు. అందుకు నిదర్శనం వట్టె జానయ్యయాదవ్‌పై పెట్టిన కేసులు, దాడులే నిదర్శనమన్నారు. బిఎస్పీ అధికారంలోకి వస్తే సమస్యలన్నీ పరిష్కారమవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యులు రాంజీ గౌతమ్, వట్టె జానయ్యయాదవ్, రేణుక, గండూరి కృపాకర్, మాంద్ర మల్లయ్య, బాణాల విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

# యువతకు ఉద్యోగ కల్పనకు పెద్దపీట వేస్తాం



మొదటి పేజీ తరువాయి

పేదల కష్టాలు తెలిసిన పార్టీ కాం గ్రెస్ పార్టీ ,రాష్ట్రంలో ఇందిరమ్మ పాలనను తీసుకవస్తామన్నారు.అణగారిన వర్గాలకు న్యాయం చేస్తామని తెలిపారు. అధికారం చేపట్టాక ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామన్నారు. సిఎం కెసిఆర్ ఇందిరాగాంధీపై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖర్గే ఖండించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఇందిరాగాంధీ నాగార్జునసాగర్ ప్రాజెక్టును నిర్మించిందని, నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మించకుంటే ఏ విధంగా ఉండేదోనని తెలియజేశారు. ఇందిరాగాంధీ దేశంలో 20 సూత్రాల పథకం తీసుకవచ్చి పేదరిక నిర్మూలనను ప్రారదోలిందని ఆయన గుర్తు చేశారు. తెలంగాణలో ముఖ్యమంత్రి కెసిఆర్‌తో పాటు ఆయన ఎమ్మెల్యేలు అనేక కుంభకోణాలలో ఉన్నారన్నారు. ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను కెసిఆర్ అప్పుల రాష్ట్రంగా మార్చాడని పేర్కొన్నారు. కెసిఆర్, ప్రధాని మోదీ, ఒవైసిలు వంతన పాడుతున్నారన్నారు. రాష్ట్రంలో ఇందిరమ్మ పాలనను అందిస్తామన్నారు. పేదలను ఆదుకోవడంలో కాంగ్రెస్ ముందు ఉంటుందన్నారు. పేదల కష్టాలను తీర్చిన కాంగ్రెస్ పార్టీని మీరంత ఆదరించాలని కోరారు. ఈ సందర్భంగా నల్లగొండ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆదరించాలని పేర్కొన్నారు. అనంతరం కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ నల్లగొండ నియోజకవర్గంలో నాలుగుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి ఎంతో అభివృద్ధి చేశానన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ ఠాక్రే, నల్లగొండ ఎంపి నల్లమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, డిసిసి అధ్యక్షుడు శంకర్‌నాయక్, నేతి విద్యాసాగర్, బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, గుమ్ముల మోహన్‌రెడ్డి, పాశం రాంరెడ్డి, వంగూరి లక్ష్మయ్య, ఎంపిపిలు, జడ్పీటిసిలు, ఎంపిటిసిలు, కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# నేతలు మారినా ఓటర్లు మారేనా?

మొదటి పేజీ తరువాయి

**జంప్ జిలానీల బలమెంత**

అయితే ఈ నేపథ్యంఓల జంప్ జిలానీల బలమెంత.. వాళ్లకున్న ఓటు శాతం ఎంత అనే ప్రశ్నలు అభ్యర్థులను వెంటాడుతున్నాయి. బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ ఎన్నికల షెడ్యూల్‌కు ముందే సిట్టింగ్‌లకు టికెట్లు కేటాయించారు. కాంగ్రెస్ పార్టీ కొంత ఆలస్యంగా టికెట్ల కేటాయింపు చేశారు. అధికార పార్టీతో పాటు విపక్షాలకు చెందిన ద్వితీయ శ్రేణి నేతలు పార్టీలు మారుతున్న పరిస్థితులు, అసలు పార్టీ మారిన వారితో పాటు ఓటర్లు బదిలీ ఏ మేరకు జరుగుతుందన్నది ఇప్పుడు అధినేతల ముందున్న ప్రశ్నలు. అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నాటి నుంచి నియోజవకర్గంలో రాజకీయ పార్టీల్లో ఒక పార్టీ నుంచి మరో పార్టీలకు జంప్ జిలానీల సంఖ్య అధిక సంఖ్యలో పెరిగింది. ఆయా పార్టీల్లో నేతలపై వ్యతిరేకతతో కొందరు, రాజకీయ భవిష్యత్తు ఆలోచించి మరికొందరు, స్థానిక ఎన్నికలు దృష్టిలో పెట్టుకుని నాయకులు ఆయాపార్టీల కండువాలు మార్చేశారు. అయితే వలస పోతున్న నేతల వెంట ఓటు బదిలీ జరిగేనా అన్న సందిగ్ధత ఆయా పార్టీల అభ్యర్థుల్లో నెలకొంది.

**దొరకని ఓటరు నాడి..**

ఒక పార్టీ నుంచి మరో పార్టీ మారిన నాయకుడి బలం ప్రజల్లో ఏ మేరకు ఉంది. అ నేత చెబితే ఓట్లు పడతాయా.. కండువా మార్చిన నాయకుడికి నత గ్రామం, మండలం, పట్టణం, నియోజవకర్గంలో ఏ మేరకు పేరుంది అన్న అనుమానాలు అభ్యర్థుల్లో నెలకొన్నాయి. స్థానిక నేతలు తమ వైపు రావడంతో ఆయా ప్రాంతల్లో అప్పటి వరకు వారిని నమ్మిన టర్లు ఇప్పుడు వారు మారిన పార్టీకి వేస్తారా లేదా అన్న ఆందోళన పలువురు అభ్యర్థుల్లో కనబడుతుంది. ప్రస్తుతం బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ప్రచారం ముమ్మరం చేశాయి. ఏ పార్టీ మీటింగ్ పెట్టినా జనాలు తండోపతండాలుగా సభలకు వెళ్తున్నారు. ఈ పరిస్థితుల్లో ఓటర్ల నాడి తెలియని పరిస్థితి. ఎవ్వరికి వారు తామే గెలుస్తామని ధీమా వ్యక్తం చేస్తున్నప్పటికీ ఈ వలస నేతలతో ఓటరు మనవైపు వస్తాడా.. అని అభ్యర్థులు మధనపడుతున్నారు.

# నేరేడుచర్ల ఎంపిడివో శంకరయ్య గృహంలో చోరీ

- రూ.2 లక్షల విలువైన బంగారం,వెండి ఆభరణాల అపహరణ





నేరేడుచర్లటౌన్ నవంబర్ 22 ప్రభాతవార్త : నేరేడుచర్ల ఎంపిడివో పి.శంకరయ్య గృహంలో గుర్తు తెలియని వ్యక్తులు దొంగతనానికి పాల్పడి సుమారు రూ.2 లక్షల విలువైన బంగారం, వెండి ఆభరణాలతోపాటు నగదు అపహరించుకొని పోయిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.బుధవారం ఎంపిడివో శంకరయ్య విలేకరులకు తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని అంజలీస్కూల్ సమీపంలో ఆటోనగర్‌లోని అద్దెగృహంలో నివసిస్తున్న శంకరయ్య కుటుంబంతోసహా ఈనెల 18న గృహానికి తాళంవేసి నల్లగొండ జిల్లా నకిరెకల్ పట్టణానికి స్వంత పని నిమిత్తం వెళ్లారు.ఈనెల 20న రాత్రి 9.30గంటల సమయంలో గృహానికి తిరిగిరాగాతాళం పగులగొట్టి తలుపులు తెరిచి ఉంచినట్లు గమనించారు.గుర్తు తెలియని దొంగలు తలుపుకు వేసిన తాళం పగులగొట్టి గృహంలోకి జొరబడి బీరువాలో ఉన్న 20గ్రాముల నల్లపూసల బంగారుగొలుసు,5 గ్రాముల బంగారపు చెవిదిద్దులు,450గ్రాముల వెండిగిన్నెలు,రెండు గ్లాసులు,వెండి చెంచాలు,వెండిపట్టీలతో పాటు బీరువాలోదాచి ఉంచిన రూ.6,300లు నగదు దొంగతనానికి గురైనట్లు గ్రహించారు.ఈ విషయమై స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలి పారు.ఎంపిడివో శంకరయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు నేరేడుచర్ల ఎస్ఐ పరమేష్ తెలిపారు.ఇటీవల నేరేడుచర్లలో వరుస దొంగతనాలతోపాటు మంగళవారం రాత్రి వృద్ధురాలి మెడలో చైన్ స్నాచింగ్ సంఘటన చోటుచేసుకోవడంతో స్థానికులు ఆందోళన చెందుతున్నారు.

# అరు గ్యారెంటీలతో కాంగ్రెస్ పక్కా: మాజీ ఎడమ కాల్వ వైస్ చైర్మన్

హాలియా, ప్రభాతవార్త. నవంబర్ 22: కాంగ్రెస్ పార్టీ పేదల అభ్యున్నతి కోసం అరు గ్యారెంటీ హామీలను అమలు చేస్తామని హామీ ఇవ్వడంతో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమైందని మాజీ ఎడమ కాల్వ వైస్ చైర్మన్ మలిగిరెడ్డి లింగారెడ్డి అన్నారు. బుధవారం హాలియా మున్సిపాలిటీలో ప్రధాన వీధుల్లో గడప గడపకు, షాపు షాపుకు తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ సాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు జైవీర్‌రెడ్డిని అధిక మెజారిటీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన మేనిఫెస్టో చూసి బీఆర్ఎస్ నాయకుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని, మేనిఫెస్టోలో ప్రకటించిన ప్రతి పథకం అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేస్తుందన్నారు. అనుముల మండల పార్టీ అధ్యక్షులు కుందూరు వెంకటరెడ్డి, మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి, కాకునూరి నారాయణగౌడ్, అన్నెపాక శ్రీను, పిల్లి



అంజనేయులు, చెరుపల్లి ముత్యాలు, మజార్ మెయినుద్దీన్, పొదిల కృష్ణ, వెంపటి శ్రీను, చల్లా మట్టారెడ్డి, సైదులు, నరేందర్, పాంపాటి శ్రీను, నెర్మటి వెంకటరెడ్డి, అన్వర్, నర్సిరెడ్డి, రాజు, ఏసురాజు, చిననారాయణ, మురళి తదితరులు పాల్గొన్నారు.

# అవ్వా మా నాన్నను గెలిపించు : పైళ్ల మాన్వితారెడ్డి

బీబీనగర్, నవంబర్ 22 ప్రభాతవార్త



బీబీనగర్ మండలం జమీలాపేట, రాయరావుపేట, జైనపల్లి, మహాదేవపూర్ గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పైళ్ల శేఖర్‌రెడ్డి గెలుపుని కాంక్షిస్తూ బుధవారం ఆయన కుమార్తె పైళ్ల మాన్వితారెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నియోజకవర్గాన్ని రంగాల్లో అభివృద్ధి పర్చిన నాన్న పైళ్ల శేఖర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. ప్రజలకు ఏ కష్టం వచ్చినా నేనున్నాని ధైర్యం చెప్పే ఆదుకునే వ్యక్తి పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. పది సం.రాల నుంచి చేసిన అభివృద్ధిని వివరిస్తూ ఓటు వేసిన గెలిపిస్తే ఇంకా అభివృద్ధి చేసి చూపిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి యర్కల విజయలక్ష్మీ, పాండురంగన్ గౌడ్, సర్పంచులు కొమ్మిడి ప్రేమలత సుభాష్‌రెడ్డి, బొర్ర సంతోష రమేష్, దేవరకొండ వేణుగోపాల్ తదితరులున్నారు.

# బిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి గెలుపుకోసం

## ...కుటుంబ సభ్యుల ప్రచారం

నాంపల్లి,22నవంబర్,ప్రభాతవార్త: మునుగోడు నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి గెలుపుకోసం ఆయన కుటుంబ సభ్యులు మండలంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. కూసుకుంట్ల ప్రభాకార్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ ఆయన సతీమణి కూసుకుంట్ల అరుణ, కోడలు రమ్య, కూతురు స్రవంతి మంగల బిఆర్ఎస్ నాయకులతో కలిసి బుధవారం గడపగడపకు ప్రచారం నిర్వహించారు. నియోజకవర్గం అభివృద్ధి మరింతగా అభివృద్ధి చెందాలంటే ప్రజా సమస్యల పరిష్కారానికై నిరంతరం కృషి చేసే ప్రభాకర్‌రెడ్డిని కారుగుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. బిఆర్ఎస్ ప్రవేశపెట్టిన మేనిఫెస్టోను వివరిస్తూ , కెసిఆర్‌ను మరోసారి ముఖ్యమంత్రిని చేసి సంక్షేమ పథకాలు అందుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు



కుంభం కృష్ణారెడ్డి, జిల్లా నాయకులు ఏదుదొడ్ల ప్రభాకర్‌రెడ్డి, ఇట్టె వెంకటరెడ్డి,పాలక వర్గ సభ్యులు, మండల నాయకులు, ముఖ్య కార్యకర్తలు ,మహిళలు ,యువత ,తదితరులు పాల్గొన్నారు.

# కెటిఆర్ రోడ్‌షోకు భారీగా తరలి వెళ్లిన బిఆర్ఎస్ నాయకులు

చండూరు,22,నవంబర్,ప్రభాతవార్త:



బుధవారం చౌటుప్పల్‌లో నిర్వహించిన మంత్రి కెటిఆర్ రోడ్‌షో కార్యక్రమానికి చండూరు మున్సిపాలిటీలో గల 8వ వార్డు నుండి పట్టణ అధ్యక్షుడు భూతరాజు దశరథ ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో బైక్ ర్యాలీతో చౌటుప్పల్ చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు సంగెపు శ్రీనివాసులు, గందారి నగేష్,దోటి చంద్రశేఖర్,భీమనపల్లి ముత్యం, భూతరాజు వెంకన్న, చెరుకు నాగరాజు, కారింగు మల్లేష్, బొమ్మకంటి శ్రీనివాస్,సంగేపు సతీష్,చిట్టిమల్ల రవి, దోటి నాగరాజు, కారింగు గణేష్, శివ,యాదయ్య,తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లోకి ముష్టిపల్లి సర్పంచ్

నాంపల్లి,22నవంబర్,ప్రభాతవార్త:



మునుగోడు నియోజకవర్గం ముష్టిపల్లి గ్రామ సర్పంచ్ గుండాల అంజయ్య , ఎంపిటిసి రామావత్ బుజ్జి చందులాల్‌లు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి మద్దతుగా బుధవారం కాంగ్రెస్‌పార్టీలో చేరారు. ఈ సందర్భంగా రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గంలో కెటిఆర్ రోడ్‌షోను సైతం లెక్కచేయకుండా కీలక వ్యక్తులు కాంగ్రెస్ పార్టీలోకి రావడం శుభపరిణామం అన్నారు. మాజీ వైస్ ఎంపిపి బొల్లంపల్లి విష్ణుమూర్తి, సాయిలు, నల్లగాసు వెంకటయ్య,జక్కుల మల్లయ్య, ముష్టిపల్లి సురేష్, కిరణ్ ,రాములు, నల్లగంటి శ్రీను, కృష్ణయ్య, నారోజు మల్లయ్య, పిల్లి వెంకటయ్య, దాసరి కృష్ణయ్య, రవి,రాములు, ఆర్‌ఎంపి వెంకటయ్య, ఎరుకల యాదయ్య, మారయ్య, రామావత్ పోలి, సక్రు, అతిరం, పాండు, మంగ్యా, లచ్చిరాం సాగర్, చందులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన ప్రతి నాయకునికి రాజగోపాల్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

# బిఆర్ఎస్ పార్టీలోకి భారీగా చేరికలు

మర్రిగూడ, నవంబర్ 22 ప్రభాతవార్త



మండల పరిధిలోని లెంకలపల్లి గ్రామంలో బుధవారం వివిధ పార్టీలకు చెందిన సుమారు 50 మంది కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మాజీ ఎంపిపి అనంతరాజుగౌడ్ ఆధ్వర్యంలో మునుగోడు బిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ప్రభాకర్‌రెడ్డి పార్టీలో చేరిన వారికి గులాబీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మానుపాటి నర్సింహ, గొట్టిముక్కల ముత్యాలు, కొప్పుల నారాయణరెడ్డి, గుండ్ల శంకర్, దామర మల్లేష్, పోలే మల్లయ్య, తిరుమని వెంకటేష్, మోలగోని శ్రీశైలం, చాపల రామస్వామి, ఏర్పుల నర్సింహ, ఏర్పుల వెంకటేశ్వర్లు, ఏర్పుల నరేందర్, హరీష్, తిప్పర్తి శ్రీరాములు, పగిళ్ల భిక్షమయ్య, ఏర్పుల యాదయ్య, గిరి, సైదులు, నరసింహ, శ్రీశైలం, శ్రీకాంత్, మానుపాటి వెంకటయ్య, రమేష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపిలో చేరిక

చండూరు,22,నవంబర్,ప్రభాతవార్త:



చండూరు మున్సిపాలిటీలోగల రెండవ వార్డుకు చెందిన పలువురు యువకులు బుధవారం మునుగోడు భారతీయ జనతాపార్టీ అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షంగౌడ్ సమక్షంలో బిజెపిలో చేరారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బోడ ఆంజనేయులు గౌడ్, కోమటి వీరేశం, పందుల సత్యంగౌడ్, తడకమల్ల శ్రీధర్, సయ్యద్ జావిద్ తదితరులు పాల్గొన్నారు. పార్టీలో చేరినవారిలో బుష్పాక నగేష్, మస్క శివ, అన్నపర్తి శ్రీకాంత్, దయాకర్, బుష్పాక ప్రణీత్, దుబ్బ ఉపేందర్, గణేష్, మహ్మద్ మేరాజ్, మేతరి ఆకాష్, కనగోని శ్రీకాంత్, అన్నపర్తి మల్లేశం, రాపోలు సత్తయ్య ,తదితరులు ఉన్నారు.

ఒరిజినల్ డాక్యుమెంట్లు పోయినవి

నేను అనగా జీడిమల్ల కృష్ణారెడ్డి తండ్రి గోపాల్ రెడ్డి వయస్సు 31 సంవత్సరాలు. యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం మల్లాపురం గ్రామ నివాసిని. తుర్కపల్లి మండలం ఇబ్రహీంపురం గ్రామ సర్వే నెంబర్ 9 లో 0.2525/ఎ లో 0.2550 మొత్తం 1.1075 ఎకరాలు భూమికి సంబంధించిన డాక్యుమెంట్ నెంబర్లు 2115/2011, 2424/2021 ఎసిఆర్‌ఎల్, తుర్కపల్లి యాదాద్రి భువనగిరి జిల్లా. ఈ నెల 12వ తేదీన మల్లాపురం గ్రామం నుండి తుర్కపల్లి మండలానికి ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తుండగా ఒరిజినల్ రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ పోయింది. దొరికిన వారు ఈ నెంబర్‌కు తెలుపగలరు 9441340446.

# కాంగ్రెస్ అభ్యర్థి రాజగోపాల్‌రెడ్డిని గెలిపించండి

## ...రాజగోపాల్‌రెడ్డి కోడలు తారుణ్య ఇంటింటి ప్రచారం

చండూరు,22,నవంబర్,ప్రభాతవార్త: కాంగ్రెస్‌కు ఓటు వేసి రాజగోపాల్‌రెడ్డిని గెలిపించాలని ఆయన కోడలు తారుణ్య చండూరు మున్సిపాలిటీలో బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మేనిఫెస్టోలోని ఆరు గ్యారెంటీలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కోడి శ్రీనివాసులు, సంకోజు బ్రహ్మం, తదితరులు పాల్గొన్నారు.



# బిజెపిలో చేరికలు

నాంపల్లి,22నవంబర్,ప్రభాతవార్త:



నాంపల్లి మండలంలోని వడ్డేపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల నాయకులు ఆయా పార్టీలను వీడి బుధవారం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో బిజెపిలో చేరారు. పార్టీలో చేరినవారిలో వట్టికోటి శంకర్,పచ్చిపాల లోకయ్య, గోపు రాజు, వట్టికోటి యాదయ్య, గోపు సాయి, ఉడుత శంకర్, బుషిపాక నగేష్‌లు ఉన్నారు.

## అయ్యప్ప స్వాములకు నిత్య అన్నదానం

అనంతగిరి ప్రభాతవార్త:



తెలంగాణ శబరిమలగా విర జిల్లుతున్న అనంతగిరి శ్రీ హరి హర పుత్ర అయ్యప్ప సన్నిధిలో సోమవారం నుండి 48 రోజుల పాటు భక్తులకు అందించే నిత్య అన్నదాన కార్యక్రమంలో భాగంగా బుధవారం 31వ రోజు నిర్విఘ్నం కొనసాగింది. బుధవారం దాతలు గా కోదాడ వాస్తవ్యులు వల్లాపురపు కాంతారావు, సాతులూరి మణి కుమార్, మిత్ర బృందంలు వ్యవ హరించారు. సుమారుగా 200 మంది అయ్యప్పలు స్వామి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ చైర్మన్ కొండపల్లి వాసు, వల్లాపురపు కాంతారావు, యరసాని రవి, డేగ హనుమంతు, అంతయ్య, చాకిరేల నరసింహారావు, అయ్యప్ప స్వామి దీక్ష స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## బొంత శ్రీనివాసరెడ్డికి ఘననివాళి

మునగాల ప్రభాతవార్త:



కామ్రేడ్ బొంత శ్రీనివాస్ రెడ్డి 16వ వర్ధంతి కార్యక్రమం నరసింహుల గూడెం గ్రామంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బుర్రి శ్రీరాములు మాట్లాడుతూ.. సీపీఎం పార్టీ కార్యకర్తలు మనోధైర్యంతో ఉండాలని, పార్టీ అభివృద్ధికి పాటుపడాలని కోరారు. శ్రీనివాస్ రెడ్డి ఆశయ సాధనలో ముందుండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తాడ్వాయి సింగిల్ విండో మాజీ చైర్మన్ బొంత విజయలక్ష్మి, గ్రామ మాజీ సర్పంచ్ జూలకంటి కొండారెడ్డి, నందిపాటి శ్రీరాములు, మార వెంకటరెడ్డి, మెంతబోయిన వీరస్వామి, ఉయ్యాల కొండయ్య, సోమపంగ శర్భందా, మారం ఉదయమ్మ, రాచకొండ మంగతాయి తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ రోడ్‌షోకు భారీగా తరలిన జనం

మునగాల, ప్రభాతవార్త :

కోదాడ నియోజకవర్గంలో నిర్వహించే కేటీఆర్ రోడ్‌షోకు మునగాల మండలం కేంద్రం నుండి బీఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో బుధవారం భారీగా జనం తరలి వెళ్ళారు. ద్విచక్రవాహనాలపై ఆటోలు, ట్రాక్టర్లు, తదితర వాహనాల ద్వారా భారీ జనసమీకరణకు జై మల్లన్న అంటూ రోడ్ షోకు బాటపట్టారు. టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు టీ.రమేష్, కే.సత్యనారాయణ, ఉడుం కృష్ణ జెండా ఈ ర్యాలీని ముందుకు పంపారు. కోదాడ నియోజకవర్గంలో బొల్లం మల్లయ్య యాదవ్ గెలుపు ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఎల్.పీ రామయ్య, శ్రీను, వెంకటేశ్వర్లు, కుమార్, నర్సింహారావు, తదితరులు పాల్గొన్నారు.

## ఎంజీయులో వివిధ శాఖాధిపతుల నియామకం

నార్కట్‌పల్లి, నవంబర్ 22 ప్రభాతవార్త

ఎంజియు ఇంజనీరింగ్ మరియు సైన్స్ కళాశాల వివిధ శాఖలకు నూతన అధిపతులను నియమిస్తూ ఇంచార్జి రిజిస్ట్రార్ ఆచార్య అల్వాల రవి ఉత్తర్వులు జారీ చేశారు. సైన్స్ కళాశాల బాటనీ విభాగం ప్రోగ్రాం కోఆర్డినేటర్‌గా డా॥కె.ప్రేమ్ సాగర్, ఇంజనీరింగ్ కళాశాల డిపార్ట్మెంట్ ఆఫ్ సైన్స్ మరియు హ్యుమానిటీస్‌కు ఎం.రామచంద్రుడు, ఎలక్ట్రికల్ మరియు ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్‌కు టీ.మౌనిక, మెకానికల్ ఇంజనీరింగ్‌కు కె.అశ్విని, కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ ఏ.రాజేశ్వరిలను నియమిస్తూ ఇంచార్జ్ రిజిస్ట్రార్ ఆచార్య అలువాల రవి ఉత్తర్వులు జారీ చేశారు. వీరు ఆయా శాఖలకు రెండేళ్ళ పాటు అధిపతులుగా సేవలందించనున్నారు. ఈ సందర్భంగా ఉప కులపతి ఆచార్య గోపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి అవకాశాన్ని సద్వినియోగ పరుచుకుని విశ్వవిద్యాలయ అభివృద్ధికి దోహదపడాలని కోరారు.



## సిపిఎం పోరాటంతోనే ఉచిత కరెంటు

చిట్యాల, నవంబర్ 22, ప్రభాతవార్త



అనేక పోరాటాలు, ఉద్యమాలు, నిరంతరం ప్రజల కోసం పనిచేసిన చరిత్ర సిపిఎం పార్టీకి ఉందని ఆ పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు అన్నారు. బుధవారం చిట్యాల పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాలక పక్షాలు రాజకీయాలను భ్రష్టు పట్టించాయని ధన ప్రభావంతో అధికారాన్ని హస్తగతం చేసుకోవాలని ప్రయత్నిస్తున్నాయని విమర్శించారు. ఎవరు ఎప్పుడు ఏ పార్టీలో ఉంటారో అర్థం కాని పరిస్థితి నెలకొందని, ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసే విధంగా సొంత ప్రయోజనాల కోసం పార్టీలు మారుతున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఇలాంటి పరిస్థితులు కొనసాగడం బాధాకరమన్నారు. ఉచిత కరెంటు ఇవ్వడం సిపిఎం పోరాట ఫలితమేనని సీతారాములు అన్నారు. బషీర్‌బాగ్ ఉదంతం అనంతరం ప్రభుత్వాలకు ఉచిత కరెంటు ఇవ్వాలని ధ్యాస వచ్చిందని పెన్షన్లు, ఇండ్ల స్థలాలు అనేక పోరాటాల ఫలితంగానే అవి పేదలకు దక్కాయని పేర్కొన్నారు. సీఎం తప్పుడు సంకేతాలు ఇవ్వడం సరికాదని నకిరేకల్ బహిరంగ సభలో ముఖ్యమంత్రి హోదాలో ఉన్న సీఎం కేసీఆర్ ప్రజలకు తప్పుడు సంకేతాలు ఇవ్వడం సరైన పద్ధతి కాదని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి అన్నారు. నకిరేకల్ నియోజకవర్గంలో సిపిఎం పార్టీ పోటీలో ఉన్నప్పటికీ లేదనడం పట్ల తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ విలేకరుల సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అవిశెట్టి శంకరయ్య, రూరల్ కమిటీ కార్యదర్శి అరూరి శ్రీనివాసులు, శీలా రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణారెడ్డిని ఆశీర్వదించండి ... అభివృద్ధి చేస్తాడు

### - చల్లమల్ల కృష్ణారెడ్డి సతీమణి రజితరెడ్డి

మునుగోడు నవంబర్ 22 ప్రభాతవార్త



మునుగోడు బిజెపి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్లమల్ల కృష్ణారెడ్డిని ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తాడని చలమల్ల కృష్ణారెడ్డి సతీమణి రజితరెడ్డి అన్నారు. బుధవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మునుగోడు మండల కేంద్రంలో గడప గడపకు తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూబీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల వల్లనే మునుగోడు వెనుక బాటుకు గురైందన్నారు. మునుగోడు గడ్డపై పుట్టి మునుగోడు అభివృద్ధే లక్ష్యంగా నా భర్త కృష్ణారెడ్డి మునుగోడు ప్రజలకు సేవ చేయాలనే దృఢ నిశ్చయంతో రాజకీయాల్లోకి వచ్చారన్నారు. అందుకే మునుగోడు అభివృద్ధి కొరకు కమలం పువ్వు గుర్తుపై ఓటువేసి చలమల్ల కృష్ణారెడ్డిని గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొడ్డు నాగరాజుగౌడ్, సురిగి నరసింహగౌడ్, బొడిగె అశోక్, మాదగోని నరేందర్‌గౌడ్, ఏర్పుల క్రాంతికుమార్, పోలె వెంకటేశ్వర్లు, నేరటి మల్లేష్, రాజారాం, జీడిమడ్ల రమేష్, జిట్టకొని కృష్ణ, బక్క భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## దాడిలో ఒకరికి గాయాలు

నడిగూడెం, నవంబర్ 22 ప్రభాతవార్త

మండల కేంద్రమైన నడిగూడెంలో ఇరువర్గాల మధ్య జరిగిన దాడిలో ఒకరు తీవ్రంగా గాయపడినట్లు ఎస్ఐ ఎం. ఏడుకొండలు తెలిపారు. గ్రామానికి చెందిన గుంజ మురళి, ఆయన భార్యకు స్వల్ప వివాదం చోటుచేసుకుంది. ఈ క్రమంలో మురళి పల్లపు శ్రీనుపై ఆగ్రహించినట్లు ఎస్ఐ తెలిపారు. వీరబాబు మరి కొంత మంది మురళి, గుంజ ఎల్లయ్య, అప్పమ్మలపై దాడి చేయగా యల్లయ్య తీవ్రంగా గాయపడినట్లు ఎస్ఐ తెలిపారు. చికిత్స నిమిత్తం ఖమ్మం తరలించినట్లు ఆయన పేర్కొన్నారు. అప్పమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## మైనార్టీ నాయకుల ఇంటింటి ప్రచారం

నడిగూడెం, నవంబర్ 22 ప్రభాతవార్త



కోదాడ బిఆర్ఎస్ అభ్యర్థి బొల్లం మల్లయ్యయాదవ్‌ను గెలిపించాలని కోరుతూ మైనార్టీ నాయకులు మండల కేంద్రమైన నడిగూడెం, చుట్టుపక్కల గ్రామాల్లో బుధవారం ప్రచారం నిర్వహించారు. బిఆర్ఎస్ మైనార్టీ జిల్లా నాయకులు ఖలీల్ అహ్మద్ మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం మైనార్టీల సంక్షేమానికి ఎంతగానో కృషి చేసిందన్నారు. షాదీముబారక్, మైనార్టీ విద్యార్థులకు గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేసిందన్నారు. మైనార్టీల సంక్షేమానికి రూ. 12 వేల కోట్లను కేటాయించిందన్నారు. ఎన్నికల్లో కోదాడలో బిఆర్ఎస్‌ను గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జలీల్, రఫీ, గౌస్, బుడే, దస్తగిరి, ఖాసిం, బడేటి చంద్రయ్య, బొల్లం శ్రీనివాస్, సుధాకర్, భోనగిరి ఉపేందర్, సతీష్ తదితరులు పాల్గొన్నారు. చాకిరాల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ రాంపల్లి భిక్షమళ్ల పలువురు నాయకులు కాంగ్రెస్ పార్టీ నుండి ఎంపిపి యాతాకుల జ్యోతి మధుబాబు సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరారు.

## అమరుల ఆశయాలు సాధించాలి

నడిగూడెం, నవంబర్ 22 ప్రభాతవార్త



స్థానిక సీపీఎం కార్యాలయంలో బుధవారం కామ్రేడ్ బొంత శ్రీనివాస్‌రెడ్డి వర్ధంతిని డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించారు. నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కాసాని కిషోర్ మాట్లాడుతూ మునగాల పరగణాలో సీపీఎం పటిష్టతకు ఎంతగానో కృషి చేశారని, ప్రజా సమస్యలపై శ్రీనివాసరెడ్డి రాజీలేని పోరాటాలు సాగించారన్నారు. అమరుల ఆశయసాధనకు కృషి చేయాలన్నారు. పేద ప్రజల పక్షాన నిలబడి పోరాటాలు సాగించారన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు యల్లయ్య, బ్రహ్మయ్య, వినోద్, ప్రవీణ్, సైదులు, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ బహిరంగ సభకు భారీ ఎత్తున కదిలిన బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు

అనంతగిరి ప్రభాతవార్త:

బుధవారం కోదాడలో జరిగిన కోదాడ నియోజకవర్గ ఎన్నికల ప్రచారం నిమిత్తం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్ విజయాన్ని కాంక్షిస్తూ జరిగిన బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎన్నికల ప్రచార సభలో అంతగిరి మండలం వాయిలసింగవరం గ్రామం నుండి 650 మంది బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు బైక్ ర్యాలీతో ప్రచార సభలో పాల్గొన్నారు. ఈ రోడ్ షో కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బుర్రా రజిత, చిన వెంకన్న, పీఏసీఎస్ చైర్మన్ బుర్రా వెంకటేశ్వర్లు, అనంతగిరి మండలం బీఆర్ఎస్ పార్టీ ప్రచార కార్యదర్శి కొల్లు సుబ్బారావు, గ్రామ శాఖ అధ్యక్షుడు గుండ్లపల్లి వెంకన్న, మండల యూత్ కార్యదర్శి కంటు శ్రీకాంత్, మత్స్య సహకార సంఘం అధ్యక్షుడు కుంటు నాగార్జున, వార్డు సభ్యులు మన్నెం లింగయ్య, బొడ్డుపల్లి ప్రవీణ్, మేళ్ళచెర్వు గురవయ్య, ఉపసర్పంచ్ బుర్రా ప్రవంతి, పెద్ద గొల్ల వెంకన్న, గ్రామ బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు బొర్రాయశ్వంత్, దేవులపల్లి నాగరాజు, బుర్రా సతీష్, కాకాని వెంకటేశ్వర్లు, గూడపూరి పున్నయ్య, కంటు చిన నాగేశ్వరరావు, నందిగాను శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్‌కు షాక్..బిఅర్ఎస్‌లోకి 500మంది భారీగా వలసలు

*మిర్యాలగూడ, నవంబర్ 22 ప్రభాతవార్త*

మిర్యాలగూడ పట్టణంలోని 29వ వార్డు బంగారుగడ్డకు చెందిన 500మంది మున్సిపల్ వైస్‌చైర్మన్ కుర్రా కోటేశ్వర్‌రావు(విష్ణు) అధ్వర్యంలో సిట్టింగ్ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు సమక్షంలో బిఅర్ఎస్‌లో చేరారు. బుధవారం పట్టణంలోని బిఅర్ఎస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు బాల సైదా, 29 వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ముస్తాన్, షేక్. జమీర్, ఎండి చాంద్‌పాషా, ఖాదర్, దయాకర్‌రెడ్డి, జాని, నాగుల్, జావిద్, మదార్‌బీ, రేష్మా, భాగ్యలక్ష్మి, శ్రీనివాస్‌తో సహా మొత్తం 500మంది కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బిఅర్ఎస్‌లో చేరడంతో కాంగ్రెస్ పార్టీకి పట్టణంలో పెద్ద షాక్ తగినట్లైంది. బిఅర్ఎస్‌లో చేరిన వారందరికీ గులాభీ కండువాలు కప్పి స్వాగతించారు. కార్యాలయం ప్రాంగణమంతా కోలా హాలంగా మారింది. ఈ సందర్భంగా బిఅర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి భాస్కర్‌రావు మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో బిఅర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా



పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, కౌన్సిలర్ కుర్రా చైతన్య, బిఅర్ఎస్ నాయకులు పెద్ది శ్రీనివాస్‌గౌడ్, గోపాలకృష్ణ, లింగంపల్లి చిరంజీవి, రవికుమార్, నేరెళ్ల బక్కయ్య, కరీం, అసీం, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.




## జాతీయస్థాయి బేస్‌బాల్ పోటీలకు ఎంపిక

*మిర్యాలగూడ రూరల్, నవంబర్ 22 ప్రభాతవార్త*

మిర్యాలగూడ ప్రాంతానికి చెందిన పరంగి పవిత్ర, దాసరి బిందు, నరవుల మమత, ఇరిగి అక్షర, గుత్తి శివకుమార్‌లు జాతీయస్థాయి బేస్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు బేస్‌బాల్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు అమరావతి సైదులు, చిర్ర మల్లేష్‌యాదవ్‌లు బుధవారం తెలిపారు. ఈనెల 9న మనోహరాబాదులో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభచాటిన వీరు త్వరలో మస్తానాసాహిబ్ సంగూర్ పంజాబ్‌లో జరిగే 36వ నేషనల్ బేస్‌బాల్ పోటీల్లో తెలంగాణ తరుపున ప్రాతినిధ్యం వహించనున్నట్లు తెలిపారు. ఎంపికైన క్రీడాకారులను జిల్లా ప్రధానకార్యదర్శి చిర్ర మల్లేష్, జేత్యా తండా గ్రామసర్పంచ్ పాశం నర్సింహ్మారెడ్డిలు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు శంకర్,స్వామి, కుమార్, మహేష్, పవన్, రవి, పిడి వరమ్మ, మౌనిక, శోభ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపేటతండా నుండి బిఅర్ఎస్‌లోకి భారీ చేరికలు

*దామరచర్ల(మిర్యాలగూడ), నవంబర్ 22 ప్రభాతవార్త*



దామరచర్ల మండలం కొత్తపేటతండాకు చెందిన 25 కుటుంబాలు కాంగ్రెస్, సిపిఎం పార్టీలకు రాజీనామా చేసి సిట్టింగ్ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు సమక్షంలో బిఅర్ఎస్‌లో చేరారు. బుధవారం పట్టణంలోని బిఅర్ఎస్ కార్లాయయంలో డిసిఎంఎస్ చైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి, గ్రామసర్పంచ్ శాంతిప్రకాష్‌నాయక్, ఉపసర్పంచ్ నాగునాయక్, గ్రామ బిఅర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సైదానాయక్‌ల అధ్వర్యంలో బిఅర్ఎస్‌లో చేరిన వారందరికి ఎమ్మెల్యే అభ్యర్థి భాస్కర్‌రావు గులాబీ కండువాలు కప్పి అహ్వానించారు. సమన్వయంతో పార్టీని బలోపేతం చేయాలని సూచించారు. ఈనెల 30న జరిగే ఎన్నికలో కారు గుర్తుకు ఓటేసి, తనకు హ్యాట్రిక్ విజయాన్ని అందించడానికి తోడ్పడాలని కోరారు. బిఅర్ఎస్‌లో చేరిన వారిలో ధనావత్ శ్రీను, ధనావత్ రాజేందర్, ధనావత్ భద్రు, ధనావత్ సురేష్, ఇస్లావత్ గాసు, ఇస్లావత్ సోమా, రమావత్ బాలోజి తదితరులున్నారు.

## ఊరూరా సాగుతున్న బిఆర్ఎస్ ప్రచారం

-సబ్బండ వర్గాల సంపూర్ణ మద్దతు

-మండల కోఆప్షన్ సభ్యుడు మౌలాలి

*మాడ్గులపల్లి, నవంబర్ 22 ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను పొందిన సబ్బండ వర్గాల మద్దతు, సిట్టింగ్ ఎమ్మెల్యే నల్లమోత భాస్కర్‌రావు నేతృత్వంలో జరిగిన అభివృద్ధి సంక్షేమ పథకాలే బిఆర్ఎస్‌ను గెలిపిస్తాయని మండల పరిషత్ కోఆప్షన్ మెంబర్ షేక్ మౌలాలి అన్నారు. మిర్యాలగూడ బిఆర్ఎస్ అభ్యర్థి సిట్టింగ్ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు గెలుపుకోసం బుధవారం మాడ్గులపల్లి మండలం తోపుచర్ల గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పదేళ్లలో సిఎం కెసిఆర్ చేసిన అభివృద్ధి, మిర్యాలగూడ నియోజకవర్గంలో ఎమె ్మల్యే నల్లమోతు భాస్కర్‌రావు నేతృత్వంలో జరిగిన అభివృద్ధి సంక్షేమ పథకాలు, బిఆర్ఎస్ మెనిఫెస్టోను ఓటర్లకు వివరిస్తూ ఈనెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికలలో బిఆర్ఎస్ అభ్యర్థి సిట్టింగ్ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు.

## కాంగ్రెస్, బిజెపిల నుండి బిఅర్ఎస్‌లో భారీగా చేరికలు..

*మిర్యాలగూడ రూరల్, నవంబర్ 22 ప్రభాతవార్త*



మిర్యాలగూడ పట్టణంలోని స్థానిక పార్టీ కార్యాలయంలో బుధవారం బిఅర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావు సమక్షంలో కాంగ్రెస్, బిజెపిలకు చెందిన సుమారు 200మంది కార్యకర్తలు బిఅర్ఎస్ పార్టీలో చేరారు. మిర్యాలగూడ మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కంచుగట్ల లింగయ్యయాదవ్ అధ్వర్యంలో మిర్యాలగూడ మండలం తుంగపాడ్ గ్రామానికి చెందిన 200మంది కార్యకర్తలు, పట్టణంలోని ప్రకాష్‌నగర్‌కు చెందిన 20మంది బిజెపి కార్యకర్తలు బిఅర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీ కండువాలు కప్పి వారిని భాస్కర్‌రావు సాధారంగా పార్టీలోకి అహ్వానించారు. బిఅర్ఎస్ గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, ప్రధానకార్యదర్శి పెద్ది శ్రీనివాస్‌గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు మట్టపల్లి సైదులుయాదవ్, తుమ్మల ఫణికుమార్, సజ్జల శ్రీనివాస్‌రెడ్డి, బత్తుల లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## భాస్కర్‌రావును గెలిపించాలని ఇంటింటి ప్రచారం


*యాద్గార్‌పల్లి(మిర్యాలగూడరూరల్),నవంబర్ 22 ప్రభాతవార్త*



నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి మిర్యాలగూడ సమగ్రాభివృద్దే ధ్యేయం పనిచేస్తున్న మిర్యాలగూడ బిఅర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావును భారీ మెజార్టీతో గెలిపించాలని ఎంఅర్‌పిఎస్ టిఎస్ మిర్యాలగూడ నియోజకవర్గ ఇంచార్జి రామాంజి సైదులుమాదిగ అన్నారు. బుధవారం ఎంఅర్‌పిఎస్ టిఎస్ రాష్ట్ర కమిటి పిలుపు మేరకు బిఅర్ఎస్‌కు మద్దతు ప్రకటించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ బిఅర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి భాస్కర్‌రావు గెలుపు కోసం మిర్యాలగూడ మండలం యాద్గార్‌పల్లిలో ఇంటింటి ప్రచారాన్ని చేపట్టినట్లు తెలిపారు. సబ్బండవర్గాల సంక్షేమం బిఅర్ఎస్ పాలనలో సాధ్యమవుతుందని, ఈనెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యేగా భాస్కర్‌రావును గెలిపించాలన్నారు. అయన వెంట జిల్లా ప్రచారకార్యదర్శి పాలడుగు మహేష్, యూత్ అధ్యక్షులున్నారు.

## సంక్షేమం, అభివృద్ధి కొనసాగాలంటే సిఎం కెసిఆర్ రావాలి

*శాలిగౌరారం 22 ప్రభాతవార్త*



రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రజలకు అభివృద్ధి సంక్షేమ పథకాలు అందాలంటే ముఖ్యమంత్రి కెసిఆర్ మరోసారి సిఎం కావాలని బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి చాడ కిషన్‌రెడ్డి అన్నారు. బుధవారం శాలిగౌరారం మండల పరిధిలోని తిరుమలరాయినిగూడెం గ్రామంలో తుంగతుర్తి బిఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ బిఆర్ఎస్ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గడపగడపకు వెళ్లి సిఎం కెసిఆర్ ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలకు వివరిస్తూ మెనిఫెస్టోలో ఉన్నటువంటి పథకాలను ప్రజలకు వివరిస్తూ తన ప్రచారాన్ని కొనసాగించారు. ప్రజలు, కార్యకర్తలు ఆయన వెంట అధిక సంఖ్యలో పాల్గొని కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గౌర వీరయ్య, బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు పడాల సత్తయ్య, మాజీ ఎంపిటిసి వడ్లకొండ భిక్షంగౌడ్, నాయకులు పడాల అంతయ్య, పడాల రాజు, చింతకాయల అంజయ్య, వాడపల్లి ఆంజనేయులు, వాడపల్లి శంకర్, వాడపల్లి జగన్, వాడపల్లి సైదులు, బండారు లింగయ్య, కూర వెంకన్న, కొండ రమేష్, చింతకాయల కిట్టు, చిలుకూరి నాగరాజు, ఉప్పరపోయిన శీను, గంధసిరి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## కిషోర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

*జాజిరెడ్డిగూడెం 22 ప్రభాతవార్త*

తుంగతుర్తి నియోజకవర్గ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గాదరి కిషోర్‌కుమార్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని జిల్లా నాయకులు మొరిశెట్టి ఉపేందర్ కోరారు. బుధవారం జాజిరెడ్డిగూడెంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమన్నారు. తుంగతుర్తి నియోజకవర్గంలో గాదరి కిషోర్‌కుమార్ హ్యాట్రిక్ విజయం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. కారు గుర్తుకు ఓటేసి రాష్ట్రంలో ముఖ్యమంత్రిని కెసిఆర్‌ను, తుంగతుర్తి నియోజకవర్గంలో గాదరి కిషోర్‌కుమార్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొప్పుల సోమిరెడ్డి, సర్పంచ్ కుంభం ఉషారాణి నాగరాజు, గ్రామశాఖ అధ్యక్షుడు పున్న హరిప్రసాద్, కోటమర్తి మల్లయ్య, పెద్ది శ్రీనివాస్, కుంభం నాగరాజు, మాదగాని యాదయ్య, లోడంగి నాగరాజు, నర్సింగ్ వెంకన్న, బొబ్బలి లక్ష్మమ్మ, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# అర్హులైన వృద్ధులకు ఇంటి నుండి ఓటింగ్ సౌకర్యం: జిల్లా కలెక్టర్

ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ

జిల్లాలో హోం ఓటింగ్ సదుపాయం ద్వారా 80 సం.లు పై బడిన వృద్దులు,40శాతం అంగ వైకల్యం ఉన్న దివ్యాంగులు ఇంటి నుండి కదలలేని వారికి, ఫారం12 డి ద్వారా దరఖాస్తు చేసుకుని రిటర్నింగ్ అధికారి ఆమోదించిన అర్హులైనవారికి ఇంటినుండి ఓటు వేసే అవకాశం కల్పించినట్లు జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ తెలిపారు. జిల్లాలో ఆరు నియోజకవర్గాల్లో ప్రత్యేక టీమ్‌లు ఏర్పాటు చేసి పారదర్శకంగా హోం ఓటింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నవంబర్ 20,21తేదీలలో జిల్లాలో ఆరు నియోజకవర్గాల్లో 2375 మంది ఓటర్లకు 2053మంది హోం ఓటింగ్ ద్వారా పోస్టల్ బ్యాలెట్‌లో ఇంటివద్దనే ఓటుహక్కు వినియోగించుకున్నట్లు తెలిపారు. ఎస్సెన్షియల్ సర్వీసెస్ ఓటర్లు 66మందికి 12 మంది ఓటు వేసినట్లు తెలిపారు.హోం ఓటింగ్ పై తేదీల్లో వినియోగించకుండా మిస్‌అయిన వారికి నవంబర్ 26,27తేదీ ల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు.



విధుల్లో ఉన్న పోలింగ్ సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వినియోగం.జిల్లాలో పోలింగ్ రోజు విధులు నిర్వహించనున్న పి.ఓ., ఏ.పి.ఓ.లు మంగళవారం(నవంబర్ 21,22న ) రోజున అరు నియోజకవర్గాల్లో జరిగిన శిక్షణా కార్యక్రమంలో ఏర్పాటు చేసిన పెసి లిటేషన్‌సెంటర్‌లో ఏర్పాటుచేసిన నియోజక వర్గాల వారీగా ఏర్పాటు చేసిన బాక్స్‌లలో పోస్టల్ బ్యాలెట్ ద్వారా 2811 ఓటు హక్కు వినియోగించుకున్నట్లు ఆయన తెలిపారు.

## మద్యం పట్టివేత

కొండమల్లేపల్లి 22 ప్రభాతవార్త

ఎన్నికల విధులలో భాగంగా బుధవారం సాయంత్రం వాహనాలను తనిఖీ చేస్తుండగా రవిందర్‌రెడ్డి అనే వ్యక్తి అక్రమంగా సుమారు రూ.3600 విలువ చేసే మద్యాన్ని నాంపల్లి మండలానికి తీసుకెళ్తుండగా మద్యాన్ని స్వాధీనం చేసుకొని యువకుడిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వీరబాబు తెలిపారు.

## డిసిసి ఉపాధ్యక్షులుగా సైదయ్య

త్రిపురారం,22,నవంబర్,ప్రభాతవార్త:



జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులుగా మండలంలోని చెన్నాయిపాలెం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మైలారిశెట్టి సైదయ్యను నియమించారు. ఈ మేరకు బుధవారం సీఎల్పీ మాజీ నేత కుందూరు జానారెడ్డి, ఎంపిపి అనుముల పాండమ్మ, జెడ్పీటిసి ధనావత్ భారతిలతో కలిసి నియామకపత్రం అందజేశారు. పార్టీ సీనియర్ నాయకులుగా ,మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా, సాగర్ నియోజకవర్గ కిసాన్ సెల్ అధ్యక్షులుగా ,,రెండుసార్లు సర్పంచ్‌గా పని చేసిన ఆయన నియామకంతో పార్టీ మరింత బలోపేతం అవుతుందని పలువురు పేర్కొన్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ అందరి సహకారంతో పార్టీ పటిష్టతకు కృషి చేస్తానని అన్నారు. తన నియామకానికి సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా బ్లాక్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధనావత్ భాస్కర్‌నాయక్,ముడిమాళ్ల బుచ్చిరెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు అనుముల శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్ నామా రాజు ,తదితరులు ఆయనను అభినందించారు.

## ఎంజియులో హోరాహోరీగా సాగిన ఖోఖో పోటీలు

నార్కట్‌పల్లి, నవంబర్ 22 ప్రభాతవార్త



ఎంజియు వేదికగా సాగిన అంతర కళాశాలల ఖోఖో పోటీలలో మహిళల విభాగంలో విజేతలుగా తెలంగాణ సోషల్ వెల్ఫేర్ ఆర్ట్స్ కళాశాల భువనగిరి విజేతలుగా తెలంగాణ సోసల్ వెల్ఫేర్ సైనిక మహిళా డిగ్రీ కళాశాల భువనగిరి , రెండవ స్థానంలో తెలంగాణ సోషల్ వెల్ఫేర్ డిగ్రీ కళాశాల రామన్నపేట, రెండవ స్థానంలో తెలంగాణ సోసల్ వెల్ఫేర్ డిగ్రీ కళాశాల నల్లగొండ వారు నిలిచారు.పురుషుల విభాగంలో మొదటి స్థానం ప్రభుత్వం డిగ్రీ కళాశాల నల్లగొండ విజేతలుగా నిలిచారు.పోటీలను ప్రారంభించిన ఉపకులపతి ఆచార్య గోపాల్ రెడ్డి మాట్లాడుతూ క్రీడా స్ఫూర్తితో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కాంక్షించారు.మహిళల యొక్క భాగస్వామ్యం మరింత పెరగాలని, మహిళల జట్లు అధిక సంఖ్యలో పాల్గొనటం ముదావహం అని అన్నారు.అనంతరం గెలుపొందిన క్రీడాకారులకు ప్రశంస పత్రాలను బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య అలువాల రవి, స్పోర్ట్స్ సెక్రటరి డా॥ఉపేందర్ రెడ్డి, డా॥రమావత్ మురళి, డా॥శ్రీనివాస్ రెడ్డి వివిధ కళాశాలల పీడీలు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ముగిసిన టెండర్లు

నార్కట్‌పల్లి, నవంబర్ 22 ప్రభాతవార్త

ప్రసిద్ధ శైవక్షేత్రం చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవాలయంలో వివిధ కాలపరిమితికి గాను బుధవారం దేవాలయం ఆవరణలో హెచ్-1, ఎల్-1 వేలము ను నిర్వహించారు.కాగా ఈ హక్కులపై దేవాదాయ ధర్మాదాయ శాఖ హైదరాబాదు కమీషనరు నుండి ఆమోదపు ముద్ర పొందిన తరువాత తగు చర్యలు తీసుకోబడుతాయని ఆలయ కార్యనిర్వాహణాధికారి ఎస్.నవీన్ కుమార్ తెలిపారు.చీ

## అయ్యప్ప ఆలయంలో ప్రత్యేక పూజలు

నార్కట్‌పల్లి, నవంబర్ 22 ప్రభాతవార్త



నార్కట్‌పల్లి పట్టణ కేంద్రంలోని శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప దేవాలయంలో స్థానిక శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు.కార్తీక మాసం సందర్భంగా ఆలయంలో అయ్యప్ప మాలాధారులకు ఆయన భిక్షదానం చేశారు.ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించి అయ్యప్ప మాలాధారులతో కలిసి భిక్ష స్వీకరించారు.ఆలయ చైర్మన్ బెల్లి వెంకన్న గురుస్వామి ఆయనను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన ప్రాంత అభివృద్ధికి ఎవరితో ముందుకు సాగాలని నిర్ణయించే విజ్ఞత ప్రజలకు ఉంటుందని సరైన వ్యక్తికే ఓటు వేసి తమ అభివృద్ధికి బాటలు వేయాలని కోరారు.కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి, ఎంపిపి సూదిరెడ్డి నరేందర్ రెడ్డి,ఎంపిటిసి పుల్లెంల ముత్తయ్య,మేకల రాజిరెడ్డి,దుబ్బాక పావని శ్రీధర్, పట్టణ అధ్యక్షుడు దోసపాటి విష్ణుమూర్తి,ఆలయ కమిటి సభ్యులు పసునూరి శ్రీనివాస్, వేణుగోపాల స్వామి ఆలయ చైర్మన్ బండారు శ్రీనివాసులు ,అమరవాది రాములు, మచ్చ ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.



## దాసరి గెలుపు కోసం ఇంటింటి ప్రచారంలో ఎమ్మెల్యే సతీమణి పుష్పలత

ఓదెల, ప్రభాత వార్త:

ఓదెల మండలం మడక గ్రామంలో బుధవారం ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ఎమ్మెల్యే సతీమణి పుష్పలత ఇంటి ఇంటి ప్రచారం నిర్వహించారు. తెలంగాణ సిఎం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజలందరికి ఏదో ఒక పథకాన్ని అందే విధంగా చేసిన ఘనత సిఎం కేసీఆర్ కే దక్కిందని అదే విధంగా పెద్దపల్లి నియోజకవర్గంలో అనేక అభివృద్ధి పనులు చేసిన ఘనత ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డికి దక్కిందని, పెద్దపల్లి నియోజకవర్గం మరింత అభివృద్ధి పనులు జరగాలంటే ప్రజలు అందరూ బిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రేణుకాదేవి, ఎంపిటిసి నోముల పద్మావతి ఇంద్రరెడ్డి, టిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్ తో పాటు ప్రజా ప్రతినిధులు, నాయకులు, యువకులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రతి గడపకు సంక్షేమ పథకాలు

### పలు వార్డులలో జోరుగా ఇంటింటి ప్రచారాలు

ఆలేరు, నవంబర్ 22, ప్రభాతవార్త:



ప్రభుత్వ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి గడపకు అందుతున్నాయని, ఆ పథకాలు వల్లే ప్రజలు కొంత ఆర్థికంగా ఊరట చెందుతున్నారని పీఏసీఎస్ వైస్ చైర్మన్ చింతకింది చంద్రకళ అన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఆలేరు నియోజకవర్గం అభ్యర్థి సునీత గెలుపును ఆకాంక్షిస్తూ చేపట్టిన గడపగడపకు కార్యక్రమం బుధవారం 3వ వార్డులో కొనసాగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బీఆర్ఎస్ మేనిఫెస్టోను చూపించి ప్రతి పథకాన్ని వివరిస్తూ కారు గుర్తుపై ఓటు వేసి గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అబ్యర్థి కారు గుర్తుకే ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బేతి రాములు, మాజీ ఎంపీటీసీ బింగి రవి, యూత్ అద్యక్షులు పూల శ్రవణ్, ప్రశాంత్, సోనీ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

మోతె, నవంబర్ 22, ప్రభాతవార్త:



పాఠశాలలో ప్రతిరోజు ఉపాధ్యాయులు చెప్పే పాఠాలను వినే విద్యార్థులు స్వపరిపాలన దినోత్సవం సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా, అధికారులుగా, ప్రజాప్రతినిధులుగా, వ్యవహరించారు. బుధవారం మండల పరిధిలోని మామిల్లగూడెం గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర విద్యా నిలయంలో స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. చరణ్ విద్యాశాఖ మంత్రిగా, నక్షత్ర గౌడ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా, భవాని కలెక్టర్‌గా, సంతోష్ డీఈఓగా వ్యవహరించారు. పాఠశాల కరస్పాండెంట్ జానీమియా మాట్లాడుతూ భవిష్యత్తుల్లో పిల్లలకు నిర్దేశిత లక్ష్యాలు ఏర్పాటు చేసుకోవడానికి స్వపరిపాలన దినోత్సవం అనుభూతిలాగ మిగులుతుందని తెలిపారు. అనంతరం ప్రతిభ కనబర్చిన వారికి పాఠశాల యాజమాన్యం బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డీన్ అజాహరుద్దీన్ మహమ్మద్, ప్రిన్సిపాల్ నఫియా, డైరెక్టర్ సయ్యద్ మియా, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# టిఆర్ఎస్ పాలనలో వ్యవసాయ కూలీలకు ఎలాంటి న్యాయం జరగలేదు

*తుంగతుర్తి, నవంబర్ 22 ప్రభాతవార్త:*

టిఆర్ఎస్ పాలనలో వ్యవసాయ కూలీలకు ఎలాంటి న్యాయం జరగలేదని జిల్లా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి శ్రీ తిరుమలప్రగడ అనురాధ కిషన్‌రావు అన్నారు. బుధవారం తుంగతుర్తి మండలంలోని కొత్తగూడెం, వివిధ గ్రామాల నుండి బిఆర్ఎస్ పార్టీ నుండి యువకులు, 50కుటుంబాల నుండి రాష్ట్ర నాయకులు శ్రీ తిరుమల ప్రగడ అనురాధకిషన్‌రావు గారి ఆధ్వర్య ంలో మల్లేపాక అవిలేను, చింతకుంట్ల మదుసూదన్, మల్లపాక వెంకన్న, కాసర్ల చిరంజీవి, కాసర్ల సుధాకర్, కాసర్ల సుదర్శన్, మల్లేపాక పరశురాములు, కాసర్ల అశోక్, మల్లేపాక మదు, కాసర్ల నాగరాజు, మల్లేపాక అశోక్, ఉప్పుల లింగన్న, జటంగి కృష్ణ, యువకులతో పాటు వారి కుటుంబాలు, తుంగతుర్తి మండల కేంద్రంలోని మరికొంత మంది యువకులు బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లోకి చేరడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో రైతులు, యువత, పేదలకు ఏలాంటి న్యాయం జరగలేదన్నారు. 30లక్షల మంది నిరుద్యోగులు ఉంటే పదేళ్లలో ఎలాంటి నియమాకాలు జరప లేదన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి శ్రీమతి బాలలక్ష్మి, తుంగతుర్తి మండల కాంగ్రెస్ అధ్యక్షులు గోవర్ధన్, సూర్యాపేట జిల్లా సేవాదల్ యంగ్ బ్రిగేడ్ అధ్యక్షులు కాసార్ల



గణేష్, తుంగతుర్తి నియోజకవర్గ ఎన్ఎస్‌యుఐ వర్కింగ్ ప్రెసిడెంట్ పొన్నాల సృజన్, తుంగతుర్తి బ్లాక్ ప్రెసిడెంట్ పచ్చిపాల సుమతి, మద్దిరాల మండల్ మహిళా కా ంగ్రెస్ అధ్యక్షురాలు ఎల్లు స్వప్న, తుంగతుర్తి మండల మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు పులి సత్తెమ, తుంగతుర్తి కిసాన్ సెల్ అధ్యక్షులు మేడదుల వీరన్న, కొత్తగూడెం గ్రామశాఖ అధ్యక్షులు ఆవుల కొమిరెల్లి, గ్రామశాఖ ఉపాధ్యాక్షులు కామ నాగయ్య, కుంచం మైనయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు జటంగి లింగమూర్తి, కాసార్ల రవి, చింతకుంట్ల రాంబాబు, కాసార్ల సైదులు, చింతకుంట్ల రంజిత్, మల్లెపాక వెంకన్న, మల్లెపాక సైదులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తుంగతుర్తి తెలంగాణ ప్రవేట్ టీచర్ల మద్దతు బిఆర్ఎస్‌కే : నియోజకవర్గ అధ్యక్షుడు గోపగాని లింగమూర్తి

*తుంగతుర్తి, నవంబర్ 22 ప్రభాతవార్త:*

ఈనెల 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో ప్రైవేట్ టీచర్ల సంపూర్ణ మద్దతు బిఆర్ఎస్ పార్టీకే ఉంటుందని తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ ఫోరం తుంగతుర్తి నియోజకవర్గ అధ్యక్షులు గోపగాని లింగమూర్తి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని మేరీ మదర్ పాఠశాలలో నిర్వహించిన విలేకర్ల సమవేశంలో మాట్లాడుతూ టిపిటిఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు షేక్ షబ్బీర్ ఆలీ ఆదేశానుసారం పూర్తి మద్దతు బిఆర్ఎస్‌కు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు బిఆర్ఎస్ వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ కెటిఆర్ ప్రైవేట్ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని స్పష్టమైన హామీ ఇచ్చిన సందర్భంగా మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు. ప్రైవేట్ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు 12నెలల వేతనాలతో పాటు ఈఎస్ఐ, ఈపిఎఫ్, హెల్త్ కార్డులు ఇన్సూరెన్స్ తదితర అంశాలపై సానుకూలంగా



స్పందించడం జరిగిందని అన్నారు. కరోనా కష్టకాలంలో ప్రైవేట్ ఉపాధ్యాయుల సమస్యలను గుర్తించి యుడైస్ ప్రకారం ప్రతి ఒక్కరికి ప్రతి నెల 25 కెజీల బియ్యం రూ.2వేల చొప్పున అందజేసి ఆదుకున్నారన్నారు. ఆ కృతజ్ఞతా భావంతోనే తుంగతుర్తి నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్ గెలుపు కోసం నియోజకవర్గంలోని ప్రైవేట్ టీచర్లు అందరూ కృషి చేయాలని సూచించారు. బిఆర్ఎస్ పార్టీ గెలుపుకోసం ప్రతి ఒక్క ప్రైవేట్ ఉపాధ్యాయుడు ఒక సైనికుడిలా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి, నాగారం, తుంగతుర్తి, మద్దిరాల, నూతనకల్, అర్వపల్లి, మండలాల అధ్యక్షులు వేణుగోపాలరావుచారి, మల్లేష్, యశ్వంత్, సురేష్, ఉపాధ్యాయులు నాగరాజు,సతీష్, నబి, వీరమల్లు, శంకరయ్య, సుకన్య, ఉమ, సంధ్య, అనిత, స్వప్న, అనిత తదితరులు పాల్గొన్నారు.

# మందుల సామేల్‌కు మద్దతు

## తెలంగాణ జన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కోదండరాం

*తిరుమలగిరి 22 ప్రభాతవార్త*

తెలంగాణ జన సమితి పార్టీ తుంగతుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేస్తున్న అభ్యర్థి మందుల సామేల్‌కు సంపూర్ణ మద్దతు అంది స్తున్నామని తెలంగాణ జన సమితి రాష్ట్రఅధ్యక్షులు కోదండరాం అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో నిరంకుశ పాలన సాగుతుందని అన్నారు. చట్టం రాజ్యాంగం అనే ప్రమాణాలు లేకుండా అన్ని సంస్థలను బలహీనపరుస్తూ రాజ్యాధి కారాన్ని గుప్పిట్లో పెట్టుకోని రాచరిక పాలన కెసిఆర్ కొనసాగిస్తు న్నారని చెప్పారు. ఈ ప్రాంతంలో మూసి ఇసుక దోపిడీ భూమి సెటిల్ మెంట్లు ఒకే వ్యక్తికి కాంట్రాక్టర్లు అన్ని మనోళ్లకే ఇవ్వాలని ప్రజలపై పెత్తనం చెలాయిస్తున్నారని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు రీడిజైన్ పేరుతో లక్ష కోట్లు ఖర్చు చేసిన కాంట్రాక్టర్లకు డబ్బులు చెందే విధంగా చేసి లక్షల అవినీతికి పాల్పడ్డారని అయిన అది కూలే దశకు చేరిందని చెప్పారు. దోపిడీ నిరంకుశ పాలన నిర్బంధం ఆగాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాలని కోరారు.



కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఉచిత విద్య, వైద్యం, ఉద్యోగుల భర్తీ, చిన్న పరిశ్రమలు, రైతులకు ఆదాయ వనరులు, సాంప్రదాయ వృత్తులకు చేయూతనివ్వాలని కెసిఆర్ అవినీతిపై విచారణపై జరపాలని ప్రతిపాదనలు కూడా కాంగ్రెస్ నాయకుల ముందు పెట్టామని చెప్పారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఇచ్చే బరకతు రాని పైసల కోసం ఆశపడి ప్రజలు మోసపోవద్దని కాంగ్రెస్‌ను గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో సుంకరి జనార్ధన్, దుంపల కృష్ణారెడ్డి, కొండల్‌రెడ్డి, తిరుమని యాదగిరి, కందుకూరి లక్ష్మయ్య, బత్తుల శ్రీను, దాచేపల్లి వెంకన్న, రోశయ్య, సోమయ్య, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# కోదండరాం వాహనం తనిఖీ

*తిరుమలగిరి 22 ప్రభాతవార్త*

శాసనసభ ఎన్నికల సందర్భంగా మండల కేంద్రంలోని ఈదులపర్రె తండా సమీపంలో ఏర్పాటు చేసిన ఎస్ఎస్‌టి బృందం బుధవారం తెలంగాణ జన సమితి పార్టీ వ్యవస్థాపకులు కోదండరాం వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. జనగాం జిల్లా తిరుమలగిరి మండల కేంద్రం వైపు వెళ్తున్న వాహనాన్ని ఆపి పరిశీలించారు. ఈ తనిఖీలో ఎస్ఎస్‌టి టీం లీడర్ జాన్ మహ్మద్, వీరన్న, జమేదార్ రమేష్, తానిషా, సురేష్ తదితరులు ఉన్నారు.






# బహిరంగ సభను విజయవంతం చేయండి

*తిరుమలగిరి 22 ప్రభాతవార్త*



తుంగతుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మందుల సామేల్ గెలుపు కోసం ఈ నెల 24న తిరుమలగిరి మండల కేంద్రంలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నామని దానిని విజయవంతం చేయాలని కర్ణాటక ఎమ్మెల్సీ కాంగ్రెస్ పార్టీ తుంగతుర్తి నియోజకవర్గ ఎన్నికల అబ్జర్వర్ నారాయణస్వామి కోరారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తీసుకోచ్చిన ఆరు గ్యారంటీ పథకాలే కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తాయని అన్నారు. రాష్ట్రంలో 75 నుండి 80 సీట్లు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకొని ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని అన్నారు. తుంగతుర్తి ప్రాంతంలో సాండ్. ల్యాండ్ మాఫియా నడుస్తుందని దానిని పారదోలడానికి ప్రజలు కాంగ్రెస్ అభ్యర్థి మందుల సామేల్‌ను గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్, గుడిపాటి నర్సయ్య, చామల కిరణ్ కుమార్‌రెడ్డి, పాలకుర్తి రాజయ్య, దుంపట కృష్ణారెడ్డి, వై.నరేష్, తిరుమని యాదగిరి, కందుకూరి లక్ష్మయ్య, బత్తుల శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# యువకుడికి దేహశుద్ధి

*కొండమల్లేపల్లి 22 ప్రభాతవార్త*

మండల కేంద్రంలో రాత్రి వేళ ఆరుబయట నిలిపి ఉంచిన ద్విచక్ర వాహనాల నుంచి గుర్తు తెలియని వ్యక్తులు పెట్రోల్, వాహనాలను తీసు కెళ్తున్నారు. ఈ క్రమంలో గురువారం తెల్లవారుజామున స్థానిక పాతూరులో లింగం అనే యువకుడికి చెందిన ద్విచక్ర వాహనాన్ని ఎత్తుకెళ్లి పశువుల సంతలో ద్విచక్ర వాహనం నుంచి స్పేర్ పార్ట్స్ విప్పుతుండగా గమనించిన పలువురు ఆ యువకుడిని పట్టుకోని దేహశుద్ధి చేశారు. అనంతరం పోలీసు లకు అప్పగించారు. ఈ విషయమై ఎస్ఐ వీరబాబును అడగగా విషయం దృష్టికి వచ్చిందని సదరు యువకుడిని విచారిస్తున్నామని తెలిపారు.

# శ్రీ యోగానంద లక్ష్మినరసింహ స్వామి దేవాలయంలో పూజలు చేసిన జడ్పిటిసి

*జాజిరెడ్డిగూడెం 22 ప్రభాతవార్త*

తుంగతుర్తి బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గాదరి కిషోర్‌కుమార్‌ను గెలిపించాలని జడ్పిటిసి దావుల వీరప్రసాద్ యాదవ్ కోరారు. బుధవారం అర్వపల్లిలోని శ్రీ యోగానంద లక్ష్మినరసింహ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుంగతుర్తి అభివృద్ధి ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్‌తోనే సాధ్యమని అన్నారు. కారు గుర్తుకు ఓటేసి కిషోర్‌కుమార్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం అర్వపల్లిలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మెన్ చిల్లంచర్ల విద్యాసాగర్, సర్పంచ్ సునిత రామ లింగయ్య, ఎంపిటిసి కనుకు పద్మ శ్రీనివాస్, నాయకులు కడారి నరేష్, పులిచెర్ల ప్రభాకర్, దావుల గోపాల్, బైరబోయిన పెద్దులు, పులిచెర్ల కృష్ణమూర్తి, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల కోసమా.. దొరల కోసమా?

### కుటుంబ సభ్యులుగా భావించి సేవ చేశా

### అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే : కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి



**బీబీనగర్, నవంబర్ 22 ప్రభాతవార్త :** తెలంగాణ తెచ్చుకుంది ప్రజల కోసమా.. దొరల కోసమా అని భువనగిరి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి ప్రభుత్వాన్ని నిలదీశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని జైనపల్లి, గూడూరు, అన్నంపట్ల, ఎర్రబెట్టితండా, బట్టుగూడెం, బ్రాహ్మణపల్లి, లక్ష్మీదేవిగూడెం, చిన్నరావుపల్లి గ్రామాల్లో బుధవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదేళ్ల బిఆర్ఎస్ పాలనీలో ఇళ్లు ఇచ్చారా.. భూమి పంచారా.. ఎందుకు ఓటేయాలని ప్రశ్నించారు. కనీసం రేషన్ కార్డు ఇవ్వనోళ్లకు ఎందుకు ఓటు వేయాలో బిఆర్ఎస్ నేతలను అడగాలన్నారు. అధికార పాఈర్ట నాయకులు ఓటు వేయకపోతే సంక్షేమ పథకాలు అందయని ప్రజలను భయబ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. పెన్షన్లు ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వ హాయాంలోనే జరిగిందన్నారు. ప్రాజెక్టులు 24 గంటల విద్యుత్, రేషన్ బియ్యం, ఆరోగ్యశ్రీ పథకం, 108 సేవలు ఇలా అనేక సంక్షేమ పథకాలు తీసుకువచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమేనన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీ పథకాలు ప్రజలకు ఎంతో మేలు చేస్తాయన్నారు. ఎన్నికల తర్వాత బిఆర్ఎస్‌కు భవిష్యత్తు లేదన్నారు. రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనన్నారు. ఎమ్మెల్యేగా గత ఎన్నికల్లో ఓడిపోయినా భువనగిరి నియోజవకర్గ ప్రజలకు అందుబాటులోనే ఉంటూ వారి బాగోలుల్లో భాగస్వామ్యం అయ్యానన్నారు. తనను ఒక్క సారి ఆశీర్వదించాలని కోరారు. రాష్ట్రంలో ప్రభుత్వం మార్పుతోనే అభివృద్ధి సాద్యమౌతుందని మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు అన్నారు. అవినీతి పాలన అంతం చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం మారితేనే తెలంగాణ ప్రజల బతుకులు మారుతాయన్నారు. తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీ రుణం తీర్చుకోవాలన్నారు. ఉచిత విద్యుత్‌పై బిఆర్ఎస్ తప్పుడు ఆరోపణలు చేస్తుందని, ప్రజలు నమ్మవద్దన్నారు. ఈ సందర్భంగా పలు గ్రామాల్లో వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు కుంభం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ మాజీ చైర్మన్ కసిరెడ్డి నారాయణరెడ్డి, నాయకులు గడ్డం బాల్‌రెడ్డి, పోటోళ్ల శ్యామ్‌గౌడ్, సందిగారి బస్వయ్య, సుర్కంటి సత్తిరెడ్డి, బండారు ఆగమయ్య, చెరుకు అచ్చయ్య, కడెం రాజేష్‌బాబు, సుర్వి వేణు, గడ్డం బాలక్రిష్ణ, దండెం ప్రభాకర్, శ్రీనివాస్, వాసుదేవరెడ్డి, నిఖిల్‌రెడ్డి, మధు, నరేందర్‌రెడ్డి, రాజు, శ్రీనివాస్, సత్యనారాయణ, బసవయ్య, అమరేందర్‌రెడ్డి, సత్యవతి, మన్నె సంజీవరావు, సురకంటి జంగారెడ్డి తదితరలున్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరికలు బీబీనగర్ మండలం కొండమడుగు గ్రామానకిఇ చెందిన పలువురు యువకులు భువనగిరి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి సమక్షంలో బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆరుముళ్ల పాండు, మంద నర్సింహా, ఆరుముళ్ల భాస్కర్, పంజాల శివలు చేరారు. ఈ కార్యక్రమంలో సర్పంచు కడెం లతా రాజేష్ బాబు, మాజీ సర్పంచు సుర్వి వేణుగౌడ్, ఉప సర్పంచు రంగ





కృష్ణవేణి గోపాల్‌గౌడ్, పంజాల ఆంజనేయులుగౌడ్, బాషబోయిన రమేష్, బండమీది శ్రీరామ్, చంద్రగాని కొండల్, అరిగె వెంకటేశం, ఎండి.అఫ్రోజ్ అలీ, మంద ఉప్పలయ్య, బొబ్బిలి ఆంజనేయులు, మునిగళ్ల కృష్ణ, దేశం విజయ్, మహాంకాళి సాయి తదితరులున్నారు.

## సకల జనుల సంక్షేమానికి కెసిఆర్ భరోసా

### విస్తృత ప్రచారం చేస్తున్న బిఅర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి భాస్కర్‌రావు



**మిర్యాలగూడ, నవంబర్ 22 ప్రభాతవార్త :** తెలంగాణ స్వరాష్ట్రసాధకుడు సిఎం కెసిఅర్ నేతృత్వంలో సకల జనుల సంక్షేమానికి భరోసా ఇవ్వడం జరుగుతుందని మిర్యాలగూడ బిఅర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. బుధవారం పట్టణంలోని ప్రకాష్‌నగర్,నందిపాడ్, అహ్మద్‌పుర, ఇస్లాంపుర, శాంతినగర్, సీతారాంపురం తదితర ప్రాంతాల్లో బిఅర్ఎస్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రగతియాత్ర జరిగింది. అయా



ప్రాంతాల్లో గులాబీ శ్రేణులు,ప్రజలు స్వచ్చందంగా ఘన స్వాగతం పలికారు. పట్టణంలో చేపట్టిన ప్రచార వాహనానికి ముందుగా పెద్దఎత్తున ప్రజలు కదలివచ్చారు. పలు ప్రాంతాల్లోని ప్రజలు, అభిమానులు పూలదండలు వేసి,శాలువాలతో అభినందించారు. కోలాట బృందం మహిళలను అకట్టుకున్నారు. కళాకారుల బృందం తెలంగాణ ఉద్యమ పాటలు పాడుతూ ప్రజలను ఉత్తేజితులను చేశారు.ఈ సందర్భంగా భాస్కర్‌రావు మాట్లాడుతూ గత పదేళ్లుగా ఈ ప్రాంతంలో జరిగిన అభివృద్ధి గురించి ఒక్కసారి పరిశీలించుకొని తనను మరోసారి అశీర్వాదించి భారీ మెజార్టీతో గెలిపించడానికి కారు గుర్తుకు ఓటేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, బిఅర్ఎస్ రాష్ట్ర నాయకులు అలుగుబెల్లి అమరేందర్‌రెడ్డి, వైస్‌చైర్మన్ కుర్రా కోటేశ్వర్‌రావు(విష్ణు), బిఅర్ఎస్ శ్రేణులు మగ్దూంపాషా, శ్రీనివాస్‌గౌడ్, మదార్‌బాబా, కౌన్సిలర్లు కమిలిభీమ్లానాయక్, కర్నె ఇందిరగోవింద్‌రెడ్డి, అబ్దుల్ సలీం, ఎండి సాదెఖఖాదర్ టిఅర్ఎస్‌కెవి పట్టణ అధ్యక్షుడు ఐల వెంకన్న, వార్డు అధ్యక్షులు తేలుకుంట్ల శేఖర్, పాలారపు సత్యనారాయణ, గంగుల బిక్షంయాదవ్, జానీపాష, కొంక కోటయ్య, కర్నాటి వినోద్, ఖాజా, చంటి, కోలా నాగరాజు, మొండికత్తి లింగయ్య, అంజ, ఐల శ్రీను పాల్గొన్నారు.

## మునుగోడు ప్రజలను మరోసారి మోసం చేసేందుకు తిరిగి కాంగ్రెస్‌లో చేరిన కోమటిరెడ్డి

### బిజెపి అభ్యర్థి చలమల కృష్ణారెడ్డి



**మర్రిగూడ, నవంబర్ 22 ప్రభాతవార్త :** మునుగోడు నియోజకవర్గ ప్రజలను మరోసారి మోసం చేసేందుకు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరారని ఆయనను నమ్మి ప్రజలు ఓట్లు వేస్తే ఇక్కడి ప్రాంతమంతా అభివృద్ధికి ఆమడ దూరంలోనే ఉంటుందని మునుగోడు నియోజకవర్గ బిజెపి అభ్యర్థి చలమల కృష్ణారెడ్డి అన్నారు. బుధవారం మర్రిగూడ మండలంలోని భట్లపల్లి, తూర్పు తండా, కొ ండూరు, వెంకేపల్లి, వెంకేపల్లి తండా, చర్లగూడ, ఎరుగండ్లపల్లి, తిరుగండ్లపల్లి, అజిలాపురం, నర్సింహాపురం గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. గ్రామాలలో మహిళలు, ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు చలమల కృష్ణారెడ్డికి నీరాజనాలు పలికారు. చాప కింద నీరులా ఊపందుకుంటున్న చలమల ప్రచారంతో ఇతర పార్టీల నాయకులకు దడ పుట్టించేలా ప్రచార సభలో పాల్గొన్న ప్రజానీకం కనిపించింది. ఆయన వెంట భువనగిరి మాజీ ఎంపి బూర నర్సయ్యగౌడ్, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగిడి మనోహర్‌రెడ్డి కూడా రాత్రి పొద్దు పోయేంత వరకు ప్రచార సభలో పాల్గొని చలమలకు మద్దతుగా నిలిచారు. ఈ సందర్భంగా చలమల కృష్ణారెడ్డి పలు గ్రామాల్లో మాట్లాడుతూ స్థానికంగా మునుగోడు నియోజకవర్గ ప్రాంత వాసినైన తనను గెలిపించాలని ప్రజలను కోరారు. ప్రాంతీయేతర అభ్యర్థి అయిన నకిరేకల్ వాసిని గెలిపించినట్లయితే రాజగోపాల్‌రెడ్డిని గెలిపించినట్లయితే ఈ నెల 30వ తేదీ తరువాత మునుగోడు నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండడని ఆయన అన్నారు. మునుగోడు ఉప ఎన్నికల్లో పాల్వాయి స్రవంతికి టికెట్ ఇస్తామని పార్టీ అధిష్టానం నిర్ణయం మేరకు ఓపిక పట్టానని తెలిపారు. అదే విధంగా పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేయడానికి



కేంద్ర ప్రభుత్వం సత్వర చర్యలు చేపడుతుందని ఆయన తెలిపారు. మునుగోడు నియోజవర్గ అభివృద్ధి ఆశయసాధన తనపై ఉందని నమ్మకంతో బిజెపి నుండి పోటీ చేయాలని రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్‌రెడ్డి, భువనగిరి మాజీ ఎంపి బూర నర్సయ్యగౌడ్ అధిష్టానానికి తెలియపర్చి పోటీ చేసేందుకు బిజెపి పార్టీ తరపున ప్రచారాన్ని కొనసాగిస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గ ప్రజలు తనను ఆశీర వ్వదించి మునుగోడు నియోజకవర్గ గడ్డపై బిజెపి జెండాను ఎగురవేసేందుకు సహకరించాలని ఆయన కోరారు. ఆయా గ్రామాలలో ఇతర పార్టీల నుండి బిజెపిలో చేరిన వారికి కాషాయ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఎరుగండ్లపల్లి గ్రామంలో గజమాలతో ఆయనను సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు యాసా అమరేందర్‌రెడ్డి, గోపాల్, రాజేందర్‌నాయక్, పంగ యాదయ్య, శోభన్‌బాబు, శ్రీనివాస్, దామోదర్, శిరీష తదితరులు పాల్గొన్నారు.



ఆయా గ్రామాల నుండి ఎమ్మార్పీఎస్, జనసేన నాయకులు మద్దతు తెలిపారు.

## అబ్బబ్బ కల్వకుంట్ల చంద్రశేఖరా

### – సిడిని ఆవిష్కరించిన కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి



**మునుగోడు నవంబర్ 22 ప్రభాతవార్త :** రాష్ట్రం సిద్ధించి అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ప్రజలకు జూటా మాటలు చెప్పిన కెసిఆర్ పాలనపై పాటరూపంలో ప్రజల ముందుకు తీసుకువచ్చారు.రచయిత,గాయకుడు తిప్పర్తి రాములు దళితుడిని ముఖ్యమంత్రి చేస్తానని,దళితులకు మూడు ఎకరాలు ఇస్తానని,ఇంటికొక ఉద్యోగం ఇస్తానని రెండుసార్లు అధికారంలోకి వచ్చిన కెసిఆర్‌వి జూటా మాటలని, ఈసారికూడా కెసిఆర్ జూటా మాటలు విని రాష్ట్ర ప్రజలు మోసపోవద్దని ఈపాట సారాంశం. తిప్పర్తి రాములు రచించగా రాములుతోపాటు జగన్‌లు కలిసి ఈపాటను ఆలపించారు.మునుగోడులోని కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి క్యాంప్ కారా ్యలయంలో రాజగోపాల్‌రెడ్డి చేతుల మీదుగా ఈపాటల సిడిని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తిప్పర్తి రాములు,జనంపాట జగన్,గంట నరేష్,బరిగెల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలు సజావుగా నిర్వహించాలి

**కేంద్ర సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ నితీష్ కుమార్ వ్యాస్**

ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ



అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించేలా అధికారులు చర్యలు చేపట్టాలని కేంద్ర సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ నితీష్‌కుమార్ వ్యాస్ అన్నారు. బుధవారం ఢిల్లీ నుండి అన్ని జిల్లాల ఎన్నికల అధికారులతో శాసనసభ ఎన్నికల ఏర్పాట్లపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ మాట్లాడుతూ ప్రస్తుతం జరుగుతున్న శాసనసభ నియోజకవర్గ ఎన్నికల ప్రక్రియను ప్రశాంతంగా నిర్వహించేలా అధికారులు పూర్తి స్థాయిలో చర్యలు చేపట్టడంతో పాటు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని తెలిపారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ అర్.వి కర్ణన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఆరు నియోజకవర్గాలకు ఈనెల 30వ తేదీన జరగనున్న పోలింగ్ కొరకు పూర్తిస్థాయి ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లాలో ఎన్నికల సిబ్బందికి శిక్షణా కార్యక్రమాలు,పోలింగ్ స్టేషన్ లాల్లో ఏర్పాటు,సెక్టార్,రూట్ లు,ఎపిక్ కార్డుల పంపిణీ,హోం ఓటింగ్,ఎన్నికల పోలింగ్ సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్,జిల్లాలో చేపట్టిన చర్యలు వివరించారు.ఈ సమీక్షలో ఎక్సైజ్ సూపరింటెండెంట్ సంతోష్,ఎన్నికల విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి చేసినవారికి అండగా ఉందాం

త్రిపురారం,22,నవంబర్,ప్రభాతవార్త:



పల్లెల సమాగ్రాభివృద్దే ధ్యేయంగా పని చేస్తున్న బిఆర్ఎస్‌కు అండగా ఉండి మరోసారి ఆశీర్వదిద్దామని ఏఎంసి డైరెక్టర్ తిక్కనబోయిన నాగరాజు యాదవ్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం మండలంలోని కంపాలపల్లిలో సర్పంచ్ చిమట మట్టయ్యతో కలిపి పార్టీ శ్రేణులు గ్రామంలో భారీ ర్యాలీగా తరలి వెళ్లి పార్టీ ఎన్నికల ప్రణాళికను వివరిస్తూ ఓట్లను అభ్యర్థించారు. ఈ ర్యాలీతో గ్రామంలో పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్తేజం నెలకొంది.ఈ కార్యక్రమంలో అనంతరెడ్డి ఎలక్షన్ రావు, శ్రీనివాస్‌రెడ్డి మొగులయ్య, అంజయ్య, మంజుల,కళమ్మ, మాధవి, కనకమ్మ, బలరాములు, అంజమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో ఎన్నికలను నిర్వహించాలి

**కేంద్ర ఎన్నికల సంఘం స్పెషల్ పోలీసు అబ్జర్వర్ దీపక్ మిశ్రా**






ఫోటో..02,03 ఎన్ఎల్‌జి జెపిజి:

ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ

శాసనసభ సాధారణ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా ఎన్నికలలో పని చేస్తున్న వివిధ శాఖలు,వివిధ టీమ్‌లు సమన్వయంతో, నిష్పక్షపాతంగా తమ విధులు నిర్వహించాలని కేంద్ర ఎన్నికల సంఘం స్పెషల్ పోలీసు అబ్జర్వర్ దీపక్ మిశ్రా సూచించారు. కేంద్ర ఎన్నికల స్పెషల్ అబ్జర్వర్ దీపక్ మిశ్రా బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పోలీసు అబ్జర్వర్‌లు విజయ్‌సింగ్ మీనా,వినీత్ ఖన్నా, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అర్.వి.కర్ణన్, ఎస్.పి.అపూర్వరావుతో కలిసి ఎన్నికల నోడల్ అధికారులు,పోలీస్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకునేలా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు పారదర్శకంగా జరిగేలా అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. పోలింగ్‌రోజు పోలింగ్‌స్టేషన్‌ల వద్ద పోలీస్‌శాఖ శాంతి భద్రతలు భంగం కలగకుండా ప్రశాంతంగా నిర్వహించడానికి భద్రత ఏర్పాట్లు చేయాలని సూచించారు.పోలింగ్ ముందు 72 గంటలు అతి ముఖ్యమైన సమయమని, పోలీస్, ఇతర దాఖలు అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించాలని, కేంద్ర సాయుధ బలగాల ను పూర్తి స్థాయిలో ఎన్నికలు విధులు కేటాయించాలని అన్నారు. శాంతి యూత వాతావరణం భంగం కలిగించేలా ప్రవర్తించేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎన్నికల సందర్భంగా అదనపు బలగాలను రిజర్వులో ఉంచుకోవాలని,ఎక్కడైనా సమస్య ఉత్పన్నమైనప్పుడు అత్యవసర సమయంలో వినియోగించుకోనేలా పోలీస్ సిబ్బంది ఉండాలని సూచించారు. అన్ని పోలింగ్ బూతులు మ్యాపింగ్ చేయాలని, పోలింగ్ రోజున ఎక్కువ మంది ఒకే చోట గుమి కూడకుండా 144 సెక్షన్ విధించాలని, పోలింగ్ కేంద్రంలోకి ఎవరెవరిని అనుమతిస్తారో ప్రతి పోలింగ్ అధికారి ముందే తెలుసుకొని ఉండేలా అవగాహన కల్పించాలని , పోలింగ్ కేంద్రాలకు వచ్చే ప్రతి ఒక్కరిని తనిఖీ చేసి పంపించాలని, డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుండి కౌంటింగ్ సెంటర్ వరకు ఇ వి ఎం ల ను తీసుకెళ్ళే వాహనాలకు కెమెరాలను వెనుక వైపు అమర్చాలని, మధ్యలో ఎక్కడ కూడా వాహనాలను ఆపకుండా తీసుకెళ్ళే ఏర్పాట్లు చేయాలన్నారు.

**జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ అర్.వి.కర్ణన్ మాట్లాడుతూ...**

జిల్లాలో ఎన్నికల ఏర్పాట్లపై చేపట్టిన చర్యలను పవర్ పాయింట్ ప్రైజేంటేషన్ ద్వారా వివరించారు. ఎన్నికల నిర్వహణలో నల్గొండ, మిర్యాలగూడ, దేవరకొండ, మునుగొడ్, నకిరేకల్, నాగార్జున సాగర్ నియోజక వర్గాలలో చేపట్టిన రూట్లు, పోలింగ్ కేంద్రాలలో ఏర్పాట్లు, ఓటర్ల సంఖ్య, స్వీప్ ప్రచార కార్యక్రమాలు, ఎపిక్ కార్డుల పంపిణీ, ఓటరు స్లిప్పుల పంపిణీ, దివ్యాంగులు, 80 వయస్సు పైబడిన వారికి హోమ్ ఓటింగ్ కోసం చేపట్టిన ఏర్పాట్లు, అత్యవసర విభాగాల సిబ్బందికి 12-ఆ పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ వివరాలు,ఇప్పటి వరకు సీజ్ నగదు,మద్యం,బంగారం,వెండి,ఇతర వస్తువుల వివరాలు, డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్లలో ఏర్పాట్లు, తిప్పర్తి మండలం అనిశెట్టి ధుప్పలపల్లి రాష్ట్ర గిడ్డంగుల సంస్థ గోదాం లో కౌంటింగ్ కేంద్రం ఏర్పాట్లపై, ఇవిఎం యంత్రాల ర్యాండమైజేషన్, పోలింగ్ సిబ్బంది వివరాలను, ఎన్నికల నిబంధనలను పాటించేలా ఫ్లయింగ్ స్క్వాడ్, వీడియో సర్వైలెన్స్, వీడియో వీవింగ్ టీములు నిర్వహిస్తున్న పనులను వివరించారు.

**జిల్లా ఎస్.పి.అపూర్వరావు మాట్లాడుతూ**

ఎన్నికల ఏర్పాట్లలో తీసుకున్న బందోబస్తు చర్యలను, చెక్ పోస్టుల పనితీరును, సెక్యూరిటీ తదితర ఏర్పాట్లను వివరించారు. ఎన్నికల కోడ్ అమలు నుండి ఇప్పటి వరకు చేపట్టిన చర్యలను ఈ నెల 30 వ తేదిన జరుగబోయే ఎన్నికలకు సంబంధించి పోలీస్ శాఖ పరంగా తీసుకున్నా చర్యలను స్పెషల్ ఆబ్జర్వర్ కు వివరించారు. అందులో భాగంగా ఎన్నికల కోడ్ నుండి ఇప్పటి వరకు సీజ్ చేసిన నగదు, ఇతర వస్తువులు, సీజ్ చేసిన లిక్కర్ కేసుల వివరాలు, ఓఅఅ వాయిలెన్స్ కేసుల వివరాలు, సర్వ్ చేసిన ఔఃచిబ వివరాలు, బైండోవర్ కేసులు వివరాలు తెలియజేశారు. ఎన్నికల సందర్భంగా డిపాజిట్ చేసిన ఆర్మ్స్ వివరాలు, గత అసెంబ్లీ ఎన్నికల లో నమోదు అయిన కేసుల వివరాలు తెలియజేశారు. జిల్లా లో ఉన్న నార్మల్, క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు, ఏర్పాటు చేసిన రూట్స్ ను, ఆర్మ్డ్ రూట్ మొబైల్స్ వివరాలు తెలియజేశారు. సరి హద్దుల్లో ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ లు ఎన్నికలు పూర్తి అయ్యేవరకు కొనసాగుతాయని అన్నారు. ఎన్నికల రోజు పోలీస్ స్టేషన్‌ల పరిదిలో ఏ ఇన్సిడెంట్ జరిగిన తక్షణ చర్యలు చేపట్టేవిధంగా ఖీఖీగి టీమ్‌లు, సి.ఐ ల అధ్వర్యంలో స్ట్రైకింగ్ ఫోర్స్ లు, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ లు విధులలో ఉంటాయని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వారిగా నియమించిన సిబ్బంది వివరాలు తెలియజేశారు. స్ట్రాంగ్ రూం లలో పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టినట్లు తెలియజేశారు.

## గ్రామీణ కృషి అనుభవంపై అగ్రికల్చర్ విద్యార్థుల అవగాహన


పెన్‌పహాడ్, నవంబర్ 22, ప్రభాతవార్త:

గ్రామీణ కృషి అనుభవంపై మండల పరిధిలోని దూపహాడ్ గ్రామంలోని రైతు వేదికలో ఈ నెల 15 నుండి 20 వరకు నిర్వహించే జెన్ జాతీయ గౌరవ్ దివాస్‌లో బాగంగా మల్లారెడ్డి విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్‌సైన్స్ అగ్రికల్చర్ విద్యార్థులు గ్రామంలోని బౌగోళిక విషయాలు, వ్యవసాయానికి సంబంధించిన అవగాహనను రైతులకు అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బిట్టు నాగేశ్వరరావు, కెవికె శాస్త్రవేత్తలు నరేష్, పంచాయితీ కార్యదర్శి విజయ్, రైతులు లక్ష్మీ నర్సయ్య, సైదయ్య, నారాయణ బిట్టు బాస్కర్‌రావు, అగ్రికల్చర్ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# పోలింగ్ కేంద్రాలకు వెళ్లే ముందు వివి ప్యాడ్లను చెక్ చేసుకోవాలి

ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ



అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా పోలింగ్ కేంద్రాలకు వెళ్లే ముందు ఈవీఎంలు, వివి ప్యాట్లు, ఇతర ఎన్నికల సామాగ్రిని అధికారులు చెక్ చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ సూచించారు. బుధవారం కలెక్టరేట్‌లోని ఉదయాదిత్య భవన్‌లో సెక్టార్ ఆఫీసర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలోని ఆరు నియోజకవర్గాల కేంద్రాలలోని డిస్ట్రిబ్యూషన్ సెంటర్లలో ఎన్నికల విధులు కేటాయించిన అధికారులు, సిబ్బంది వచ్చారా లేదా అని సెక్టార్ అధికారులు హాజరు తీసుకోవాలన్నారు. అనంతరం సంబంధిత సిబ్బందిచే కంట్రోల్ యూనిట్, పోటీలో ఉన్న అభ్యర్థుల సంఖ్య ఆధారంగా బ్యాలెట్ యూనిట్లు, వివి ప్యాట్ కేటాయించిన పోలింగ్ స్టేషన్ కి సంబంధించినదా కాదా అని నిర్ధారించుకోవాలన్నారు. వాటి యూనిక్ ఐడి నెంబర్లను చెక్ చేసుకోవాలన్నారు. ఇంజనీర్ల సూచన మేరకు కమిషనింగ్ సరిగా ఉందా లేదా నిర్ధారించుకోవాలన్నారు. కమిషనింగ్ సమయంలో రిటర్నింగ్ అధికారి వేసిన సీల్ లను పరిశీలించుకోవాలని తెలిపారు. బ్యాలెట్ యూనిట్లలో తంబు వీల్ నెంబర్, బ్యాలెట్ పేపరు సక్రమంగా ఉందా లేదో సరి చేసుకోవాలన్నారు. కేవలం కంట్రోల్ యూనిట్ ను స్విచ్ ఆన్ చేసి యూనిక్ ఐడి నెంబర్, అభ్యర్థుల సంఖ్య, కంట్రోల్ యూనిట్ బ్యాటరీ పర్సంటేజీ చెక్ చేసి మల్లా స్విచ్ ఆఫ్ చేసి మరల క్యారింగ్ కేసులో పెట్టాలన్నారు. వివి ప్యాట్ పేపర్ రోల్ లాక్ (ట్రాన్స్‌పోర్ట్ మోడ్) లో ఉండేలా నిర్ధారించుకోవాలని తెలిపారు. పేపర్ సీల్స్, స్పెషల్ ట్యాగ్స్, పింక్ పేపర్ సీల్స్, అడ్రస్ ట్యాగ్స్ తగినన్ని ఇచ్చారా లేదా అని సెక్టార్ అధికారి అడిగి తెలుసుకోవాలన్నారు. ఇండేలిబుల్ ఇంక్ బాటిల్ ఉన్నదా లేదా అని చూసుకోవాలన్నారు. రబ్బర్ స్టాంప్స్, స్టాట్యూటరీ ఫామ్స్, మెటల్ సీల్, లక్క, క్యాండిల్స్, మొదలగు అన్ని వస్తువులను చెక్ చేసుకోవాలని ఆయన సూచించారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుండి మీకు కేటాయించిన రూట్ల వారిగా ఎలక్షన్ మెటీరియల్ తీసుకొని వెళ్లాలన్నారు. ఎన్నికల సిబ్బంది కోసం ఏర్పాటుచేసిన వాహనంలోనే పోలీసు బందోబస్తుతో పోలింగ్ స్టేషన్ కు చేరుకోవాలని అన్నారు. ఎట్టి పరిస్థితులను సొంత వాహనాలను ఉపయోగించరాదన్నారు. సెక్టార్ ఆఫీసర్ వద్ద విధిగా ప్రిసైడింగ్ ఆఫీసర్ల సెల్ నెంబర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు. పోలింగ్ ముందు రోజు పోలింగ్ కేంద్రంలోని రాత్రి బస చేయాలన్నారు. ఎట్టి పరిస్థితులను ఎవ్వరికీ ఎలాంటి అనుమతులు గానీ, పరిమిషన్లు గానీ ఇవ్వడం చేయరాదన్నారు. ఏదైనా అనుకోని సంఘటన జరిగినచో పూర్తి బాధ్యత సెక్టార్ ఆఫీసర్ లదే అని ఆయన హెచ్చరించారు. సెక్టార్ అధికారులు, పీవోలు, ఎన్నికల సిబ్బంది ఎక్కడ పొరపాట్లు చేయరాదని ఆయన తెలిపారు. ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే సంబంధిత రిటర్నింగ్ అధికారి దృష్టికి తీసుకురావాలని తెలిపారు. అంతకు ముందు రిటర్నింగ్ అధికారుల కార్యాలయాలలో ఏర్పాటుచేసే కంట్రోల్ రూమ్ ద్వారా వెబ్ కాస్టింగ్ ను మానిటరింగ్ చేయడానికి టీములకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వెబ్ కాస్టింగ్ను మానిటరింగ్ చేయడానికి 141 మంది సిబ్బందిని వినియోగిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రిటర్నింగ్ అధికారులు హేమంత్ కేశవ్ పాటిల్, చెన్నయ్య, వ్యవసాయ శాఖ జెడి శ్రవణ్ కుమార్, ఎన్ఐసి అధికారి గణపతి రావు పాల్గొన్నారు.

# ప్రతి పౌరుడు బాధ్యతగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

**-మండల కేంద్రంలో విద్యార్థులచే అవగాహన ర్యాలీ**
**- స్వీప్ నోడల్ ఆఫీసర్ ప్రేమలత**

ఏటూర్‌నాగారం, నవంబర్ 21, ప్రభాతవార్త:




ఈనెల 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు స్వీప్ నోడల్ ఆఫీసర్ ఇపి ప్రేమలత ఆధ్వర్యంలో ఏటూర్‌నాగారం మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు, ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లతో స్వీప్ ప్రత్యేక ఓటర్ల చైతన్య ర్యాలీని మంగళవారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన ర్యాలీలో ఓటు అనేది ఓ గుర్తింపు అని దాన్ని నమ్ముకోవాలి తప్ప అమ్ముకోకూడదని విద్యార్థులు నినాదాలు చేస్తూ వై జంక్షన్ కూడలి వరకు కళాకారులచే ఓటు హక్కు వినియోగంపై చైతన్య గీతాలు ఆలపిస్తూ ఈ ర్యాలీలో విద్యార్థులు మానవహారంగా నిర్వహించారు. అనంతరం డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ జె. చిన్నా అధ్యక్షతన కళాశాల సమావేశ మందిరంలో నూతనంగా ఓటరుగా నమోదైనటువంటి విద్యార్థినీ, విద్యార్థులతో అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఎలాంటి ప్రలోబాలకు లోనవమని, నీతి, నిజాయితీలతో మా విద్యార్థుల బవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకొని మేము, మా కుటుంబ సభ్యులు, మా చుట్టు పక్కల వారిని కూడా చైతన్యవంతుల్ని చేస్తామని తెలియజేశారు.




ప్రిన్సిపల్ చిన్నా మాట్లాడుతూ ఓటింగ్ సందర్భంగా నిస్పక్షపాతంగా వ్యవహరించాలని కుల, మత, బంధు ప్రీతి లేకుండా నిజాయితీతో వ్యహరించాలని సూచించారు. అలాగే ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఘన్ సింగ్ మాట్లాడుతూ కొత్తగా ఓటు హక్కును వినియోగించుకోబోతున్న యువత అందరూ కూడా ఒ డబ్బుకు అమ్ముడు పోకుండా నిజాయితీతో వినియోగించుకోవాలని సూచించారు. అనంతరం జిల్లా ఎన్నికల ఐకాన్ నియమితులు వివేక్ మాట్లాడుతూ యువత లక్ష్యాన్ని నిర్దేశించుకునేప్పుడు ఎట్టి పరిస్థితులలో వెనుకడుగు వేయవద్దని, అనుకున్నది సాధించే వరకు పట్టుదలతో శ్రమించాలని సూచించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన స్వీప్ నోడల్ అధికారిణి ఇపి ప్రేమలత మాట్లాడుతూ ఎన్నికలు అనేవి కుల మతాలకు అతీయుతంగా జరుపుకునే ప్రజా స్వామ్య పండుగ అని నూతనంగా ఓటు నమోదైన యువతీ, యువకులు తమ ఓటు హక్కును ఎటువంటి ప్రలోబాలకు లోనవకుండా నిజాయితీగా వినియోగించుకోవాలని సూచించారు. సరైన నాయకుడిని ఎన్నుకొని సమాజాభివృద్ధికి ప్రశ్నించే గొంతుకగా మారాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం ( పొటెక్షన్ ఆఫీసర్ హరికృష్ణ, సఖి, లీగల్ ఆఫీసర్ కర్నె ప్రణయ్ ప్రసాద్, చైల్డ్ హెల్ప్ లైన్ సూపర్‌వైజర్ సుదర్శన్, కేసు వర్కర్ చంటి, డిగ్రీ కళాశాల అధ్యాపకులు, ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# వృద్ధులు,దివ్యాంగులకు ఇంటి నుండే ఓటు

పెద్దవంగర,నవంబర్21,ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా దివ్యాంగులకు, వృద్ధులకు ఫారం 12డి ద్వారా ఇంటి వద్ద నుండే ఓటు వేసే కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఎంపిడివో వేణుగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని కొరిపల్లి, మోత్యతండా, ఆర్సీ తండా, పోచారం గ్రామాలలో రహస్య ఓటింగ్ పద్ధతిలో ఓటు వేయించారు. ఈ ప్రక్రియ మొత్తాన్ని పోలీసు భద్రత నడుమ వీడియోగ్రఫి జరిపించిన అనంతరం బ్యాలెట్ బాక్సులను పాలకుర్తి రిటర్నింగ్ అధికారి ఎదుట జమచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ వెంకటరమణ, పంచాయతీ కార్యదర్శులు సురేందర్, రజిత, మణికుమార్, రమాదేవి, పోలీస్ సిబ్బంది, బిఎల్‌వోలు పాల్గొన్నారు.

# సమిష్టి కృషితో భారీ మెజార్టీ తేవాలి

పెద్దవంగర,నవంబర్21,ప్రభాతవార్త



నాయకులు, కార్యకర్తలు సమిష్టి కృషితో పాలకుర్తి నియోజకవర్గంలో బిఆర్‌ఎస్ పార్టీకి భారీ మెజార్టీ తేవాలని ఆరోగ్యశ్రీట్రస్ట్ చైర్మన్ డాక్టర్ ఎన్.సుధాకర్‌రావు అన్నారు. మంగళవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని గంట్లకుంట, కాన్వాయిగూడెం గ్రామాల కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాలకుర్తిలో సిఎం కేసిఆర్ సహకారంతో ఎర్రబెల్లి దయాకర్‌రావు ఎన్నో అభివృద్ధి పనులు చేశారన్నారు. ఆరోగ్యశ్రీ విషయంలో గుండె, లివర్ ఎంత పెద్ద సమస్య వచ్చినా కూడా ఆరోగ్యశ్రీ ఆసుపత్రికి వెళ్లి వాట్సప్ ద్వారా సమాచారం అందించినా ఒక గంటలో వైద్యం చేయించే బాధ్యత నాది అని ఆయన భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో సోమేశ్వర్‌రావు, మండలపార్టీ అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, జెడ్పిటిసి సుధీర్‌రెడ్డి, జ్ఞానేశ్వరచారి, ఆరుట్ల వెంకటరెడ్డి, సర్పంచ్ శోభాప్రసాద్‌రావు, ఎంపిటిసి సబితవెంకన్న, ముజిబుద్దిన్, చిరంజీవి, కృష్ణ, సంజయ్, సోమన్ననాయక్ తదితరులు పాల్గొన్నారు

# జోహర్ స్కూల్‌లో వైజ్ఞానిక ప్రదర్శన

వెంకటాపూర్, నవంబర్ 21, ప్రభాతవార్త :



వెంకటాపూర్ మండల కేంద్రంలోని బీసీ కాలనీలో ఉన్న జోహర్ స్కూల్‌లో మంగళవారం విద్యార్థులచే వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఆహారం, ఆరోగ్యం, రోడ్డు భద్రత, కాలుష్య నివారణ, పర్యావరణ పరిరక్షణ తదితర అంశాలపై అవగాహన, నివారణ విషయాలపై చార్టుల రూపంలో ప్రయోగ రూపంలో తిలకించి ఉత్తమమైన మొదటి బహుమతి వెంకటాపూర్ మాడ్రన్ విలేజి, రెండవ బహుమతి అక్వాటిక్ ప్లాంటేషన్, మూడవ బహుమతి ట్రాఫిక్ నియంత్రణ ప్రదర్శనలను నిర్వహించడం జరిగింది. ఈ వైజ్ఞానిక ప్రదర్శనలో న్యాయ నిర్ణేతలుగా మెరుకూరి ఐలయ్య, రామిడి క్రిషా ్ణరెడ్డి, జంగిలి రవి, గంద్రకోట కుమార స్వామి, రాయనబోయిన వినోద్ కుమార్‌లు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అబ్దుల్ జహీద్ రేష్మ, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు లలిత, శ్వేత, కవిత, రజిత, అర్షియ, దివ్య, మధూకర్, సుధాకర్, క్రాంతి కుమార్ విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి ఖోఖోలో రాజేశ్వరి ప్రతిభ

కేసముద్రం, నవంబర్ 21, ప్రభాతవార్త



రాష్ట్రస్థాయి ఖోఖో పోటీల్లో పాల్గొన్న కేసముద్రం విలేజి ఉన్నతపాఠశాల విద్యార్థిని జి రాజేశ్వరి తన ప్రతిభను ప్రదర్శించి ద్వితీయ స్థానంలో నిలిచినట్లు ఆ పాఠశాల హెచ్‌ఎం జగన్మోహన్‌రెడ్డి తెలిపారు. అండర్ 14 విభాగంలో ఖోఖో పోటీల్లో జిల్లాస్థాయిలో ప్రతిభ ప్రదర్శించి రాష్ట్రస్థాయికి ఎంపికైన రాజేశ్వరి ఈనెల 15 నుండి మూడు రోజుల పాటు మెదక్ జిల్లా తూప్రాన్‌లో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొందని, ఉమ్మడి వరంగల్ జిల్లా నుండి రాజేశ్వరి ద్వితీయస్థానం సాధించిందని తెలిపారు. ఈ సందర్భంగా హెచ్‌ఎంతో పాటు ఉపాధ్యాయసిబ్బంది పాఠశాల పిఇటి రామన్నను, రాజేశ్వరిని అభినందించారు.

# మృతి చెందిన తిరుపతికి విప్లవ జోహార్లు

భూపాలపల్లి, నవంబర్21, ప్రభాతవార్త



ప్రమాదంలో అమరుడైన తోకల తిరుపతికి విప్లవ జోహార్లు అర్పిస్తున్నట్లు తెలంగాణ గోదావరిలోయ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరి చంద్రగిరి శంకర్ వెల్లడించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ మంచిర్యాల జిల్లా నాయకుడు తోకల తిరుపతి ప్రమాదంలో అమరుడయినందున ఆయన కుటుంబానికి విప్లవ జోహార్లు ప్రకటిస్తున్నట్లు తెలిపారు. ఆయన మరణం పార్టీకి తీరని లోటని, మంచిర్యాల జిల్లాలో విప్లవోద్యమంలో పనిచేసిన తిరుపతి కార్మికులను సంఘటితం చేస్తూ ఉద్యమాలలో భాగస్వాములను చేసారని గుర్తు చేశారు. ఆయన ఆశయ సాధనకు, నూతన ప్రజాస్వామిక విప్లవంను ముందుకు తీసుకుపోవటానికి కట్టుబడి ఉంటామని ప్రకటించారు.

# బీరన్న గుడి నిర్మాణానికి విరాళం

భూపాలపల్లి (మొగుళ్ళపల్లి), నవంబర్ 21, ప్రభాతవార్త



మండల కేంద్రంలో బీరన్న గుడి నిర్మాణానికి గ్రామానికి చెందిన ఎర్రబెల్లి జనార్ధన్ రావు స్మారకార్థం వారి సతీమణి ఎర్రబెల్లి భారతీ, సోదరులు మాజీ ఎంపిటిసి ఎర్రబెల్లి వనిత పున్నం చందర్ రావు,ఎర్రబెల్లి కోటేశ్వరావుల కుటుంభ సభ్యులు రూ.లక్ష నూట పదహారు వేల రూపాయల విరాళాన్ని ఆలయ నిర్మాణ కమిటికి మంగళవారం అందజేశారు.కార్యక్రమంలో గోల్ల,కురుమ సంఘం నాయకులు ఆకుల వీరన్న,యాదండ్ల యొండయ్య,భాషిక కుమార స్వామి,బోయిని రవి,బోయిని తిరుపతి,బండారి మల్లేషం,కోడారి శ్రీనివాస్.ఉడుత కుమార స్వామి,తదితరులు పాల్గోన్నారు.

# విద్యార్థులకు గవర్నర్ కార్యాలయం నుండి లేఖ

కేసముద్రం రూరల్, నవంబర్ 21, ప్రభాతవార్త



మండలంలోని నర్సింహులగూడెం ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాద్యాయుడు కొడిపాక రమేష్ ఇటీ వల విద్యార్థులతో పరి సరాల విజ్ఞానశాస్త్ర బోధనలో భాగంగా భావ ప్రసార నైపు ణ్యాల పెంపుకోసం దీపావళి పర్వదినం సందర్భంగా 3, 5 తరగతుల విద్యార్థులతో రాష్ట్రపతికి, గవర్నర్‌కు దీపావళి శుభాకాంక్షలు తెలుపుతూ పోస్టుకార్డులు పంపించారు. ఇందుకు గాను రాష్ట్ర గవర్నర్ తిరిగి విద్యార్థులందరికి శుభాకాంక్షలు తెలుపుతూ భవిష్యత్తులో ఉన్నతంగా ఎదగాలని గవర్నర్ సంతకంతో కూడిన లెటర్‌ను పాఠశాలకు పంపించారు. దీంతో పాఠశాల ప్రధానోపాద్యాయుడు రమేష్, సహా ఉపాద్యాయుడు ప్రభాకర్‌లు గవర్నర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# బిఆర్ఎస్ ప్రభుత్వంతోనే తెలంగాణ అభివృద్ధి

**- భూములకు,సాగునీటికి శిస్తు వసూలు చేసిన ఘనత కాంగ్రెస్‌దే**
**- 24 గంటల కరెంటు,సాగు,తాగునీరు అందజేసిన రైతు బాంధవుడు కెసిఆర్**
**-జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :





బిఆర్ఎస్ ప్రభుత్వం తోనే తెలంగాణ అభివృద్ధి చెందుతుందని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పేర్కొన్నారు.జగిత్యాల రూరల్ మండలంలోని తాటి పల్లి,మోరపల్లి, చల్ గల్, చర్లపెల్లి, హస్నా బాద్ గ్రామాల్లో జగి త్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ బుధవారం కార్నర్ మీటింగ్‌లు నిర్వహించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు హైదరాబాద్ మినహా రాష్ట్రంలోని అన్ని జిల్లాలు వెనుకబడిన జిల్లాలుగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందని,అటువంటి పరిస్థితి నుండి నేడు తెలంగాణ రాష్ట్ర దేశానికి అన్నంపెట్టే రాష్ట్రంగా ఎదగడానికి కారణం సిఎం కెసిఆర్ వల్లనేనన్నారు.వ్యవసాయానికి 24 గంటల ఉచిత కరెంటు సరఫరా,చెరువులకు పూర్వవైభవం తీసుకురావడంతో భూగర్భ జలమట్టం పెరగడం,ప్రాజెక్టుల ద్వారా నీటి సర ఫరా చేయడ ంతో తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లాలో నేడు భూమికి బరువయ్యేలా పం టలు పండు తున్నాయన్నారు.వరి కోతల సమయం కావడంతో ఎక్కడ చూసినా ధాన్యపు రాశులే కనబడు తున్నాయన్నారు. తాటిపల్లి వద్ద ఎస్సారెస్పీ కాలువకు మోటర్లు పెట్టుకొని పంటలకు నీరు పెట్టుకుంటుంటే అధికారులు కరెంటు కట్ చేశా రని,కరెంటు పున రుద్ద రించాలంటూ మీతో పాటు నేను కూడా రోడ్డుపై బైఠాయిం చానని,విషయాన్ని సిఎం దృష్టికి తీసుకెళ్లడంతో రైతులు రాష్ట్రంలోని ఏ కాలువకు మోటర్లు పెట్టుకున్నా కరెంటు కట్ చేయవద్దని సిఎం కెసిఆర్ ఆదేశాలు జారీ చేశారన్నారు.గతంలో కాంగ్రెస్,బిజెపిల పాలనను చూసింర్రు,వారి పాలనలో వ్యవసాయానికి కరెంటు ఎట్టించ్చింర్రో కూడా చూసింర్రు ఎన్నికష్టాలు పడ్డారో గుర్తుంచుకోవాలని,తెలంగాణరాష్ట్రం వచ్చిన తర్వాత సిఎం కెసిఆర్ వ్యవసాయానికి కరెంటు ఎట్టిస్తున్నారనే విషయాన్ని పరిశీలిం చాలన్నారు.కాంగ్రెస్ అధికారంలోకి వస్తే 3 గంటల కరెంటు మాత్రమే ఇస్తుందని అన్నారు.సాగునీటిపై శిస్తులు వసూలు చేసింది కాంగ్రెస్ కాదా అని ప్రశ్నించారు.ఆడబిడ్డలకు కళ్యాణలక్ష్మితోపాటు తులం బంగారం ఇస్తామని అంటున్నారని వారు అధికారంలో ఉన్నప్పుడు ఎందుకు ఇవ్వలేదని అన్నారు.200 రూపాయలను 2000 లకు పెంచామని, రైతుబంధు,రైతుభీమా, ఇస్తున్నామని అధికారం లోకి వస్తే 400 లకే గ్యాస్ సిలిండర్ అందిస్తామని అన్నారు.దళితులకు దళితబందు పథకం రానున్న 9 ఏళ్లలో అందరికీ అందుతుందని అన్నారు.జగిత్యాల నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేశామని, రోడ్లు వేశామన్నారు.అన్ని వర్గాల అభివృద్ధికి కృషి చేశానన్నారు.జగిత్యాల నుండి కిష్టంపేట వరకు రోడ్డు బాకి పడిందని,మళ్లీ గెలిపిస్తే కిష్టంపేట రోడ్డును సైతం వేయిస్తానన్నారు.కార్నర్ మీటింగ్‌కు వచ్చిన డా.సంజయ్‌కుమార్‌కు గ్రామ మహిళలు,గ్రామస్తులు,మంగళహారతులు,డప్పు చప్పుళ్లతో ఘన స్వాగతం పలికారు.

## రానున్న పార్లమెంట్ సమావేశాల్లో ఎమర్జెన్సీ పోరాట యోధులకు పెన్షన్ బిల్లు పెట్టాలి

**- భారత్ సురక్ష సమితి నాయకులు ఎసిఎస్ రాజు**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :




జగిత్యాల జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో భారత్ సురక్ష సమితి నాయకులు ఎసిఎస్ రాజు మాట్లాడుతూ లోకతంత్ర జాతీయ నేతల పిలుపు మేరకు రానున్న పార్లమెంట్ సమావేశాల్లో ఎమర్జెన్సీ పోరాట యోధులకు పెన్షన్ బిల్లు పెట్టాలని అన్నిజిల్లాల నుండి వినతులు పంపాలని పోరాట యోధుల సమస్యలు వారికి ఇవ్వవలసిన వేతన బిల్లు పార్లమెంట్ క్యాబినేట్ సమావేశాల్లో పెట్టాలని కోరారు.1975-77 వరకు ఎమర్జెన్సీలో సత్యాగ్రహాలు, ఎన్నో పోరాటాలు చేసి జైలుకు పోయినామని,కుటుంబపరంగా ఎన్నో సమస్యలు ఎదురుకున్నామని అన్నారు.మాలో చాలా మంది చనిపోయినారు,దాదాపు 48 సంవత్సరాలు జరిగిందని,ఒక్కరికి 65 సంవత్సరాలు నుండి 70 సంవత్సరాలు వయస్సు కూడా ఉన్నాయని అన్నారు.బిజెపి అధికారంలో వచ్చిందని ఎమర్జెన్సీ పోరాడిన వారికి సేవ చేసిన వారికి ఉపకార వేతనాలతో కూడిన మిషన్ ఇవ్వాలని పెద్దలు మాజీ ప్రధాని వాజిపాయి,మాజీ ఉపప్రధాని అద్వాని,పార్టీ పెద్దలు చెప్పిన సందర్భాలు తీర్మానాలు చేసినారని తెలిసిందని అన్నారు.స్వతంత్ర్య సమరయోధులకు ఇచ్చే పెన్షన్ మాదిరిగా భారత్ సురక్ష సమితి సభ్యుల అందరికీ పెన్షన్ వచ్చే విధంగా కేంద్ర ప్రభుత్వం ద్వారా మంజూరు చేయించాలని కోరారు.మా పోరాట యోధుల బిల్లు క్యాబినేట్‌లో ప్రవేశపెట్టగా మా వృద్దులను ఆదుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ రాష్ట్ర ఉపాద్యాక్షులు ఎసిఎస్ రాజు,జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కినపెల్లి కాశీనాథం,జిల్లా కార్యదర్శి సింగం గంగాధర్,జిల్లా ఉపాధ్యాక్షులు వేముల పోచమల్లు,బాషెట్టి దుబ్బరాజం,ఎండి కుర్షిద్,ఎండి శమియుద్దీన్,గాదాసు భూమన్న, వేముల దేవరాజం,వనమాల సత్యనారాయణ,ఒడ్డపెల్లి మురళి,నరేందుల శ్రీనివాస్,తునికి అంజన్న,కొత్తకొండ బాలన్న,బోగ దేవన్న సభ్యులు పాల్గొన్నారు.

## నిబంధనల మేరకు విధులు నిర్వహించాలి

**సాధారణ పరిశీలకులు రాజీవ్ రంజన్‌మీనా**

కోరుట్ల, ప్రభాతవార్త

ఎన్నికల కమీషనర్ నిబంధనల మేరకు ఎన్నికల విధులు నిర్వహించాలని కోరుట్ల నియోజకవర్గ సాధారణ పరిశీలకులు రాజీవ్ రంజన్ మీనా అన్నారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కోరుట్ల నియోజకవర్గంలో యంత్రాంగం చేపడుతున్న కార్యక్రమాలు, పోలింగ్ సిబ్బందికి శిక్షణా తరగతుల పరిశీలనను పోలీస్ అధికారులతో కలిసి సందర్శించారు. కోరుట్లలోని ఎస్ఎఫ్ఎస్ పాఠశాలలో ఎలక్ట్రానిక్ మిషన్ల కమీషనింగ్, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహిస్తున్న పోలింగ్ సిబ్బంది శిక్షణ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోలింగ్ కేంద్రం, మల్లాపూర్ మండలంలోని సంగెంశ్రీరాంపూర్ పోలింగ్ కేంద్రం, ఒబులాపూర్ చెక్‌పోస్టులను పరిశీలించారు. ఆయన వెంట పోలీస్ పరిశీలకులు వివేకానంద సింగ్, ఎన్నికల అధికారులు, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.



## వ్యభిచారం చేయిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు

వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడ పట్టణంలోని మహాలక్ష్మి వీధిలో మహిళతో బలవంతంగా వ్యభిచారం చేయిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు అయ్యింది. పట్టణ సిఐ కరుణాకర్ తెలిపిన వివరాల ప్రకారం ఇతర ర్రాష్టానికి చెందిన యువతిని పని ఇస్తానని నమ్మించి, ఇంటికి తీసుకెళ్లి బంధించి తనతో డబ్బుల కోసం వ్యభిచారం చేయించి, ఎవరికైనా చెబితే చంపుతానని బెదిరించిన కంసాని శ్రీధర్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించామని అన్నారు. మహాలక్ష్మి వీధికి చెందిన వ్యక్తిపై బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వేములవాడ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## కొత్తపేట గ్రామంలో గ్రామ అధ్యక్షుడు,డిసి మాజీ చైర్మన్ రావు సుగ్రీవరావు ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లోకి భారీ చేరికలు

ఎండపల్లి,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం రాజారాంపల్లి గ్రామం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నియోజకవర్గ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్,తీన్మార్ మల్లన్న ఆధ్వర్యంలో ముఖ్య నాయకుడు డిసి కమిటీ చైర్మన్ ఎస్సారెస్పీ ఎక్స్ రావు సుగ్రీవురావు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నాడు.రావు సుగ్రీవురావు ఆధ్వర్యంలో రామాలయం చైర్మన్ న్యాతరి మల్లేశం,చిరుతల రామాయణం కళాకారులు కూడా కాంగ్రెస్‌పార్టీలో చేరారు.ఉపసర్పంచ్ లక్ష్మి గంగారెడ్డి మాజీ సర్పంచి బొమ్మరవెల్లి రాజేశం మాజీ ఉపసర్పంచ్ దాసరి భూమయ్య,విశ్వబ్రాహ్మణ అధ్యక్షుడు సిపెల్లి శంకరయ్య,తురక చంద్రారెడ్డి,పద్మశాలి యువ నాయకులు,డైరీ చైర్మన్ తాటికొండ కిషన్‌రావు,మాజీ వార్డు నెంబర్ వేముండ్ల రాజమల్లు,తొంటి ఎల్లయ్య,పడకల్ నుండి మల్లేశం,మాజీ ఉపసర్పంచ్ ఎస్సీకాలనీ నుండి ఆరేలి రాజేష్,పద్మశాలి సంఘం నుండి దాదాపు ఒక 50 మంది చేరికలు జరిగాయి.

## కొత్తపేట గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ఇంటింటి ప్రచారం



ఎండపల్లి,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం కొత్తపేట గ్రామంలో టిఆర్ఎస్ విలేజ్ ప్రెసిడెంట్ మామిడిపెల్లి రామయ్య ఆధ్వర్యంలో మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదేశాల ప్రకారం ఇంటింటి ప్రచారంలో భాగంగా ధర్మపురి నియోజకవర్గం అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేయాలని ఇంటింటికి గడపగడపకు తిరుగుతూ ప్రచారం చేస్తూ కొప్పుల ఈశ్వర్‌కు ఓటు వేసి గెలిపించాలని గ్రామ అధ్యక్షుడు మామిడిపెల్లి రామయ్య,సీనియర్ నాయకులు గంగాధర్,రాజేశం,బూరగడ్డ సంతోష్,వార్డు మెంబర్ జి.కిషన్‌రావు,గొల్లె సూరమ్మ,కుమ్మరి శంకరమ్మ,తుర్కా రామ్‌రెడ్డి,మాజీ రామాలయ అధ్యక్షులు రామడుగు రాజేశ్,వీరి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం కార్యక్రమం నిర్వహించారు.

## మౌంట్ కర్మేల్ హైస్కూల్ జగిత్యాలలో షీటీం,ఎచ్‌టియు టీమ్ విద్యార్థినిలకు అవగాహన కార్యక్రమం

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :

జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మౌంట్ కర్మేల్ హైస్కూల్,జగిత్యాలలో షీటీం,ఎచ్‌టియు టీమ్ ఆధ్వర్యంలో విద్యార్థినులకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్బంగా జిల్లాలో మహిళలు హక్కులు,రక్షణకు షీటీం ప్రత్యేకంగా పనిచేస్తుందన్నారు.అదే విధంగా షీటీం పని విధానం వివరించారు.గుడ్ టచ్ బ్యాడ్ టచ్,చిల్డ్ మ్యారేజ్,డయల్ 100,సైబర్‌నేరాలపై అవగాహన కల్గించారు.ఏవైనా సమస్యలు ఉంటే షీటీం నెంబర్ 8712670783ని నిర్భయంగా సంప్రదించవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో షీటీం ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు ఎస్సై వెంకటేశ్వర్లు,మహిళా కానిస్టేబుల్స్,ఉపాధ్యాయులు,విద్యార్థినిలు పాల్గొన్నారు.



# 24 గంటల కరెంటు కావాలా.. లేక కాంగ్రెస్ కావాలా..

## తుంగతుర్తి బీఆర్ఎస్ అభ్యర్ధి గాధరి కిషోర్‌కుమార్



మోత్కూర్ ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్రంలో ఉచితంగా రైతులకు 24 గంటల కరెంటు అందిస్తూ అనేక ప్రజా సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి బడుగు బలహీన వర్గాలకు అండగా ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం కావాలా మూడు గంటల కరెంటు ఇచ్చే కాంగ్రెస్ కావాలా అని బీఆర్ఎస్ పార్టీ తుంగతుర్తి నియోజకవర్గ అభ్యర్ధి గాదరి కిషోర్ కుమార్ తీవ్రస్థాయిలో కాంగ్రెస్‌ను విమర్శించారు. బుధవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మోత్కూర్ మండలం సదర్శాపురం, దాచారం గ్రామాలలో బీఆర్ఎస్ అభ్యర్ధి గాదరి కిషోర్ కుమార్ ఎన్నికల భారీ ర్యాలీ నిర్వహించి, ప్రసంగించారు. ప్రజలు ఉద్దేశించే మాట్లాడుతూ.. రైతులకు ఉచితంగా కరెంటు అందిస్తూ వ్యవసాయాన్ని పండుగల మార్చిన కేసీఆర్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని ఎన్నికలకు రాకముందే రైతులకు మూడు గంటలు కరెంటు సరిపోతుందని రేవంత్ రెడ్డి మాట్లాడడం, 10 హెచ్‌పీ మోటార్లను వాడాలని సూసించడం పేద రైతులకు సాధ్యమవుతుందని ఆయన విమర్శించారు. తుంగతుర్తి నియోజకవర్గంలోని దళితులందరికీ దళిత బంధు ఇస్తానని కేసీఆర్ హామీ ఇచ్చాడని, దాని నెరవేర్చడం కోసం నేను చేస్తానని ఆయన అన్నారు. సంక్షేమ పథకాలు కొనసాగించుకుంటూ అభివృద్ధి పథకాలను నిరంతరం ముందకు సాగుతున్నామని, ప్రజలు ఆశీర్వదించి మూడోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని ఆయన అభ్యర్ధించారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి నియోజకవర్గం బీఆర్ఎస్ ఇంచార్జ్ ధర్మేందర్ రెడ్డి, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు రాష్ట్ర ఆయిల్ పేట్ చైర్మన్ కంచల రామకృష్ణాడి, ఎంపీపీ రచ్చ కల్పన లక్ష్మి నరసింహ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు పొన్నెబోయిన రమేష్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్‌లు మేఘారెడ్డి, చిప్పలపల్లి మహేందర్ నాథ్, సర్పంచులు వర్రె కవిత, అండం రజిత రాజిరెడ్డి, మాజీ ఎంపీటీసీ యాదగిరి, గ్రామ శాఖ అధ్యక్షులు వస్తా దుదొండ నరసయ్య, భారీ సంఖ్యలో మహిళలు, బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# భువనగిరి, ఆలేరు అసెంబ్లీ నియోజకవర్గాల ఈవీఎం యంత్రాల ర్యాండమైజేషన్

భువనగిరి ప్రభాతవార్త:

అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో భాగంగా జనరల్ అబ్జర్వర్ సిఎన్ మహేశ్వరన్ సమక్షంలో 94-భువనగిరి, 97-ఆలేరు అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి ఈవిఎం యంత్రాల ర్యాండమైజేషన్ కార్యక్రమం బుధవారం నిర్వహించబడింది. భువనగిరి అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి 257 పోలింగ్ కేంద్రాలకు గాను భువనగిరి రిటర్నింగ్ అధికారి కార్యాలయములో 642 బ్యాలెట్ యూనిట్లు, 321 కంట్రోల్ యూనిట్లు, 359 ఏవీప్యాట్‌లకు ర్యాండమైజేషన్ కార్యక్రమం నిర్వహించబడింది. ఆలేరు అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి 309 పోలింగ్ కేంద్రాలకు గాను ఆలేరు రిటర్నింగ్ అధికారి కార్యాలయములో 772 బ్యాలెట్ యూనిట్లు, 386 కంట్రోల్ యూనిట్లు, 432 వివి ప్యాట్ యంత్రాలకు ర్యాండమైజేషన్ కార్యక్రమం నిర్వహించబడింది. ర్యాండమైజేషన్ కార్యక్రమంలో ఆలేరు రిటర్నింగ్ అధికారి జి.వీరారెడ్డి, భువనగిరి రిటర్నింగ్ అధికారి పి.అమరేందర్ పాల్గొన్నారు.



## యాదవులకు పెద్దపీట వేసిన బీఆర్ఎస్ ప్రభుత్వం

తుర్కపల్లి ప్రభాతవార్త:

యాదవ కులస్తులకు బీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో పెద్ద పీట వేసిందని రాష్ట్ర షిప్ అండ్ గోట్స్ చైర్మన్ దూదిమెట్ల బాలరాజు యాదవ్, డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డిలు అన్నారు. బుధవారం తుర్కపల్లి మండలం కేంద్రంలోని జెయం ఫంక్షన్ హాల్‌లో నియోజకవర్గ యాదవుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. యాదవులు నమ్మకానికి మంచి పేరు ఉందని, తెలివిగలల వాళ్ళని అన్నారు. గొర్ల పథకం ద్వారా కొన్ని గ్రామాల్లో అందజేసినట్లు, మిగతా గ్రామాల్లో కూడా అందజేస్తామని అన్నారు. ఒక యూనిట్‌కు రూ.1,05,00 నుండి 1,75,000 వరకు ప్రభుత్వం పెంచిందని తెలిపారు. యాదవులకు గొర్రెల పథకం ద్వారా ఆదాయము, రాష్ట్రానికి ఆదాయము పేరు వస్తుందని బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ పథకం ప్రారంభించిందని అన్నారు. కేసీఆర్ యాదవులకు గౌరవాన్ని పెంచినట్లు తెలిపారు. మంత్రివర్గంలో చోటు, రాజ్యసభకు చోటు, రాష్ట్రంలో ఆరు ఎమ్మెల్యేలకు టికెట్లు ఇచ్చినట్లు, మండలంలో ఎంపీపీ, వైస్ ఎంపీపీ, ఎంపీటీసీలు, మండల పార్టీ అధ్యక్షులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లుగా, గ్రామ అధ్యక్షులుగా పదవులను కల్పించినట్లు అన్నారు. త్వరలో సౌభాగ్య లక్ష్మి పథకం అందజేసి మహిళలందరికీ అందజేస్తున్నట్లు తెలిపారు. కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ అభ్యర్ధి గొంగిడి సునీత మహేందర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సూదగాని హరిశంకర్ గౌడ్, పల్లెపాటి సత్యనారాయణ ముదిరాజ్, యాదగిరిగుట్ట మున్సిపల్ వైస్ చైర్మన్ మెడబోయిన కాటమరాజు, కౌన్సిలర్ గుండెబోయిన అనిల్ కుమార్, మండల యాదవ సంఘం అధ్యక్షుడు సీతరాజు, ఏఎంసీ డైరెక్టర్ శ్రీశైలం, సర్పంచ్ నాంసాని సత్యనారాయణ, నాయకులు రేఖల రమేష్ యాదవ్, గంగుల శ్రీనివాస్, సీరబోయిన వెంకటేష్, నర్సింలు మేకల బాలకృష్ణ, పరమేష్ యాదవ్, ఏసబోయిన రాజయ్య, దాసరి నరసింహులు, సీత నారాయణ, నియోజకవర్గ యాదవ సంఘం నాయకులు పాల్గొన్నారు.



## రాజాపేటలో ఎమ్మెల్యే గొంగిడి సునీత గెలుపుకై ప్రచారం

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండల కేంద్రంలో బుధవారం బీఆర్ఎస్ పార్టీ ప్రచారం జోరుగా సాగింది. ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డిని గెలిపించాలంటూ ఇంటింటికి తిరుగుతూ కారు గుర్తుకు ఓటేయాలని కోరారు. రాజాపేట పట్టణ శాఖ అధ్యక్షులు బెడిద వీరేశం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రేగు సిద్ధులు, బిల్ల శ్రీనివాసులు, సట్టు తిరుమలేశ, సంధిల భాస్కర్ గౌడ్, ఎర్రగోకుల జస్వంత్, ఎడ్ల బాలలక్ష్మి, ఆడెపు రమాదేవి, ఎర్రగోకుల రాజు, మంచాల వీరేశం, చంద్రయ్య, గుర్రం నరసింహులు, మోత్కుపల్లి ప్రవీణ్, బిళ్ళకుదురు రాజు, సిట్టు సిద్ధులు, గొల్లపల్లి సాయి, మాడిశెట్టి సత్యనారాయణ, బిల్లకుదురు రాజు, ఎర్రగోకుల కృష్ణ, సకినాలు ఉపేందర్, గుంటి రాజయ్య, సిరి రంగ మహేష్, గజ్జల రాజు, కోయ బాలరాజు, చింతల కోటయ్య, గుర్రం బాబు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ సిబ్బందికి వైద్య పరీక్షలు

అడ్డగూడూరు ప్రభాతవార్త:




పోలీస్ సిబ్బంది సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని బుధవారం మండల పోలీస్ కార్యాలయంలో పోలీస్ సిబ్బందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ప్రభుత్వ దవాఖాన వైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో సిబ్బందికి రక్త పరీక్షలు, బీపీ, షుగర్, జనరల్ పరీక్షలు నిర్వహించి మందులు అందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ డి.నాగరాజు, ఏఎస్ఐ కేశవరెడ్డి, హెడ్ కానిస్టేబుల్ అమిత్, పిహెచ్ఎన్ శారద, ల్యాబ్ అసిస్టెంట్ నరసయ్య, రాజీవ్, నాగమణి, కానిస్టేబుల్‌లు సంతోష్ రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్లకు స్లిప్పుల పంపిణీ

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మండలంలో బిఎల్ఓలు ఓటర్ సమాచార చీటి పంపిణీ కార్యక్రమాన్ని వేగంగా నిర్వహిస్తున్నారు. ప్రతి ఓటరు స్లిప్పును నేరుగా ఇంటికి వెళ్లి ఓటర్లకు అందజేసి సంతకం తీసుకుంటున్నారు. ఎన్నికల ప్రధాన అధికారి రూపొందించిన ప్రత్యేక కరపత్రము, ఓటర్ గైడు పుస్తకాన్ని అందజేసి ఓటు వేసే విధానాన్ని బిఎల్ఓలు వివరిస్తున్నారు. ఓటర్ స్లిప్పుతో పాటు ఎన్నికల అధికారులు తెలిపిన ఏదైనా గుర్తింపు కార్డు వెంట తీసుకెళ్లాలని వారు చెప్పారు.

యాద్రాద్రి భువనగిరి వార్త

# డివైడర్‌కు ఢీకొని లైన్మెన్‌కు తీవ్ర గాయాలు

మోత్కూర్ ప్రభాతవార్త:

మోత్కూర్ మున్సిపాలిటీ కేంద్రంలోని పోతాయిగడ్డ చౌరస్తా వద్ద డివైడర్‌కు ఢీ కొని లైన్మెన్ పాపయ్యకు బుధవారం తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు స్పందించి గాయాలు అయిన పాపయ్యను 108 అంబులెన్స్ ద్వారా హైదరాబాద్‌కు తరలించారు.

# ములాయంసింగ్ యాదవ్ ఆశయ సాధనకు కృషిచేద్దాం



మోత్కూర్ ప్రభాతవార్త:

బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి ఉత్తర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి ములాయం సింగ్ యాదవ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బీసీ రిజర్వేషన్ గౌడ్ పిలుపునిచ్చారు. బుధవారం మోత్కూరులో ములాయం సింగ్ 84వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు నిలిగొండ అంజయ్య, బోడ దేవస్వామి, మహ్మద్ ఇసూబ్, శ్రీరామ్, నర్సింహ్మా తదితరులు పాల్గొన్నారు.

## ఉర్సు ఉత్సవాలకు ప్రత్యేక ఏర్పాట్లకై కలెక్టర్‌కు వినతి

భువనగిరి ప్రభాతవార్త:

భువనగిరి పట్టణంలో ఈనెల 25వ తేదీ నుండి జరిగే ఉర్సు ఉత్సవాలకు దర్గాల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు, సదుపాయాలు కల్పించాలని యదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్‌కు జిల్లా వక్ఫ్ ప్రొటెక్షన్ కమిటీ ఆఫీషియల్ మెంబర్ ఎండీ.ఇంతియాజ్ అహ్మద్ వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భువనగిరి పట్టణంలో ఈనెల 25 నుండి డిసెంబర్ 3 వరకు ఉర్సు ఉత్సవాలు జరుగుతున్న నేపథ్యంలో అందులో 25వ తేదిన స్థానిక గంజ్ మైమన్ మసీదు నుండి గంధం ప్రారంభం అవుతుంది. 27వ తేదీన ఈద్గాలోని హాజీ ఉల్ హరమైన్ దర్గా గంధం స్థానిక కుమ్మరి వాడ నుండి సాయంత్రం 6 గంటలకు మొదలుకొని ఈద్గా వరకు చేరుకుంటుంది. 28వ తేదీన జమాలే బహార్ దర్గా గంధం సాయంత్రం గంజ్ మసీదు నుండి ప్రారంభం అవుతుందని, అలాగే 29వ తేదీ డిపారాధన పంఖ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. 29వ తేదని బుర్హానియా దర్గా గంధం స్థానిక గంజ్ మసీదు నుండి సాయంత్రం మొదలుకొని కిసాన్ నగర్ బుర్హానియా దర్గా వరకు కొనసాగుతుందని అన్నారు. డిసెంబర్ 1వ తేదీన సొంటే పీర్ దర్గా గంధం సాయంత్రం స్థానిక ఆర్‌బి నగర్ నుండి హైదరాబాద్ చౌరస్తా వరకు కొనసాగుతుంది. డిసెంబర్ 2వ తేదిన లాల్ షా వలలి బాబా రహేమతుల్లా అలై గంధం ఊరేగింపు సాయంత్రం స్థానిక మసీదు నుండి సమద్ చౌరస్తా వరకు కొనసాగుతుంది. ఈ సందర్భంగా ఇంతియాజ్ మాట్లాడుతూ.. పైన తెలిపిన తేదీలలో ఉర్సు ఉత్సవాలకు ప్రత్యేన నిధులు కేటాయించి ఉత్సవాలు జరిగే దర్గాల వద్ద మొరం మట్టి శానిటేషన్ పనులు, వీధి దీపాలు, మంచి నీటి సౌకర్యంతో పాటు ఎల్ఈడి లైట్‌లు వేయాలని, అన్ని రకాల సదుపాయాలు కలిగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వక్స్ ప్రొటెక్షన్ యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షులు ఎండి.ఇస్తియాక్ తదితరులు పాల్గొన్నారు.



## యువభారతి సాహిత్య సాంస్కృతిక కళాసమితి సేవలు అభినందనీయం



**వంశీ సంస్థల డైరెక్టర్ రామరాజు**

**మఠంపల్లి నవంబర్ 22 ప్రభాతవార్త**

శ్రీయువ భారతి సాహిత్య సాంస్కృతిక కళాసమితి కళాకారులకు చేస్తున్న సేవలు అభినందనీయమని వంశీ సంస్థల డైరెక్టర్ రామరాజు అన్నారు. బుధవారం హైద్రాబాద్‌లోని చిక్కడపల్లి త్యాగరాయగానసభలో కళావేదిక నుండి అమృతశ్రీవర్షిణి తృతీయ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా పలువురు కళాకారులు, గాయకులు తమతమ కళలతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. మఠంపల్లి మండలకేంద్రానికి చెందిన శ్రీయువ భారతి సాహిత్య సాంస్కృతిక కళాసమితి ఆధ్వర్యంలో అమృతశ్రీవర్షిణి సేవాసంస్థ అధినేత డాక్టర్ రావును స్వరశ్రీ బిరుదు ప్రదానమహోత్సవాన్ని ఘనంగానిర్వహించారు. అనంతరం డాక్టర్ కొండల్‌రావు తెలుగు రా ష్ట్రాల్లో ఆయన షార్ట్ ఫిలిమ్స్ ద్వారా, యూట్యూబ్‌ద్వారా యాంకర్‌గా, సినీ గీతాలాపనలతో, జానపద గీతాలతో అ ద్భుతమైన గానంతో యావత్ ప్రేక్షకులను అలరిస్తూ ఎందరికో ఆదర్శంగా నిలుస్తున్నారని అట్టి వ్యక్తిని సన్మానించుకోవడం సంతోషంగా ఉందని శ్రీయువ భారతి సాహిత్య సాంస్కృతిక కళాసమితి వ్యవస్థాపక అధ్యక్షుడు గుంటి పిచ ్చయ్య అన్నారు. అనంతరం గుంటి పిచ్చయ్యను పలువురు కళాకారులు ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో పరసాపరిమళ ఫౌండేషన్ అధినేత నాగమణి, మల్లెల వెంకటరమణ, కవులు, కళాకారులు, ఆధ్యాత్మికవేత్తలు, ప్రేక్షకులు పాల్గొన్నారు.

## హుజూర్ నగర్ వార్త




## అయ్యప్ప సన్నిధిన వైభవంగా కార్తీక దీపోత్సవం

**మేళ్ళచెరువు నవంబర్ 22 ప్రభాతవార్త**

స్థానిక శ్రీఅయ్యప్పస్వామి దేవాలయంలో బుధవారం కార్తీక మాసోత్సవాల కార య్ క్రమాలలో భాగంగా కార్తీకదీపోత్సవం, కార్తీక దీపారాధనలు, పంచామృత అభిషేకములు, హారతులు, విశేష అర్చనలు, పూజలు, అన్నప్రసాదవితరణ, గుడిసేవలు అత్యంత వైభవంగా జరిగాయి. స్థానికంగా ఉన్న అన్ని దేవాలయాలలో ఆకాశదీపోత్సవములు, కార్తీక దీపారాధనలు, హరిహరులకు కార్తీక దామోదర అభిషేకములు, విశేష అర్చనలు, భజన కార్యక్రమాలు అత్యంత ఘనంగా జరిగా యి. ఈ కార్యక్రమాల్లో సాధు సుధాకర్‌శర్మ, కొంకపాక రాధాకృష్ణమూర్తి, శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, యాతవాకిళ్ల భానుకిరణ్‌శర్మ, సురే ంద్రశర్మ, సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహన కృష్ణమాచార్యులు, నల్లాన్‌చక్రవర్తుల వెంకట ప్రసాదాచారు ్యలు, చెట్లూరి వాసుదేవాచార్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## శాంతియుత ఎన్నికకు సహకరించాలి

**గ్రామాల్లో పోలీస్ నిఘా పటిష్టం**

**అవాంఛనీయ సంఘటనలకు పాల్పడితే కఠిన చర్యలు**

**చింతలపాలెం నవంబర్ 22 ప్రభాతవార్త**

ఈనెల 30న జరిగే రాష్ట్ర శాసనసభ ఎన్నికలు సజావుగా ప్రశాంత వాతావరణంలో జరుపుకోవడానికి రాజకీయ పార్టీల నాయకులు, ప్రజలు సహకరించా లని కోదాడ డీఎస్పీ ప్రకాష్ యాదవ్ సూచించారు. రాష్ట్రంలో ఈనెల 30న జరగనున్న శాసనసభ ఎని ్నకల దృష్ట్యా బుధవారం మండలపరిధిలోని పీక్లానా యక్‌తండా, కిష్టా పురం గ్రామాలలో సమావేశం నిర్వహించారు. అంతకు ముందు పోలీస్ కేంద్రబలగాలతో గ్రామంలో పోలీస్ కవాతు నిర్వహించారు. అనం తరం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సమస్యాత్మక పోలింగ్ కే ంద్రాల్లో కేంద్రబలగాలు, పోలీసులతో నిఘా పటిష్టం చేస్తామని ప్రజలు ఎలాంటి భయాందోళనలకు ప్రలోభాలకు గురికాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. సమస్యాత్మక అతి సమస్యాత్మక గ్రామా లైన తమ్మవరం, నక్కగూడెం, చింతపాలెం, గుడిమలా క్కపురం గ్రామాలపై పోలీస్ ప్రత్యేక నిఘా ఉంటుదన్నారు. ఎవరైనా ఏ పార్టీ వారైనా అల్లర్లు సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలు గమనించి సజావుగా ఎన్నికలు జరిగే విధంగా పోలీస్ సిబ్బందితో సహకరించాలని కోరారు. కోదాడ రూరల్ సిఐ రామకృష్ణరెడ్డి, ఎస్ఐ సైదిరెడ్డి, హెడ్ కానిసేబుల్ కమలాకర్, పోలీస్‌సిబ్బంది, గ్రామస్థులు హాజరయ్యారు.



## ముదిరాజుల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం కృషి



**తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్**

**నేరేడుచర్లటౌన్ నవంబర్ 22 ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి కెసిఆర్ ముదిరాజులకు పెద్దపీట వేయడంతోపాటు ముదిరాజుల అభ్యున్నతికి కృషి చేస్తున్నారని తెలంగాణ ము దిరాజ్ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండ్లపల్లి శ్రీనివాస్ అన్నారు. నేరేడుచర్లలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం రూ.100 కోట్ల నిధులతో ఉచితంగా చేప పిల్లలను పంపిణీ చేస్తూ 5సంవత్సరాలలో రూ.500 కోట్ల నిధులు ఖర్చుచేసిన ఘనత సిఎం కెసిఆర్‌కే దక్కిందన్నారు. గత ప్రభుత్వాలు ముదిరాజ్, మత్స్యకార సోదరులను ఓటుబా ్యంక్‌గా మాత్రమే చూసేవారని, సిఎం కెసిఆర్ ఆలా కాకుండా దూరదృష్టితో మత్స్యకార, ముదిరాజు సోదరులను ఆర్థికంగా బలోపేతం చేయడానికి ఎంతగానో కృషి చేస్తూ అన్నిరకాల ప్రోత్సాహకాలను అందిస్తున్నారని కొనియా డారు. ఒకప్పుడు చేప పిల్లలను వేరే రాష్ట్రాల నుంచి దిగుమతి చేసుకొనేవారమని కానీ ఇపుడు సిఎం కెసిఆర్ సహకారంతో తెలంగాణ రాష్ట్రంనుంచి ఇతర దేశాలకు ఎగుమతి చేసేస్థాయికి తీసుకుపోయారని అన్నారు. ముదిరాజుల అభ్యున్నతికి కృషి చేస్తున్న బిఆర్ఎస్‌కు మద్దతుగా నిలవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. ఈ సమావేశంలో ముదిరాజ్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బల్ల సత్తయ్య, రాష్ట్ర కార్యదర్శి బోళ్ల వెంకట్, మాజీ మున్సిపల్ చైర్మన్ రోశయ ్య, పేరబోయిన వీరయ్య, పంగ శ్రీనివాస్, కోల రామస్వామి పాల్గొన్నారు.

## రాజాపేటలో గుర్రం యాదగిరి రెడ్డి వర్ధంతి

**రాజాపేట ప్రభాతవార్త:**

రాజాపేట మండలం కేంద్రంలో గుర్రం యాదగిరి రెడ్డి మూడవ వర్ధంతి సందర్భంగా బుధవారం చిత్రపటానికి పూలమాలలు వేస్తూ కమ్యూనిస్టు పార్టీ మండల కార్యదర్శి చిగుళ్ల లింగం, జిల్లా నాయకులు కొల్లూరి రాజయ్య పాల్గొని మాట్లాడారు. యాదగిరి రెడ్డి సేవలను గుర్తు చేస్తూ 15 సంవత్సరాలు ఎమ్మెల్యేగా ఉన్న సాధారణ జీవితం గడిపినటువంటి మహా యోధుడు సొంత ఇల్లు లేకుండా సొంత కారు లేకుండా బస్సులలో ప్రయాణిస్తూ ప్రజల సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావిస్తూ పేదల కోసం పనిచేసిన మహాయోధుడు గుర్రం యాదగిరి రెడ్డి ఈనాటి రాజకీయ నాయకులు యాదగిరి రెడ్డి లాంటి వారిని చూసి నేర్చుకోవాల్సిన బాధ్యత ఈనాటి రాజకీయ నాయకులకు అవసరం. ఇప్పుడు ఉన్నటువంటి పరిస్థితుల్లో ఆనాడు వారు చేసిన త్యాగాన్ని గుర్తుచేసుకొని ఇప్పుడు ఎన్నికలలో పాల్గొనే నాయకులు వారి అదర్శాలను పునికి పుచ్చుకొని పేద ప్రజలకు సేవ చేయాలని అన్నారు. ఈ ఎన్నికలలో ఆలేరు నియోజకవర్గంలో బడుగు బలహీన వర్గాల అభ్యర్థి బీర్ల ఐలయ్య చేతి గుర్తుకు ఓటేయాలన్నారు. ఆలేరు ప్రాంత ప్రజలు, ఓటర్లు, విద్యార్థులు, యువకులు, మహిళలు, కార్మికులు, రైతులు, అన్ని వర్గాల ప్రజలు చేతి గుర్తుకు ఓటు వేసి నిజాయితీ పరుడైన బీర్ల ఐలయ్యను గెలిపించాలని, కమ్యూనిస్టు పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా విజయం కోసం పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆదినారాయణ, గుజ కృష్ణ, అశోక్ తదితరులు పాల్గొన్నారు. చీ



## పాదయాత్రగా యాదగిరిగుట్టకు వెళ్లిన అయ్యప్ప భక్తులు



రాజాపేట ప్రభాతవార్త: చల్లూరు గ్రామానికి చెందిన అయ్యప్ప మాల ధారణ భక్తులు బుధవారం పాదయాత్రగా యాదగిరిగుట్టకు వెళ్లారు. ఉదయం చల్లూరు ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన అయ్యప్ప భక్తులు నడుచుకుంటూ సుమారు 15 కిలోమీటర్ల పాటు స్వామి నామస్మరణ చేస్తూ వెళ్లారు. శ్రీ స్వామివారిని దర్శించుకుని బిక్ష అనంతరం తిరిగి చల్లూరుకు చేరుకున్నారు.

## రెండవ రోజు కొనసాగిన విగ్రహాల ప్రతిష్ట మహోత్సవాలు

పెన్‌పహాడ్, నవంబర్ 22, ప్రభాతవార్త: మండలంలోని మాచారం గ్రామంలో దాతలు అందించిన కోటి రూపాయల సహకారంతో నూతనంగా నిర్మించిన శ్రీ రామచంద్రస్వామి ఆలయంలో విగ్రహాల ప్రతిష్ట మహోత్సవం బుధవారం రెండో రోజు కొనసాగాయి. ఈ సందర్భంగా పురోహితులు ఇరువంటి వెంకటరమణ, నరేందర్‌శర్మ బృందంచే ఉదయకాల సమయంలో శ్రీ సీతరామచంద్రస్వామి ధ్వజస్తంబం, నవగ్రహ, రాదాకృష్ణ ముత్యాలమ్మ ప్రతిష్ట మహోత్సవంలో గణపతి పూజ, పంచగవ్య, పంచ అమృత అభిషేకాలు, జలాభిషేకం, గ్రామ బలిహరణ, యజ్ఞం, ధాన్య సవ్యాదివాసం కార్య్కర్మాలు వేదమంత్రాల మధ్య నిర్వహించారు. హోమాల శాస్త్రక్తంగా నిర్వహించారు. నేడు విగ్రహాల ప్రతిష్టాపన అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు. మాల ధారణ గావించిన స్వాములు, గ్రామానికి విచ్చేసిన బంధుమిత్రుల రాకతో గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ బొల్క బొబ్బయ్య, స్థల దాతలు కందిమల్ల లింగారెడ్డి, కందిమల్ల ప్రతాపరెడ్డి, కుటుంబ సభ్యులు, ఆలయ విగ్రహ దాతలు గ్రంధి వెంకటేశ్వర్లు, ధ్వజస్తంబ దాతలు బొల్క చిన్న పెంటయ్య, మల్లయ్య, కుటుంబ సభ్యులు వార్డు మెంబర్లు గ్రామస్తులు పాల్గొన్నారు.

## విద్యా నైపుణ్యాలు పెంపొందించుకోవాలి

**హుజూర్‌నగర్‌రూరల్ నవంబర్ 22 ప్రభాతవార్త**

విద్యార్థులు చదువుతోపాటు సాంకేతిక నైపుణ్యం పెంపొందించుకోవాలని ఎకనామిక్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ చందా అప్పారావు అన్నారు. బుధవారం పట్టణంలోని శ్రీచైతన్య టెక్నోస్కూల్‌లో నాసా ప్రాజెక్ట్‌లు తయారు చేయనున్న విద్యార్థులకు కిట్లను అందించి మాట్లాడుతూ చదువుతోపాటు నైపుణ్యత పెంపొందించుకుంటేనే రాణించేందుకు అవకాశం ఉందని తెలిపారు. ఈ కార్య క్రమంలో ప్రిన్సిపాల్ పోసాని వెంకటరమణారావు,



## అనుష్టాన స్టీమ్ బాత్ న్యాచురోపతి శిక్షణ ప్రారంభం

**హుజూర్‌నగర్‌టౌన్ నవంబర్ 22 ప్రభాతవార్త**

హుజూర్‌నగర్ పట్టణంలో వాసవి భవన్‌లో అనుష్టాన యోగా శిక్షణ కేంద్రం గురూజీ తమ్మర నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించనున్న అనుష్టాన స్టీమ్ బాత్ న్యాచురోపతి కేంద్రాన్ని హుజూర్‌నగర్ సీనియర్ సివిల్ జడ్జి శ్యాంకుమార్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సివిల్ జడ్జి శ్యాంకుమార్ మాట్లాడుతూ నిత్య జీవితంలో యోగా శిక్షణ అవసరమని దాని ద్వారా మంచి ఆరోగ్యం పెరిగి వ్యాధులను దూరం చేస్తుందన్నారు. యోగా గురువు నర్సింహారెడ్డి మాట్లాడుతూ అనుష్టాన స్టీమ్ బాత్ న్యాచురోపతిలో స్టీమ్ బాత్ ద్వారా రక్త ప్రసరణ మెరుగుపడటం, బ్లడ్ ప్రెషర్, ఒత్తిడి నివారణ తగ్గడం, చర్మ సౌందర్యం పెరిగి కీళ్లనొప్పులు తగ్గుతాయన్నారు. అలాగే రోగనిరోధకశక్తి పెరుగుతుందని తెలిపారు. ఈ కార్య క్రమంలో పిఏసిఎస్ చైర్మన్ ఎరగాని శ్రీనివాస్ గౌడ్, కౌన్సిలర్ ఒరుగంటి నాగేశ్వరరావు, వీర్లపాటి రమేష్, చక్రాల నాగేశ్వరరావు, యోగా శిక్షణసభ్యులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ఆరు గ్యారంటీలతో ప్రణవ్ తల్లి పద్మశ్రీ ప్రచారం

కమలాపూర్, ప్రభాత వార్త:



కమలాపూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వొడితల ప్రణవ్ తల్లి పద్మశ్రీ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో ఆమె వెంట మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని ఓటర్లకు ఆరు గ్యారంటీ మేనిఫెస్టో లో వివరించారు. మండల కేంద్రంలో గడపగడపకు వెళ్లి చిన్న పెద్దలతో ఆప్యాయతగా పలకరిస్తూ తన కుమారుడు వొడితల హుజురాబాద్ నియోజకవర్గంలోని ప్రణవ్ గెలుపు కోసం కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించమని ఓటర్లను వేడుకున్నారు. గడపగడపకు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో 6 గ్యారంటీలను ప్రతి ఒక్కరికి వివరించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక తెలంగాణ రాష్ట్రంలో అన్ని రంగాలలో ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తౌటం రవీందర్, దేశిని ఐలయ్య, కంభంపాటి ప్రసాద్, వంశీ, రమేష్ గౌడ్, తరిగొప్పుల నరేష్, నాయకులు అధిక సంఖ్యలో మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి గుర్తించి....మరోమారు బిఆర్ఎస్‌ను గెలిపించండి

**-ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే సతీమణి సరోజన**

మెట్‌పల్లి - ప్రభాతవార్త :

కోరుట్ల ఎమ్మెల్యేగా కల్వకుంట్ల విద్యాసాగర్‌రావును నాలుగు సార్లు గెలిచి అభివృద్ధికి ఎళ్ళవేళలా కృషి చేశారాని మరోమారు బిఆర్ఎస్‌కు ఓటు వేసి కోరుట్ల ఎమ్మెల్యేగా తనయుడు డా.కల్వకుంట్ల సంజయ్‌ని భారీ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే సతీమణి కల్వకుంట్ల సరోజన ఎన్నికల ప్రచారంలో తెలిపారు. బుధవారం పట్టణంలోని 5వ వార్డులో తనయుడు, బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డా.కల్వకుంట్ల సంజయ్‌కు ఎన్నికల్లో ఓటు వేసి గెలిపించాలని ఎమ్మెల్యే సతీమణి సరోజన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ మేరకు ఆమె మాట్లాడుతూ ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు మాదిరిగానే తనయుడు కోరుట్ల నియోజక వర్గంను మరింత అభివృద్ధి చేస్తారాని బిఆర్ఎస్‌కు ఓటు వేసి సంజయ్‌ని భారీ మెజార్టీతో గెలిపిం చాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు లంక గంగాధర్, ఉజగిరి లక్ష్మి, మాధవరెడ్డి, నాయకులు గజం లక్ష్మిరవి, ఆకుల లక్ష్మి, రంగన్న, జరుపుల భారతి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఘనంగా భగవాన్ శ్రీ సత్యసాయి బాబా 98వ జయంతి వేడుకలు

జమ్మికుంట, ప్రభాత వార్త:



భగవాన్ శ్రీ సత్యసాయి బాబా 98వ జయంతి వేడుకల సందర్భంగా పాత మున్సిపల్ కార్యాలయంలో సేవ చేస్తే సేవ్ అవుతారని, ఎక్కడైతే సేవ అవసరం ఉందో అక్కడ సేవలు అందించడం వలన మీకు భగవంతుని చేత రక్షింపబడుతారు అనే నినాదంతో సత్యసాయి సేవ సమితి ఆధ్వర్యంలో మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు ప్రతిరోజు ఆహార పదార్థాలను తీసుకెళ్ళడానికి ఉపయోగపడే టిఫిన్ బాక్సులు, వాటర్ బాటిల్స్, బ్యాగ్‌తో సహా మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు, వైస్ చైర్మన్ దేశిని స్వప్న కోటి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి సేవ సమితి కన్వీనర్ గన్ను సతీష్ కుమార్, సాయి, సీనియర్ సేవాదళ్ సభ్యులు డాక్టర్ సత్యం సావిత్రి, గౌరిశెట్టి సత్యనారాయణ, గన్ను ఉపేందర్, మురికి మహేందర్, చందా శివ కుమార్, సాయి సేవకులు తదితరులు పాల్గొన్నారు.

# కౌశిక్ రెడ్డిని గెలిపించాలని ఇంటింటికి ప్రచారం చేసిన బిఆర్ఎస్ నాయకులు

జమ్మికుంట, ప్రభాత వార్త:



జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 19, 8, 13, 20, 9వ వార్డులలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ దేశిని స్వప్న కోటి, జమ్మికుంట పిఏసిఎస్ చైర్మన్ పొనగంటి సంపత్, పొనగంటి రాము, దేశిని రాధా సదానందం, దయ్యాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో గడపగడపకు, ఇంటింటికి తిరిగి బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని వారు ఓటర్లను కోరారు. ప్రజలు మళ్ళీ కేసీఆర్ సిఎం కావాలని, మన నియోజకవర్గ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని వార్డు ప్రజలు గెలిపిస్తామని మద్ధతు ఇవ్వడం జరిగిందని వారు తెలిపారు. కారు గుర్తుకే ఓటు వేయాలని బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని గెలిపించాలని వారి సోదరుడు పాడి ప్రతీక్ రెడ్డి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వీ టౌన్ ప్రెసిడెంట్ కొమ్ము నరేష్, జమ్మికుంట 13వ వార్డు బిఆర్ఎస్ అధ్యక్షుడు దీటి ధర్మేందర్, వార్డు అధ్యక్షులు ఉడుత వెంకటేష్, బిఆర్ఎస్ నాయకులు మాటేటి రాజ్ కుమార్, కొక్కుల రమేష్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ సిబ్బంది శిక్షణా తరగతుల పరిశీలన

మల్లాపూర్ - ప్రభాతవార్త :

ఎన్నికల కమీషన్ నిబంధనల మేరకు ఎన్నికల విధులు నిర్వహించాలని కోరుట్ల నియోజకవర్గం సాధారణ పరిశీలకులు రాజీవ్ రంజన్ మీనా తెలిపారు. బుధవారం కోరుట్ల నియోజకవర్గంలో ఎన్నికల సందర్భంగా యాంత్రాంగం చేపడుతున్న కార్యక్రమాలు, పోలింగ్ సిబ్బందికి శిక్షణా తరగుతల పరిశీలనకు పోలీస్ పరిశీలకులతో కలిసి సందర్శించారు. మల్లాపూర్ మండలంలోని సంగం శ్రీరాంపూర్ పోలింగ్ కేంద్రం, ఓబులాపూర్ చెక్‌పోస్టలను వారు సందర్శించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ పరిశీలకులు వివేకానంద సింగ్, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ కు మద్ధతుగా ఇంటింటా ప్రచారం..

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండల కేంద్రంలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డికి మద్ధతుగా ఆయన కుటుంబ సభ్యులు, గ్రామ సర్పంచ్ నీల కుమార్, మండలంలోని దేశాయిపల్లిలో ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో వల్భాపూర్ గ్రామంలో సర్పంచుల ఫోరం అధ్యక్షులు రఘుపాల్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపితో తదితరులు మాట్లాడుతూ 10 సంవత్సరాల పాలనలో కేసీఆర్ అందించిన పథకాలతో పాటు రేపు అధికారంలోకి వస్తే అమలు చేసే పథకాలు వివరించారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేయాలని వేడుకున్నారు.

# ఎస్టీయు జిల్లా అధ్యక్షులుగా మచ్చ శంకర్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :





రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం తెలంగాణ రాష్ట్రం ఎస్టీయుటిఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్షులుగా మచ్చ శంకర్ ఎన్నికయ్యారు. మంగళవారం రాత్రి ఆర్కే డిసి డిగ్రీ కళాశాలలో జరిగిన ఎన్నికల్లో జిల్లా ప్రధాన కార్యదర్శిగా బైరం హరికిరణ్,జిల్లా ఆర్థిక కార్యదర్శిగా బండి శ్రీనివాస్ ఎన్నికయ్యారు.రాష్ట్ర కౌన్సిలర్‌లుగా రాజోజి భూమయ్య,శనిగారపు రవి,సీర్నంచ రవీంధర్‌ను ఎన్నుకున్నారు.మిగితా జిల్లా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.రాష్ట్రప్రధాన కార్యదర్శి పర్వతరెడ్డి ఎన్నికల అధికారులుగా శ్రీనివాస్, కిషన్ వ్యవహరించారు.

# తాటిచెట్టు పై నుండి పడి వ్యక్తికి గాయాలు

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :



మండలంలోని ఆత్మకూర్ గ్రామానికి చెందిన చిలివేరి మల్లేష్ అనే వ్యక్తి బుధవారం ప్రమాదవశాత్తు తాటిచెట్టు పై నుండి జారి పడి గాయాలపాలయ్యాడు. వివరాళ్ళోకి వెళితే... మల్లేష్ ఎప్పటిలాగే రామలచ్చక్కపేట గ్రామంలో గల తాటిచెట్లు ఎక్కడానికి వెళ్ళి...చెట్టు ఎక్కే క్రమంలో ప్రమాదవశాత్తు జారి పడగా తీవ్ర గాయాలయ్యాయి. అటుగా వెళ్తున్న గ్రామస్థులు ఇంటికి తీసుకరాగా ప్రాథమిక చికిత్స చేయించి...మెట్‌పల్లిలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. గీతా కార్మికుడు అయిన మల్లేష్‌కు వైద్య ఖర్చుల నిమిత్తం ప్రభుత్వం ఆర్థిక సాయం అందించాలని ఆత్మనగర్ ఉపసర్పంచ్ చిలువేరి విజయ్‌గౌడ్ కోరారు.


# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

జూలపల్లి,ప్రభాతవార్త :

జూలపల్లి మండలం వడుకాపూర్ గ్రామానికి చెందిన రంగు ప్రశాంత్ అనారోగ్యంతో మరణించడం జరిగింది. అపూర్వ విద్యాసంస్థలో డ్రైవర్‌గా పనిచేశాడు ఈ విషయాన్ని విద్యాసంస్థల చైర్మెన్ కు వివరించారు.దీనికి చైర్మన్ పి.వేణు వెంటనే స్పందించి ఒక లక్ష రూపాయల ఆర్థిక సాయాన్ని వారి కుటుంబ సభ్యులకు అందించారు. పి.వేణుకి,వారి స్టాప్ కు డ్రైవర్స్‌కు విద్యార్థులకు ప్రశాంత్ కుటుంబ సభ్యులు,గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు.

# కోల్‌బెల్ట్ ఏరియాలో కాంగ్రెస్ పార్టీకి అదనపు బలం

గోదావరిఖని, ప్రభాతవార్త.



రామగుండం అసెంబ్లీ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ సిపిఐ మిత్ర పక్షంగా వ్యవహరించడం నేపథ్యంలో ఇక్కడ కాంగ్రెస్ పార్టీకి సిపిఐ అదనపు బలంగా తయారైంది. సింగరేణి కోల్ బెల్ట్ ఏరియాలో కాంగ్రెస్ పార్టీకి అదనపు బలంగా సిపిఐ అనుబంధ కార్మిక సంఘం అయిన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) సింగరేణి సంస్థలో బలంగా ఉంది. ఈ నెల 30వతేదీన జరిగే అసెంబ్లీ ఎన్నికలలో తెలంగాణ రాష్ట్రంలో విస్తరించి ఉన్న ఆరు జిల్లాలో పదకొండు డివిజన్లతో సింగరేణి కాలరీస్ సంస్థకు చెందిన బొగ్గు గనులు ఉన్నాయి. ఈ పదకొండు డివిజన్లలో మొదటి నుంచి బలమైన కార్మిక సంఘం ఎఐటియుసి అనుబంధ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ కొనసాగుతుంది. ప్రస్తుతం సింగరేణి సంస్థలో 42వేల మంది కార్మికులు, కాంట్రాక్టు కార్మికులు దాదాపు 30వేల మంది ఉన్నారు. దాదాపు నూట ముప్పై సంవత్సరాల పైచిలుకు చరిత్ర కలిగిన సింగరేణి సంస్థలో సుమారు ఆరు పదుల చరిత్ర ఎఐటియుసి కలిగి ఉంటుంది. అదీగాక సింగరేణి సంస్థలో మొదటిసారిగా కార్మికుల పక్షాన నిలిచిన ఎర్ర జెండా ఎఐటియుసి అని కార్మికులలో బలమైన నమ్మకం ఉంది. అందుకే సింగరేణిలో టిబిజికెఎస్ పుట్టక ముందు ఎఐటియుసి-ఐఎన్‌టియుసి సంఘాలకు ప్రధాన పోటీ ఉండేది. రెండు, మూడు తరాలుగా ఎఐటియుసి జెండా ఎగురవేశారు. తెలంగాణ ఉద్యమం పుట్టిన తరువాత టిఆర్ఎస్‌కు అనుబంధంగా తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఆవిర్భావ ఎన్నికలలో 2003లో టిఆర్ఎస్ ఏర్పడిన తరువాత 2004 తరువాత టిబిజికెఎస్ పురుడు పోసుకుంది. అప్పటి నుంచి సింగరే ణిలో ప్రాతిని ధ్యం వహిస్తున్న సంఘంగా కొనసాగుతోంది. ఆ తరువాత సింగరేణిలో జరిగిన సింగరేణి ఎన్నికలలో 2012లో జరిగిన అయిదవ ఎన్నికలలో ఆ తరువాత 2017లో జరిగిన ఆరవ ఎన్నికలలో కూడా రెండు సార్లు వరుస విజయాలు సాధించారు. అయితే సింగరేణిలో కార్మిక సంఘాలకు గుర్తింపు ఎన్నికలు 1998లో మొదలైనప్పటి నుంచి మూడు పర్యాయాలు ఎఐటియుసి గుర్తింపు యూనియన్‌గా గెలుపొందింది. ఒక సారి ఐఎన్‌టియుసి, రెండు సార్లు టిబిజికెఎస్ గెలుపొందింది. అయితే ఎప్పుడు ఎన్నికలు జరిగిన ఎఐటియుసి రెండవ మెజారిటీతో ఉంది. అలాగే ప్రాతినిధ్య సంఘంగా కూడా మొదటి నుంచి ప్రాతినిధ్యం వహిస్తుంది. అంటే సింగరేణిలో రామగుండం మూడు డివిజన్లుగా ఉండగా, శ్రీరాంపూర్, బెల్లంపల్లి, మందమర్రి, గోలేటి, భూపాలపల్లి, కొత్తగూడెం, ఇల్లందు, కొత్తగూడెం కార్పొరేట్ డివిజన్ ఇలా పదకొండ డివిజన్లుగా ఉండగా, ప్రస్తుతం ఇల్లందు, కొత్తగూడెం, మణుగూర్, సత్తుపల్లి, బెల్లంపల్లి, భూపాలపల్లి, గోలేటి ఇలా దాదాపు అన్ని డివిజన్లలో సిపిఐ-ఎఐటియుసి ప్రభావం ఉంటుందని చెప్పవచ్చు. సింగరేణి రెండు తరాల కార్మికులు కూడా రిటైరు అయినప్పటికీ కార్మిక కుటుంబాలు ఉమ్మడిగానే ఉంటాయి. అంటే సింగరేణి కార్మిక కుటుంబాలు దాదాపు బొగ్గు గనులు విస్తరించి ఉన్న రామగుండం, చెన్నూరు, మంచిర్యాల, బెల్లంపల్లి, ఆసిఫాబాద్, మంథని, భూపాలపల్లి, కొత్తగూడెం, ఇల్లందు, సత్తుపల్లి, పినపాక తదితర నియోజక వర్గాలు పూర్తిగా సింగరేణి కార్మికులు, వారి వారి కుటుంబీకులు వేసే ఓట్లపై నాయకుల గెలుపు ప్రభావం చూపుతుందని చెప్పవచ్చు. ఇప్పటికీ ఇప్పుడు సింగరేణిలో 42వేల మంది కార్మికులు, 35వేల మంది ప్రత్యక్షంగా ఉండగా, వారి కుటుంబీకులు పరోక్షంగా మరికొంత మంది కార్మికులు అంతా ఈ పదకొండు అసెంబ్లీ నియోజక వర్గాలలో కాఋకులు ఓట్లు కీలకంగా ఉంటాయని పరిశీలకులు భావిస్తున్నారు. సింగరేణి కాలరీస్ ఏరియాలలో బిఆర్ఎస్ పార్టీకి ఆ పార్టీకి అనుబంధంగా టిబిజికెఎస్ ఉన్నటికీ బిఆర్ఎస్ పార్టీకి ప్రధాన ప్రతిపక్షంగా నిలుస్తున్న కాంగ్రెస్ పార్టీకి అనుబంధంగా ఐఎన్‌టియుసి కార్మిక సంఘం కూడా ఉంది. ఈ ఐఎన్‌టియుసి లాంటి కార్మిక సంఘాలు కూడా ఒకసారి గుర్తింపు పొందిన యూనియన్‌గా విజయం



సాధించడంతోపాటు ప్రాతినిధ్యం హోదాలో ఎప్పుడూ ఉంటుంది. అయితే ప్రస్తుతం ఒకసారి కొన్ని సాంకేతిక కారణాల వలన ఐఎన్‌టియుసి గత ఎన్నికలలో పోటీ చేయకపోవడం కొంత ఐఎన్‌టియుసి ప్రభావం తగ్గిందని చెప్పవచ్చు. అయితే ఇటీవల కాలంలో జాతీయ స్థాయిలో ఐఎన్‌టియుసి నాయకత్వంలో వచ్చిన పరిణామాల ఫలితంగా ఐఎన్‌టియుసి కార్మిక సంఘానికి వేజ్‌బోర్డు సభ్యత్వం కూడా ఇచ్చారు. ఈ నేపథ్యంలో ఐఎన్‌టియుసికి కూడా ఉనికిలోకి వచ్చింది. దరిమిలా ప్రస్తుతం జరిగే అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి ఎఐటియుసి-సిపిఐ పార్టీ అదనపు బలంగా కూడా భావిస్తున్నారు. ఈ ఎన్నికలలో కోల్‌బెల్ట్ ఏరియాలో కాంగ్రెస్ పార్టీకి గెలుపు పవనాలు వస్తున్నాయన్న వాధనలు సైతం వస్తున్నాయి. గతంలో 2018లో జరిగిన ఎన్నికలలో కూడా పదకొండు నియోజక వర్గాలలో బిఆర్ఎస్ పార్టీ కేవలం 3 మంచిర్యాల, చెన్నూరు, బెల్లంపల్లి నియోజక వర్గాలలో విజయం సాధించగా, మంథని, భూపాలపల్లి, కొత్తగూడెం, పినపాక, ఆసిఫాబాద్, ఇల్లందు నియోజక వర్గాలలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించింది. ఇక సత్తుపల్లి టిడిపి, రామగుండం ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ మొత్తం నియోజక వర్గాలలో గెలుపు ఓటమి కార్మికులు నిర్ణయించారు. అంటేకారులో ఉన్న వారందరూ టిఆర్ఎస్-బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులుగా గెలవలేదు. నాయకులు గెలిచాక పార్టీ మారితే ఓటర్లు మారుతారా అనేది ప్రశ్నార్థకంగా కనిపిస్తుంది. కోల్‌బెల్ట్ ఏరియాలో అందుకే ఓటర్ల నాడి నాయకులకు అర్థం కావడం లేదని పలువురు ప్రముఖులు, సీనియర్ రాజకీయ నాయకులు, పరిశీలకులు భావిస్తున్నారు. కోల్‌బెల్ట్ ఏరియాలో ఎన్నికల ఫలితాలు ఊహకు అందని రీతిలో ఉండే అవకాశం ఉందని పలువురు భావిస్తున్నారు.

# ఘనంగా ములాయం సింగ్ జయంతి వేడుకలు

పెద్దపల్లి, ప్రభాతవార్త.




సమాజ్ వాది పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి స్వర్గీయ మూలయం సింగ్ యాదవ్ 84వ జయంతి వేడుకలను జిల్లా కేంద్రంలోని స్థాని అంబేద్కర్ విగ్రహం వద్ద ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మారం తిరుపతి యాదవ్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఆయన మనలో లేనప్పటికీ ఆయన ఆశయాలు నిరంతరం కొనసాగుతాయని మారం తిరుపతి యాదవ్ అన్నారు.

### బిఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించండి

సమాజ్ వాద్ పార్టీ జాతీయ అధ్యక్షులు అఖిలేష్ యాదవ్ సూచనల మేరకు తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీకి సమాజ్ పార్టీ మద్దతు తెలుపుతుందని మారం తిరుపతి యాదవ్ అన్నారు. పెద్దపల్లి జిల్లాలోని సమాజ్ వాద్ పార్టీ కార్యకర్తలు, ఆయా నియోజక వర్గాలలోని బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు మద్దతు తెలుపుతూ వారి గెలుపునకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సమాజ్ వాద్ పార్టీ నాయకులు లక్ష్మణ్, పెంట రమణ, రాకేష్, మహిళా నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వేములవాడ రాజన్న 15 రోజుల హుండీ ఆదాయం కోటి 7లక్షల 48వేలు

వేములవాడ, ప్రభాతవార్త.

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి హుండీలను బుధవారం లెక్కించారు. 15 రోజుల హుండీ ఆదాయం కోటి 7లక్షల 48వేల 515 రూపాయల నగదు రాగా, 227.5 గ్రాముల బంగారం, 6కిలోల 600ల గ్రాముల వెండి సమకూరిందని ఆలయ ఈవో కృష్ణ ప్రసాద్ తెలిపారు. ఆలయ ఓపెన్ స్లాబ్‌లో జరిగిన హుండీ లెకి ్కంపులో దేవస్థానం సిబ్బందితోపాటు పలు స్వచ్ఛంద సేవా సంస్థల సభ్యులు పాల్గొన్నారు.

# సంక్షేమంలో తెలంగాణ నంబర్ వన్

## - ప్రజలందరూ గులాబీ పార్టీ వైపే
## - పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి

కాల్వశ్రీరాంపూర్, ప్రభాతవార్త :





రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతిపక్షాలకు మూడోసారి భంగపాటేనని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం కాల్వశ్రీరాంపూర్ మండలం జాఫర్‌ఖాన్‌పేట్, కాల్వశ్రీరాంపూర్, పెద్దరాత్‌పల్లి గ్రామాలలో గడపగడపకు వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను, నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి పనులను వివరించారు. అనంతరం మాట్లాడుతూ అధికారంలో ఉన్నప్పుడు ఏం చేశారని ప్రజలు మరోసారి నమ్మి ఓట్లు వేస్తారన్నారు. మూడోసారి ముఖ్యమంత్రిగా కేసీఆర్ ప్రమాణ స్వీకారం చేయడం ఖాయమని, పెద్దపల్లిలో సైతం గులాబీ జెండా ఎగురుతుందన్నారు. వారంటీలేని పార్టీ ఆరు గ్యారెంటీలు ఇచ్చినా, 60 గ్యారంటీలు ఇచ్చినా ప్రజలు కాంగ్రెస్ పార్టీని నమ్మే పరిస్థితి లేదన్నారు. సంక్షేమ పథకాల అమలులో దేశంలోని తెలంగాణ నంబర్‌వన్ స్థానంలో ఉందని, ప్రపంచంలో ఎక్కడా కూడా కేసీఆర్ అందిస్తున్న పథకాలు లేవన్నారు. రైతుబంధు, రైతుబీమా, కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబాకర్, దళిత బంధు, బీసీ బంధు, మైనార్టీ బంధు, కేసీఆర్ కిట్టు, జిల్లాకు ఓ మెడికల్ కాలేజీ అంటివి ఒక్కటి కూడా కాంగ్రెస్, బిజెపి పాలిత రాష్ట్రాల్లో లేవన్నారు. నిఒయోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తామని రాబోయే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి మరోసారి ప్రజలు అండగా నిలవాలని అభ్యర్థించారు. ఇంటింటా ప్రచారంలో ఎమ్మెల్యే వెంట ఎంపీపీ నూనెటి సంపత్, జడ్పీటిసి వంగళ తిరుపతిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు గొడుగు రాజకొమురయ్య, వైస్ ఎంపీపీ జూకంటి శిరీష అనిల్, రైతు సమితి మండల కో ఆర్డినేటర్ నిదానపురం దేవయ్య, పిఎసిఎస్ చైర్మెన్ లు చదువు రాంచంద్రారెడ్డి, గజవెల్లి పురుషోత్తం, మాజీ మార్కెట్ చైర్మెన్‌లు కొట్టె సుజాత రవి, రాంచంద్రారెడ్డి, యూత్ మండలాధ్యక్షుడు నూనెటి కుమార్, అనుబంధ సంఘాల అధ్యక్షులు మానస, రమేష్, మండల కో ఆప్షన్ ఇబ్రహీం, కన్వీనర్ నరెడ్ల సదయ్య, సర్పంచ్‌లు శ్రీనివాస్, శ్రీదేవి రాజు, ఎంపిటిసి రమాదేవి రాయమల్లు, సువర్ణ చంద్రు, కౌసల్య శంకర్, ఉపసర్పంచ్ లు కరుణాకర్‌రావు, సాగర్, అల్లం మహేష్, మాజీ పిఎసిఎస్ చైర్మెన్ కొట్టె సమ్మయ్య, మాజీ సర్పంచ్‌లు సారయ్య, మహేందర్, జక్కె రవి, గొడుగు మల్లేష్, గ్రామశాఖ అధ్యక్షులు అదే చంద్రయ్య, సారంగపాణి, సాగర్‌రెడ్డి, శ్రావణ్, రైతు సమితి గ్రామ కో ఆర్డినేటర్ కొట్టె సంపత్, పులి రాంరెడ్డి, డైరెక్టర్ నరిగే కుమార్, నాయకులు కుంట శ్రీకాంత్, రాజకొమురయ్య, గొడుగు స్వామి, దుర్గయ్య, దొమ్మటి రాజేశం, దొమ్మటి రాజేశం, సతీష్, ప్రవీణ్, కారుకూరి సుధాకర్, బోడకుంట పోచాలు, గొర్రె కరుణాకర్, వొల్లాల చిరంజీవి, ప్రభాకర్, నరేష్, చంద్రమౌళి, దేవునూరి రాజయ్య, మేడి రమా శ్రీనివాస్, కంప శంకర్, అదే విజయ్, రాధ, అరవింద్, వొదనాలా శ్రీనివాస్, దర్శనాల రాజనర్సు, కనకయ్య, మండల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, భారత రాష్ట్ర సమితి ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# మునుగోడులో కూసుకుంట్ల గెలుపు ఖాయం : మంత్రి కేటీఆర్

### కేటీఆర్ రోడ్‌షోతో గులాబి మయం అయిన చౌటుప్పల్



**చౌటుప్పల్, నవంబర్ 22 ప్రభాతవార్త :** మునుగోడులో మూడో సారి సైతం బిఆర్‌ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభార్‌రెడ్డి గెలుపు ఖాయమని ఆ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్, ఐటి శాఖా మంత్రి కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. ప్రభాకర్‌రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ బుధవారం ఉదయం పట్టణంలో రోడ్‌షో నిర్వహించారు. భారీగా తరలి వచ్చిన జనంను చూసి ఆయన మాట్లాడుతూ ప్రభాకర్‌రెడ్డి గెలుపు ఈరోజే ఖరారు అయ్యిందన్నారు. మెజార్టీ కోసం ప్రతి కార్యకర్త సైనికుల్లా పాటుపడాలన్నారు. తెలంగాణ వచ్చిన తర్వాత ఎమ్మెల్యేగా కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి గెలుపొందిన తర్వాతనే మునుగోడులో అభివృద్ధి నోచుకుందన్నారు. ఫ్లోరైడ్‌ను తరిమికొట్టేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటూ ఈ ప్రాంతానికి స్వచ్ఛమైన తాగునీటిని అందించిన ఘనత ప్రభాకర్‌రెడ్డిదేనన్నారు. 2014 నుంచి 2018 వరకు గత ఏడాది జరిగిన ఉప ఎన్నికల తర్వాత రూ.లక్షల కోట్లను వెచ్చించి ఈ ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారన్నారు. కోమటిరెడ్డి సోదరులు డబ్బులు, మద్యం, ఆంహంకారంతోనే ప్రజలను బానిసల్లాగా చూస్తూ నీచమైన రాజకీయాలకు పాల్పడుతున్నారన్నారు. గత 2018 ఎన్నికల్లో డబ్బుల ప్రభావంతో గెలుపొందిన కోమటిరెడ్డి నాలుగేళ్ల పాటు ఈ ప్రాంతాన్ని పట్టించుకోలేదన్నారు. ఏడాది క్రితం రూ.18 వేల కోట్లకు బిజెపికి అమ్ముడు పోయి అవసరం లేని ఉప ఎన్నికలను తీసుకువస్తే మునుగోడు ప్రజలు తగిన బుద్ధి చెప్పారన్నారు. ప్రభాకర్‌రెడ్డి గెలుపొందిన ఏడాదిలోనే సుమారు రూ.600 కోట్ల నిధులతో ప్రతి గ్రామంలో సిసి రోడ్లు, డ్రైనేజి, విద్యుత్ వెలుగులు నింపారన్నారు. చౌటుప్పల్‌లో వంద పడకల ఆస్పత్రి, మర్రిగూడెలో 30 పడకల ఆస్పత్రి మంజూరు చేయించారన్నారు. చండూరు రెవిన్యూ డివిజన్‌గా, గట్టుప్పల్ మండలంగా ఏర్పాటు చేసుకున్నామన్నారు. నిత్యం ప్రజల మధ్యలో ఉంటూ ప్రజలకు జవాబుదారిగా ఉంటూ ప్రభాకర్‌రెడ్డి ఈ ప్రాంత అభివృద్ధి కోసం పాటుపడ్డారన్నారు. మరోసారి ప్రభాకర్‌రెడ్డిని ఆశీర్వదించి ఈ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేసుకోవాలని ఆయన కోరారు. ప్రభాకర్‌రెడ్డి గెలుపుతో ప్రతి మహిళకు రూ.3 వేల సౌభాగ్యలక్ష్మి పథకం వర్తిసుతందన్నారు. రూ.400లకే గ్యాస్ సిలిండర్, రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి సన్నబియ్యం, రూ.5 లక్షల బీమా అందిస్తామన్నారు. రైతు బంధు పథకాన్ని రూ.16 వేలకు పెంచుతామన్నారు. ఇలా మేనిఫెస్టోలో పొందుపర్చిన పథకాన్నింటిని అమలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ కేసిఆర్ నాయకత్వంలోని బిఆర్‌ఎస్ గెలుపుతోనే ఈ ప్రాంతం మరింత అభివృద్ధి సాధ్యమౌతుందని, తనను మరోసారి ఆశీర్వదించి గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్, గీత కార్పోరేషన్ రాష్ట్ర చైర్మన్ పల్లె రవికుమార్, పాల్వాయి స్రవంతి, మాజీ ఎంపి రాపోలు ఆనంద భాస్కర్, జెల్లా మార్కండేయ, కూసుకుంట్ల శ్రీనివాస్‌రెడ్డి, చింతల దామోదర్‌రెడ్డి, పెద్దిటి బుచ్చిరెడ్డి, నిరంజన్, బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, ఆయా గ్రామాల సర ్పంచులు, ఎంపిటిసిలు, ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం



**మఠంపల్లి నవంబర్ 22 ప్రభాతవార్త :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడు మ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరిం చారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణ చార్యులు, లక్ష్మినర్సింహ మూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## దేవాలయాలు ఆధ్యాత్మిక కేంద్రాలు



**ప్రభాతవార్త, సూర్యాపేట**

దేవాలయాలు ఆధ్యాత్మిక కేంద్రాలని, మనిషిలో మంచి పరివర్తన తెచ్చే నిలయాలు కావాలని శ్రీశ్రీశ్రీ త్రిదండి రామానుజ చినజీయర్‌స్వామి అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో బుధవారం శ్రీ వేణుగోపాలస్వామి దేవాలయంలో మూలవిరాట్ విగ్రహాల భద్రపీఠం పున: ప్రతిష్ట కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమం కన్నుల పండుగగా జరిగింది. ఆలయ అర్చకులు సంప్రోక్షణ, పూర్ణాహుతి కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా భక్తులనుద్దేశించి చినజీయర్‌స్వామి ప్రవచిస్తూ దేవాలయాల్లో పూజలు, ప్రసాదాలకే పరిమితం కాకుండా ఆధ్యాత్మిక కేంద్రాలుగా ఉన్నాయని, అందరికీ మంచి చేసేలా ఉపయోగపడాలన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరికీ వాల్మీకి, వ్యాసుడు రాసిన రామాయణం, మహాభారతం గురించి తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంతకండ్ల జగదీశ్వర్‌రెడ్డి స్వామి వారి ఆశీస్సులను తీసుకుని భక్తులనుద్దేశించి మాట్లాడారు. త్వరలోనే వెంకటేశ్వరస్వామి దేవాలయ పున:నిర్మాణం చేసుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో అహోబిలం జియర్‌స్వామి కృష్ణమాచార్యులు, ఆలయ అర్చకులు నల్లాన్ చక్రవర్తుల మురళీధరాచార్యులు, వేణుగోపాలాచార్యులు, ఉప్పల గోపాలకృష్ణయ్య, వీర్లపాటి సత్యనారాయణ, కొత్తపేట రామకృష్ణ, కందిమళ్ల శంకర్, విజయ్‌కుమార్, సోమలక్ష్మి, పద్మ, రాము తదితరులు పాల్గొన్నారు.

# కట్టుదిట్టంగా పోలింగ్ నిర్వహణకు చర్యలు

### సీనియర్ డీఈసీ నితీష్ వ్యాస్



**ప్రభాతవార్త, సూర్యాపేట :** ఈ నెల 30న జరిగే శాసనసభ ఎన్నికల పోలింగ్ కట్టుదిట్టంగా నిర్వహించేందుకు గాను చర్యలు తీసుకోవాలని సీనియర్ డీఈసీ నితీష్ వ్యాస్ అన్నారు. బుధవారం ఢిల్లీ నుండి ఉన్నతాధికారులతో సాధారణ ఎన్నికల ఏర్పాట్లపై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. నూతన ఓటర్లకు ఓటర్ గుర్తింపు కార్డుల పంపిణీ సకాలంలో జరిగేలా చూడాలన్నారు. ఓటర్ గుర్తింపు కార్డుల పంపిణీ నివేదిక వివరాలను అందజేయాలన్నారు. జిల్లాల్లో ఉన్న చివరి ఓటర్ వరకు ఓటర్ సమాచార స్లిప్‌లను పంపిణీ చేయాలన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో పోటీ చేసే అభ్యర్థులకు తప్పనిసరిగా ఇంటి నుండి ఓటు హక్కు వినియోగించుకునే ఓటర్ల జాబితా, అత్యవసర సేవల పోస్టల్ బ్యాలెట్ ఓటర్ల జాబితా వివరాలను అందజేయాలన్నారు. ఇంటి నుండి ఓటు సేకరణ వివరాలను నిత్యం మీడియా ద్వారా తెలియజేయాలన్నారు. పోలింగ్ రోజు విధులు నిర్వహించే ఉద్యోగులు, ఇతర సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించాలన్నారు. అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఈవిఎం యంత్రాల ర్యాండమైజేషన్ పూర్తి చేసి కమీషనింగ్ ప్రక్రియ ప్రారంభించాలన్నారు. అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో ఈవిఎం యంత్రాల డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు, రిసెప్షన్ కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల సమయంలో అక్రమ డబ్బు, మద్యం పంపిణీ చేయకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలన్నారు. ఎన్నికల తనిఖీల్లో భాగంగా నగదు జప్తు చేసే సమయంలో ఎన్నికల కమీషన్ నిర్దేశించిన మార్గదర్శకాలను తప్పకుండా పాటించాలన్నారు. సీ విజిల్ యాప్ వినియోగంపై విస్తృత ప్రచారం చేయాలన్నారు. పట్టణ ప్రాంతాల్లోని పోలింగ్ కేంద్రాల్లో నూరు శాతం, గ్రామీణ ప్రాంతాల్లోని పోలింగ్ కేంద్రాల్లో 60 శాతం వెబ్ కాస్టింగ్ చేయాలన్నారు. మిగిలిన పోలింగ్ కేంద్రాల బయట సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఎన్నికల ప్రచారాలకు సంబంధించి సభలు, సమావేశాలు నిర్వహించుకునేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధుల అభ్యర్థుల నుండి వచ్చే ధరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిశీలించి సకాలంలో అనుమతులు మంజూరు చేయాలన్నారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై వచ్చే ఫిర్యాధులను వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ సమావేశంలో కలెక్టర్ ఎస్. వెంకట్రావ్, అదనపు కలెక్టర్ సిహెచ్. ప్రియాంక, ఎంసిసి నోడల్ ఆఫీసర్ సతీష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాల పరిశీలన: ఎంపిడిఓ జ్యోతిలక్ష్మి

**మిర్యాలగూడ రూరల్, నవంబర్ 22 ప్రభాతవార్త**

మిర్యాలగూడ మండలంలోని గూడూరు, రుద్రారం, లక్ష్మిపురం తదితర గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను బుధవారం మిర్యాలగూడ ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి పరిశీలించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ అయా పోలింగ్ కేంద్రాల్లోని మౌళిక వసతులైన విద్యుత్ సౌకర్యం, మరుగుదొడ్లు, తాగునీరు, ర్యాంపుల ఏర్పాటు తదితరములు పరిశీలించి పంచాయతీ కార్యదర్శులకు సూచనలు చేశారు. అదే విధంగా ఓటరుగా నమోదైన ప్రతి ఒక్కరూ ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించునేలా అవగాహన కల్పించాలన్నారు. ఎన్నికల కమిషన్ నిర్ధేశించిన మార్గదర్శకాల కనుగుణంగా అర్హులైన వారు ఉంటే ఈనెల 26న పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకోవాలన్నారు. అమె వెంట పంచాయతీకార్యదర్శులు పుల్లారెడ్డి, సైదులు, శ్రీనివాస్‌లున్నారు.




## నేడు హుజూర్‌నగర్‌లో మంత్రి కెటిఆర్ రోడ్ షో

### 11 గంటలకు ప్రారంభం కానున్న రోడ్ షో



**హుజూర్‌నగర్‌టౌన్ నవంబర్ 22 ప్రభాతవార్త :** నేడు హుజూర్‌నగర్‌లో రాష్ట్ర ఐటి, మున్సిపల్ శాఖ మంత్రి, బిఆర్‌ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు రోడ్ నిర్వహించనున్నట్లు ఆపార్టీ వర్గాలు తెలిపాయి. హుజూర్‌నగర్ అసెంబ్లీ ఎన్నికలలో బిఆర్‌ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి గెలుపు కోరుతూ ఉదయం 11 గంటలకు రోడ్ షోలో మంత్రి కెటిఆర్ పాల్గొని రాష్ట్ర ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను, బిఆర్‌ఎస్ మేనిఫెస్టోతోపాటు హుజూర్‌నగర్ నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని వివరించి అభ్యర్థి గెలుపుకోసం ప్రచారం నిర్వహించనున్నారు. కెటిఆర్ రోడ్‌షోలో ప్రజలు పెద్దఎత్తున పాల్గొనివిజయవంతం చేయాలని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి కోరారు.